దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. సోమవారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**నిబంధనలతో చిక్కులు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ఆలయంలో రోజుకొక నిబంధనలతో సతమతమౌతున్నారు.ఈ నేపథ్యంలో శనివారం గతంలోకన్నా కొత్త నిబంధనలు రూపుదిద్దుకున్నాయి. ముఖ్యంగా అంతరాలయ దర్శనానికి ఆంక్షలు. సెల్‌ఫోన్లు తీసుకురాకూడదనే నిబంధనలతో ఇక్కట్లు పడ్డారు. ఇక పిఆర్ఓ కార్యాలయం నుంచి కొందరు విఐపిల ముసుగులో అంతరాలయ దర్శనానికి తీసుకెళ్లటంతో భక్తుల్లో అసహనం చోటు చేసుకుంది.

# ప్రత్యేక హోదా ఆంధ్ర రాష్ట్ర హక్కు

## ఆమ్ ఆద్మీ రాష్ట్ర నాయకుడు ఫణిరాజ్



**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ఆమ్ ఆద్మీ పార్టీతో మరికొన్ని పార్టీలను కలుపుకుని జాయింటు యాక్షన్ కమిటీని నియమించామని ఆమ్‌ఆద్మీ పార్టీ, ఇండియా జైహింద్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లాలో కమిటీలో ఏర్పాటుచేసి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని, ప్రత్యేక హోదా కోసం ఈ జెఎసి ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పోరాడతామన్నారు. అనంతరం అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన అనంతరం కేంద్ర ఆర్థిక సహాయ నిమిత్తం ప్రత్యేక హోదా అన్ని జిల్లాలకు కల్పిస్తామని హామి ఇచ్చి విస్మరించారన్నారు. ప్రత్యేక హోదాపై ఏ ఒక్క రాజకీయ పార్టీ నోరు మెదపడం లేదని, ప్రత్యేక హోదా కోసం ఎందుకు పోరాడుతున్నామో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు కొన్ని పార్టీలు ముందుకు వచ్చి పోరాడతామని జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డాయన్నారు. జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసి అందర్నీ ఒకే తాటి మీదకు తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిసి జాతీయ సంఘం నగర మహిళా అధ్యక్షురాలు ఎం.జ్యోతి, బిఆర్ఎస్ నాయకులు కొణిజేటి ఆదినారాయణ, అఖిలపక్షం చైర్మన్ చింతా రాజశేఖర్, బేతు రామమోహన్, దశరధ రామిరెడ్డి, రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బొంద పెట్టేవరకు పోరాటం!



## తిరుమలలో బిజెపినేత రాజగోపాల్‌రెడ్డి

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, నియంతపాలన, కుటుంబపాలన సాగుతోందని,బిఆర్ఎస్ పార్టీకి బొంద పెట్టేవరకు పోరాటం కొనసాగుతుందని బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఉద్ఘాటించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిచినా ఆ పార్టీలో సంతోషం లేదని, వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలిచారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయారని, అందుకే నమ్మించడానికి బిఆర్ఎస్ అంటూ కొత్తడ్రామాకు కెసిఆర్ తెరలేపాడని విమర్శించారు. తెలంగాణాలో ప్రజాస్వామ్య రక్షణ మోడీ నాయకత్వంలోని బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అన్నివర్గాల ప్రజల సంతోషం, సంక్షేమం ఉంటుందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో భారీగా నగదు చేతులు మారాయని,మద్యం దుకాణాల కేటాయింపులో తెలంగాణ సిఎం కెసిఆర్ కుమార్తె, ఎంఎల్‌సి కవిత రేపోమాపో జైలుకు పోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌పార్టీని వీడి బిజెపిలో చేరడం తెలంగాణ ప్రజల రక్షణకోసమే నన్నారు.

రాజగోపాల్‌రెడ్డి డబ్బుకు అమ్ముడుపోయాడని కెటిఆర్, రేవంత్‌రెడ్డి ఆరోపణలను ఈ సందర్భంగా గుర్తుచేసి, ఏ దేవుని వద్ద అయినాప్రమాణానికి సిద్దమా?అని సవాల్‌విసిరారు. శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షిగా 55ఏళ్ళ రాజకీయ జీవితంలో రాజకీయాల్లో తాను అమ్ముడుపోయే వ్యక్తిని కాదని అన్నారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేశానని, మునుగోడు ఎన్నికల్లో కెసిఆర్ వేలకోట్లు ఖర్చుపెట్టి అక్రమాలకు తెరలేపాడన్నారు. నియంతపాలన పోవాలని, కెసిఆర్‌ను ఇంటికి పంపేవరకు, బిఆర్ఎస్‌కు బొందపెట్టే వరకు తన పోరాటం సాగుతుందని ఆయన స్పష్టంచేశారు.

# రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అలంకారంలో దర్శనం

**తిరుమల, మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు..... కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాల్లో రెండవరోజు శనివారం రాత్రి రుక్మిణీసమేత శ్రీకృష్ణుని అలంకారంలో తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. నందనందనా ....మాదవా...మధుసూదనా అంటూ భక్తులు రెండు చేతులా నమస్కరించి స్వామివారి తెప్పలను వీక్షించారు.

సాయంత్రం 6గంటలకు ఉత్సవ మూర్తులు ఆలయం వద్దనుంచి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ,ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు.

రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవ మూర్తికి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. మూడుప్రదక్షిణలు పుష్కరిణిలో విహరించారు.ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి చైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ గిరిధర్, బాలిరెడ్డి, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

# ఎపికి సిఎం జగనే బ్రాండ్ అంబాసిడర్

## వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్



**సచివాయలయం, మార్చి4, ప్రభాతవార్త:** ఎపి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఈ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ అని వైఎస్సార్సీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు మేరాజోత్ హనుమంతు నాయక్ అభివర్ణించారు. విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులను ఉద్దేశించి హనుమంతు నాయక్ శనివారం అమరావతి సచివాలయం వద్ద మాట్లాడారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎపికి బ్రాండ్ అంబాసిడర్.. ఈ భారీ పెట్టుబడులు ఆయన ఛరిష్మాతోనే వచ్చాయన్నారు. త్వరలో రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు గతంలో వచ్చిన దాఖలాలు లేవన్నారు. దీని ద్వారా కొత్త పరి శ్రమలు ఏర్పాటై యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. అంబానీ, అదాని, జిందాల్, ఒబెరాయ్, జీఎంఆర్, వంటి పారి శ్రామిక ప్రముఖులు చూపుతున్న శ్రద్ధ, అందిస్తున్న సహ కారంపై ప్రశంసలు కురింపించడాన్ని తెలుగు ప్రజలంతా చూశారన్నారు. ఇంత పెద్ద ఎత్తున సదస్సు విజయవంతంగా జరిగినా టిడిపి విమర్శలు చేస్తుందని.. విశాఖ సదస్సుకు వచ్చిన పారిశ్రామిక ప్రముఖులను ఎప్పుడైనా చూశారా అని ఎద్దేవా చేశారు. సిఎం జగన్ నాయకత్వాన్ని పారిశ్రామికవేత్తలు విశ్వసిస్తున్నారని అందుకే పెట్టుబడులవరద వచ్చిందన్నారు.

# ఇంకా జలం కోసం జనం పరుగులు

**మంజుల రఘునాథ**

ఎప్పుడో దశాబ్దానికి ఒక్క సారి భారీ వర్షాలు కురిసిన రోజుల్లో మినహాయిస్తే మిగిలిన కాలమంతా మంచి నీటి కోసం రాయలసీమ వాసులకు భగీరథ ప్రయత్నం తప్పడం లేదు. నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మోక్షం ఎప్పుడు లభిస్తోందనని పల్లె వాసులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. రతనాల సీమలోని ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలు నిత్యం క్షామం, నీటి సమస్యతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కడప, అనంతపురం జిల్లాల్లో కరవు ఛాయలు ఎక్కువగా కనిపిస్తాయి. గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంత మేరకు పెరగడంతో నీటి సమస్య కొంత మేరకు తగ్గింది. గతంలో వేసవి సమయం ఆసన్న మైందంటే గ్రామీణ ప్రాంత ప్రజలు బాగా ఇబ్బంది పడేవారు. అనేక పల్లెలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేవారు. రెండేళ్లుగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెద్దగా అవసరం రాలేదు. అయితే బోర్లు వేయాలంటే కనీసం 800 నుండి 1200 అడుగుల మేరకు డ్రిల్ చేయాల్సి ఉంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో 1800 వందల అడుగుల మేరకు గతంలో బోర్లు వేయాల్సి వచ్చేది. ఇదే నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో నేటికి 1400 అడుగులు పైబడి డ్రిల్ చేస్తే తప్పా నీరు పడడంలేదు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి ఒక బోరు, మోటర్‌కు రూ.5 లక్షల మేరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. రాయలసీమ ప్రాంతంలో నిర్మించిన హంద్రీ నీవా, గాలేరి నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టుల వల్ల నీటి లభ్యత గతం కంటే సమృద్ధిగా ఉంది. హంద్రీనీవా ప్రాజెక్టుల పనులుమాత్రం ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ నీటి సరఫరా కోసం వేల కోట్ల రూపాయల నిధులు, కేటాయింపులు చేస్తున్నాయి. బడ్జెట్‌లో ప్రజలకు ఇంటింటికి నీరు అందించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా కనిపిస్తున్నాయి. మరో వైపు గ్రామాల్లో నీటి పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి మరమ్మతులకు వేచి చూడాల్సిన దయనీయ పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా గత మూడేళ్లలో బడ్జెట్ గణాంకాలను పరిశీలిస్తే ఇంకా గ్రామాల్లో నీటి సమస్య ఉందా అన్న అనుమానులు వ్యక్తం చేసే పరిస్థితి ఉంది. అయితే వాస్తవంగా ఖర్చు చేస్తున్న నిధులను పరిశీలిస్తే దారుణంగా ఉంది. ఒక వైపు కేటాయింపులు, మరోవైపు నిధులు విడుదల కాని పరిస్థితులను, క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న అధికారులను ఇబ్బందులను పెడుతున్నాయి. రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం



జల జీవన్ మిషన్ ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. కేంద్రం కేటాయించే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం నిధులను ఖర్చు చేయాల్సి ఉంది. ప్రస్తుతం కేంద్రం జల జీవన్ మిషన్, నాబార్డు, ఫైనాన్స్ కమిషన్ నిధులను మంజూరు చేస్తోంది. ఇవి కాక ప్రపంచ బ్యాంకు నిధులు కూడా మంజూరు అవుతున్నాయి. స్టేట్ ప్లాన్ క్రింద రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కేటాయింపులు చేస్తోంది. 2019-20 సంవత్సరానికి గ్రామీణ నీటిసరఫరాకు 982.36 కోట్లు 2020-21లో 1194 కోట్లు, 2021-22లో 2690 కోట్లు గ్రామీణ నీటి సరఫరాకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. 2021-22లో జల జీవన్ మిషన్ పథకం కింద 3122 కోట్లు నిధులు కేటాయించారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే పల్లెలో బ్రహ్మాండంగా నీటి సరఫరా చేయవచ్చునను కుంటారు. అయితే నీటికి గ్రామీణ ప్రాంతాల్లో ఆయా జిల్లాల పరిధిలోని నదుల్లో బృహత్తర నీటి పథకాలను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నారు. కడప జిల్లాలో పెన్నా, చిత్రావతి, బాహుదా నది జలాలను వందలాది గ్రామాలకు నీటి సరఫరా చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి, జెసి నాగిరెడ్డి, శ్రీరామరెడ్డి నీటి పథకాలను చిత్రావతి, గండికోట రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇవి కాకుండా భూగర్జ జలాల ఆధారంగా బోర్లు వేసి నీటి సరఫరా చేస్తున్నారు. అయితే బోర్లద్వారా కాని నదీ జలాలను కాని ప్రజలకు అవసరమైన మేరకు నీటిని సరఫరా చేయలేని పరిస్థితి నెలకోంది. పంచాయితీల్లోను, మున్సిపాల్టీల్లోను మూడు, నాలుగు గంటలు కూడా నీటిని సరఫరా చేయలేకున్నారు. ఫలితంగా ప్రజలు సొంతంగా బోర్లు వేసుకొని అవసరం తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నదీ జలాలను ప్రజలకు అవసరమైన మేర అందిస్తే బోర్ల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఈ పరిస్థితి లేకపోవడం వల్లె తాగునీరు, అటు వ్యవసాయం కోసం ఇష్టారాజ్యంగా సబ్‌మెర్సిబుల్ బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలను అమాంతంగా వాడేస్తున్నారు. ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రమాదఘంటికలను మోగిస్తున్నాయి. ఉదారహణకు ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట, పెనగలూరు మండలాల్లో 800 నుంచి 1200 అడుగుల లోతున బోర్లు వేస్తేగాని నీరు పడే పరిస్థితిలేదు. అంటే గంగ పాతాళంచేరింది. పైకితీసుకురావడం భారంగా మారిపోయింది. ఈ పరిస్థితులను పరిశీలించిన కేంద్రంరాష్ట్రంలో 146 గ్రామాల్లో బోర్లు వేయవద్దని హెచ్చరించింది. బోర్లు వేసేందుకు నిషేదాజ్ఞలు అమలు చేయాలని కేంద్ర నీటి వనరుల విభాగంరాష్ట్రాన్ని ఆదేశించి. 10-02-2023న జి.ఓ.ఎం.హెచ్. 7 ప్రకారం రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో12 గ్రామాలు, చిత్తూరు జిల్లాలో 6 గ్రామాలు, శ్రీ సత్యసాయిజిల్లాలో 46గ్రామాలు, ప్రకాశం జిల్లాలో53, కడప జిల్లాలో 15 గ్రామాలు, పల్నాడులో 14 గ్రామాలు చేర్చారు. ఈ గ్రామాలో నీటివనరులు భారీగా తోడేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇకపోతే గ్రామీణ నీటిసరఫరా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసం ఎంతైనాఉంది. నిధుల కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత ఏడాది జూన్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నీటి సరఫరా పనులకు బిల్లులు నిలిపివేశారు. నీటి పథకాల నిర్వహణకు నిధులు విడుదల చేయని పరిస్థితి ఫలితంగా గుత్తేదారులు పనులను నిలిపివేశారు. పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో పల్లెగొంతు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల గతనెలలో ప్రభుత్వం వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధంచేసింది. జిల్లాల నుంచి ప్రతిపాదనలను తెప్పించుకోంది. అయినా వందల నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సి వచ్చిం ది. వేలకోట్ల నిధులు బడ్జెట్‌లో కెటాయింపులుంటే ప్రయోజ నం ఏముంది. నిధులు విడుదల చేయకపోతే ఎన్ని వేలకోట్ల్లు కేటాయింపుతో ఒరిగేదిముంది. అందుకే గ్రామీణ నీటి సరఫరాకు అత్యవసర నిధిని కేటాయించాల్సిన పరిస్థితి ఉంది. ●



రాష్ట్రంలో 146 గ్రామాల్లో బోర్లు వేయవద్దని హెచ్చరిందింది. బోర్లు వేసేందుకు నిషేదాజ్ఞలు అమలు చేయాలని కేంద్ర నీటి వనరుల విభాగం రాష్ట్రాన్ని ఆదేశించి. 10-02-2023న జి.ఓ.ఎం.హెచ్. 7 ప్రకారం రాష్ట్రంలోనిఅనంతపురం జిల్లాలో12 గ్రామాలు, చిత్తూరు జిల్లాలో 6 గ్రామాలు, శ్రీ సత్యసాయి జిల్లాలో 46 గ్రామాలు, ప్రకాశం జిల్లాలో 53, కడప జిల్లాలో 15 గ్రామాలు, పల్నాడులో 14 గ్రామాలు చేర్చారు. ఈ గ్రామాలో నీటి వనరులు భారీగా తోడేయడంతో ఈ పరిస్థితి తలె త్తింది. ఇకపోతే గ్రామీణ నీటిసరఫరా వ్యవస్థ ను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. నిధుల కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత ఏడాది జూన్‌నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నీటి సరఫరా పనులకు బిల్లులు



నిలిపివేశారు. నీటి పథకాల నిర్వహణకు నిధులు విడుదల చేయని పరిస్థితి ఫలితంగా గుత్తేదారులు పనులను నిలిపివేశారు. పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో పల్లెగొంతు ఎండిపోయే పరి స్థితి ఏర్పడింది. దీనివల్ల గత నెలలో ప్రభుత్వం వేసవిలో నీటిసమస్య తలెత్తకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. జిల్లాల నుంచి ప్రతిపాదనలను తెప్పించుకోంది. అయినా వందల నివాస ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సి వచ్చిం ది. వేలకోట్ల నిధులు బడ్జెట్‌లో కెటాయింపులుంటే ప్రయోజనం ఏముంది. నిధులు విడుదల చేయ కపోతే ఎన్నివేలకోట్ల్లు కేటాయింపుతో ఒరిగేదే ముంది. అందుకే గ్రామీణ నీటిసరఫరాకు అత్యవసర నిధిని కేటాయించాల్సిన పరిస్థితి ఉంది.

# ఓడినా.. గెలుపేనా!



మేఘాలయ

**ఎ.వి.వి ప్రసాద్**

ఈశాన్య ఫలితాలు బిజెపికి శుభసూచకంగానే ఉన్నాయని చెప్పవచ్చు. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ చిన్నరాష్ట్రాలే అయినా, అసెంబ్లీ సీట్లు తక్కువగా ఉన్నవే అయినా బిజెపికిమాత్రం పెద్ద ఆశలే కలిగించాయి. అదే సమయంలో ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకొనడంలో కాంగ్రెస్ వైఫల్యం కూడామరోసారి బహిర్గతమైంది. కాంగ్రెస్ ఆ వైఫల్యమే బిజెపి ఫలితాలను మెరుగుపరచడానికి చాలావరకు కారణమవుతున్నదని కూడా చెప్పవచ్చు. త్రిపురలో బిజెపి సాధించిన ఘన విజయం ఊహించినదేకానీ, మిగిలిన రెండు రాష్ట్రాలలోను గట్టెక్కగలిగినా సొంతబలం తగినంతగా పెరగకపోవడం ఆ పార్టీ నేతలను ఆలోచింపచేస్తోంది. గతంలో ఈశాన్యరాష్ట్రాలు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేవి. అయితే మిగిలిన కాంగ్రెస్ కంచుకోటల్లో వచ్చిన మార్పే ఈశాన్యంలోను కనిపిస్తోంది. గిరిజన జనాభా, క్రైస్తవులు ఎక్కువగాఉండే ఈశాన్యరాష్ట్రాలలో కాంగ్రెస్‌కు తగినంత ఊతం లభించడానికి ఏదైతే వ్యూహం అనుసరించిందో, అదేబాటలో బిజెపి కూడా సాగడం మొదలుపెట్టింది. మిగిలిన రాష్ట్రాలలో అనుసరించే విధానం కంటె భిన్నమైన విధానం ఈశాన్య రాష్ట్రాలలో అనుసరిస్తూ మొత్తానికి ఓట్లబలం, తద్వారా సీట్ల బలం బాగా పెంచుకొని అక్కడా ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. త్రిపురలో స్థానిక 'పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర' (ఐపిఎఫ్‌టి) తో కూటమిగా ఏర్పడి బిజెపి వరుసగా రెండోసారి అధికారాన్ని చేజిక్కించుకొంది. మొత్తం 60 సీట్లుండగా, గురువారం (2,మార్చి) ప్రకటించిన ఫలితాలలో 33సీట్లు సాధించి త్రిపురలో తిరుగులేదని నిరూపించింది. ప్రద్యోత్ కిశోర్ దేవ్‌వర్మ నేతృత్వంలోని తిప్రామోథాపార్టీ (టిఎంపి) 13స్థానాలు గెలుచుకొంది. వామపక్షాలు కాంగ్రెస్ కూటమికి 14 స్థానాలు లభించాయి. జాతీయ పార్టీగా ఎదుగుతున్నానంటూ 28సీట్లలో పోటీచేసిన మమతాబెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కసీటు కూడా లభించకపోవడం ఒక విశేషమైతే, తిప్రామోథా పార్టీ ఈఎన్నికల్లో గణనీయంగా పుంజుకోవడం మరోవిశేషం. పలుఆరోపణల కారణంగా ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముఖ్యమంత్రిగాఉన్న విప్లవ్‌దేవ్ వర్మను తొలగించి, ఆ స్థానంలో వివాదరహితుడైన మాణిక్ సాహాను నియమించింది. సాహాకూడా బిజెపి విజయానికి చాలా శ్రమించినా, అత్తెసరు సీట్లు మాత్రమే సాధించగలిగారు. మిత్రపక్షమైన ఐపిఎఫ్‌టితో కలిసి గత ఎన్నికల్లో 43 స్థానాలు సాధించిన బిజెపి ఈ ఎన్నికల్లో పదిసీట్లను కోల్పోయింది. గత ఎన్నికల్లో 59 సీట్లలో పోటీ చేసి ఒక్క సీటును కూడా సాధించలేకపోయిన కాంగ్రెస్ ఈసారి మూడుసీట్లను సాధించడం కొంతలో కొంత ఆపార్టీకి ఊరటకలిగించింది. 2018 ఎన్నికల్లో సొంతంగా 36 సీట్లను సాధించి అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి కూడా అదే ఫలితాన్ని సాధిస్తామని చెప్పింది కానీ, మిత్రపక్షంసాయంతో మాత్రమే అధికారం చేపట్టగలిగింది. ఈసారి మొత్తం 55 స్థానాలకు పోటీ చేయగా, వాటిలో 32 సీట్లు మాత్రమే బిజెపికి లభించాయి. ఒక్కసీటు ఐఎఫ్‌టిపికి లభించింది. మిత్రపక్షం అండలేకపోయినా అధికారంలోకి రాగల సీట్లు వచ్చినా అవి గతంలోకంటె తగ్గడం గమనించవలసిన అంశం. బిజెపి కూటమికి41.2శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్ ప్లస్ లెఫ్ట్ కూటమికి 36.3 శాతం ఓట్లు లభించాయి. గట్టిపోటీ ఇచ్చిన టిఎంపికి ఓట్లశాతం 20దాటడం గమనించవలసిన అంశం. మొత్తం మీద బిజెపికి అధికారం మళ్లీ లభించినా, అసెంబ్లీలో దాదాపు పదిసీట్ల బలం తగ్గిపోవడం ఆ పార్టీనేతలలో ఆందోళన కలిగిస్తున్న విషయం. ఇక మేఘాలయలో పరిస్థితి ఇందుకు పూర్తిభిన్నంగా కనిపిస్తుంది. అక్కడి ఓటర్లు ఏపార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకుండా హంగ్ అసెంబ్లీని సృష్టించారు. అయితే కూటమి ఏర్పడి బిజెపికి అనుకూల ఫలితం లభించే సూచనలే కనిపిస్తున్నాయి. ఒంటరిగా పోటీ చేసిన బిజెపికి లభించిన సీట్లు రెండుమాత్రమే. అసెంబ్లీలోని 60 సీట్లలో 59 సీట్లకు ఎన్నికలు జరుగగా, అధికార నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి)కి 26సీట్లు లభించాయి. గాని అధికారానికి ఆమడదూరంలోనే ఉండిపోయింది. అయితే గతఎన్నికలకంటె ఎన్‌పిపికి ఆరుసీట్లు ఎక్కువగా లభించడం గమనించవలసిన అంశం. సీట్లు పెంచుకోగలిగింది కానీ సొంతంగా అధికారంలోకివచ్చే అవకాశం పొందలేకపోయింది. ఇక్కడ ఎన్‌పిసికి బిజెపి మద్దతు లభించే అవకాశంఉంది. మరికొన్ని చిన్నపార్టీల మద్దతుతో తిరిగి సంగ్మాయే ముఖ్యమంత్రి కూడా కావచ్చు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎన్నికలఫలితాల అనంతరం చేసిన ప్రకటనను చూస్తే, ఎన్‌పిపి, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకివస్తుందనే విషయం స్పష్టమవుతుంది. ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాలలో ఎక్కువ నష్టం బిజెపికి మేఘాలయలోనే జరిగినట్లు కూడా స్పష్టమవుతుంది. అయితే సంకీర్ణంలో చోటు సాధించి అధికారయోగం దక్కించుకొంటోంది. త్రిపురలో పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన బిజెపి నాగాలాండ్‌లో కూడా మళ్లీ అధికారం చేజిక్కించుకొంటోంది. ఎన్‌డిపిపితో కలిసి 2018లో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లుగానే, ఈసారి కూడా అధికారంలోకి వస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 60సీట్లలో బిజెపికి 12 మాత్రమే వచ్చినా, మిత్రపక్షమైన ఎన్‌డిపిపికి 25 సీట్లు రావడంతో మొత్తం 37 సీట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతోంది. అయితే కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో ఏమీ లభించనట్లే, ఈ ఎన్నికల్లో కూడా ఒక్కసీటయినా లభించకపోవడం గమనించవలసిన అంశం. ఏదిఏమైనా కొత్త సంవత్సరంలో తొలుత జరిగిన మూడు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క త్రిపుర బిజెపికి ఘనవిజయం సాధించినా, మిగిలిన రెండు రాష్ట్రాలు గట్టి దెబ్బకొట్టాయి. అయితే అధికార యోగం మాత్రం బిజెపికే లభించడం ఆపార్టీకి శుభసూచకం. రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఒక మంచి శకునం అని చెప్పవచ్చు. ●




కమలం

# ఈ జైలుకు వెళ్లిన ఖైదీలకు నరకమే!



ఎల్‌సాల్వడార్

**గన్ని మోహన్**

యుద్ధనేరాలకు పాల్పడిన ఖైదీలు, విద్రోహ చర్యలకు పాల్పడుతున్న ఖైదీలపై పాలక ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడం సహజం. హిట్లర్, స్టాలిన్‌ల కాలంలోనే కాదు అంతకు ముందునుంచి కూడా వారిని అత్యంత క్రూరంగా హింసించి మరీ జైళ్లకు తరలించేవారు. దేశవిద్రోహక చర్యలకు పాల్పడేవారిని గ్వాటెమాలా జైలుకు తరలిస్తారని అప్పట్లో ప్రముఖంగా చెపుతుంటే వింతగా అనిపించేది. అదే భారత్‌లో అయితే అండమాన్ జైలుకు పంపించాల్సిందే అని ఇప్పటికీ చెపుతుంటారు. వీటన్నింటికంటే కొత్త తరహాలో ఇపుడు మధ్య అమెరికాలోని ఒక అతిచిన్నదేశం ఎల్‌సాల్వడార్‌లో ప్రారంభించిన జైలు విధివిధానాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అనుమానితులుగా భావించిన వారందరినీ, ప్రభుత్వంపై కుట్రలు చేసి తిరుగుబాటుకు యత్నించేవారు, ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలున్న వారందరినీ అరెస్టు చేస్తారు. వారికి గుండుగీసి పచ్చబొట్టు వేసి, కాళ్లు, చేతులకు గొలుసులువేసి మరీ ఈ కొత్త జైలుకు తరలిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఈ జైలులో 40వేల మందికిపైగా ఖైదీలను తరలించవచ్చని ఆ దేశం చెపుతోంది, ఇటీవలే ఈ కొత్త జైలుకు రెండు వేలమంది ఖైదీలను తరలించారు. హత్యలు, ఇతర నేరాలు పెరిగిపోవడంతో అత్యవసర పరిస్థితిని విధించిన దేశ అధ్యక్షుడు నేరముఠాలతో సంబంధం ఉన్న వేలాదిమందిని చుట్టుముట్టి అరెస్టులు చేసి ఈ కొత్త జైలుకు తరలిస్తున్నారు. వేలాదిమంది చెప్పుల్లేకుండా కాళ్లకు చేతులకు గొలుసులతో ఒంటిపై పచ్చబొట్లతో నడుస్తున్న ఫోటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎల్‌సాల్వాడార్ రాజధాని సాన్‌సల్వాడార్‌కు ఆగ్నేయంగా 74 కిలోమీటర్ల దూరంలో ఉన్న టెకోలుకాలో ఈ జైలును నిర్మించారు. నేరాలను అరికట్టి, స్వేచ్ఛాయుత జీవనం కోసమే తమ కృషి అని చెపుతున్న సాల్వాడార్ పాలకులు భారీఎత్తున ఎనిమిది అతిపెద్ద భవంతులను నిర్మించారు. ఒక్కొక్క భవనంలోను 32 పెద్ద గదులు ఏర్పాటు చేసారు. ఒక్కోగది వందచరపు మీటర్ల వైశాల్యంతో ఉంటూ కనీసం వందమందిని ఈ గదిలో నిర్బంధించే వీలుంటుంది. ఖైదీలకు శిక్ష విలువ తెలియాలనో ఏమోకానీ ఒక్కోగదికి కేవలం రెండు టాయిలెట్లు, రెండుసింకులు మాత్రమే ఏర్పాటుచేసారు. అధ్యక్షుడు నాయిబ్ బుకేలే మాట్లాడుతూ ఈ జైలే వారికి కొత్తఇల్లు అని దశాబ్దాల పాటు ఇక ఇక్కడే వారుంటారని, ఇకపై వారు ఎక్కడా నేరాలు చేయలేరని వెల్లడించడంచూస్తే దేశంలో పెచ్చుమీరిపోయిన శాంతిభద్రతల కట్టడికి ఇంతకంటే మంచి మార్గం మరోటి ఉండదనే భావించినట్లు తెలుస్తోంది.



ఖైదీలు

ఏడుమధ్య అమెరికా దేశాల్లో అతిచిన్న దేశంగా భావిస్తున్న ఎల్ సాల్వాడార్ వాస్తవానికి వ్యవసాయాధారిత దేశం, కాఫీ ఎగుమతులు ఎక్కువ జరుగుతాయి. రానురాను సేవలరంగం కూడా వృద్ధి చెందిన ఆర్థికవృద్ధిని పెంచుతూవస్తోంది. 1990 నుంచి ఎల్‌సాల్వాడార్‌లో బయటి శక్తుల ప్రవేశం పెరిగి అంతర్యుద్ధానికి దారితీసింది. మిలిటరీ రాజకీయం కంటే పైచేయి సాధించింది. అమెరికా ఆధీనంలోని సాల్వాడార్ సాయుధ శక్తులు దశాబ్దాలపాటు అణిచి వేత పాలననే కొనసాగించాయి. ఐక్యరాజ్యసమితి 1992లో చొరవచూపించిన శాంతి ఒప్పందంతో ఎల్‌సాల్వాడార్ తిరిగిఅంతర్జాతీయ దృష్టిలో పడింది. మిలిటరీని రాజకీయ వ్యవహారాల నుంచి దూరం పెట్టడంతోనే సమస్యలు మొత్తం పరిష్కారం అయ్యాయని చెపుతుంటారు. 1998లో మిట్చ్ ఉప్పెన, 2001లో భారీ భూకంపం రావడంతో జీవనభృతి కొరవడి నేరాలు పెరిగిపోయాయి. సామాజిక అసమానతలు పెరిగాయి. దీనితో హత్యలు, నేరాలు ఘోరాలు మితిమీరాయి. వీటన్నింటినీ కట్టడిచేసేందుకే ఇపుడు ఈకొత్తజైలు నిర్మించి నేరస్తులందరినీ ఈ జైలుకు తరలిస్తున్నారు. ఉత్తరం, తూర్పు హోండురాస్, దక్షిణంవైపున పసిఫిక్ మహాసముద్రం, వాయవ్యం వైపున గ్వాటెమాలా ప్రాంతాలు హద్దులుగా ఉన్న ఈ దేశంలో స్పానిష్ అధికారభాషగా కొనసాగుతోంది. సగానికిపైగా జనాభా రోమన్‌క్యాథలిక్కులే. అయితే బయటిశక్తుల ప్రమేయంలో విచ్ఛిన్నకర శక్తులు పెరిగిపోయి దేశంలో అంతర్గత సమస్యలను పెంచేసారు. దీనితో ఇక విధిలేకనే ఈ కొత్తతరహా వ్యూహంతో దేశ అధ్యక్షుడు బుకేలే ఈ జైలుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశంలో పెరిగిపోతున్న అరాచక శక్తులపై గత ఏడాది మార్చిలోనే అధ్యక్షుడు యుద్ధం ప్రకటించారు. ముఠాలు, కిరాయి హంతకులు, ఉగ్రనేరాలపై ఉక్కుపాదం మోపారు. వీటిలోభాగంగా అధికారులు, పోలీసులకుఅత్యవసర అధికారాలు దఖలుపరిచారు. భద్రతా బలగాలకు అనుమానం వస్తే చాలు ఈ అధికారాలతో ఎవరినైనా ఎలాంటి వారంట్‌లేకుండా అరెస్టుచేస్తారు. గత ఏడాది ప్రకటించినప్పటినుంచి ఇప్పటివరకూ 64 వేలమందిని అరెస్టుచేసినట్లు తెలుస్తోంది. ఎంఎస్13, బారియో 18 వంటి నేరముఠాలు ఈ దేశంలో వేలాది హత్యలు, దోపిడీలు, డ్రగ్స్‌సరఫరా వంటి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌లను పూర్తిగా లేకుండాచేయడంకోసమే ఎల్‌సాల్వాడార్ ప్రభుత్వం ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని తెలుస్తోంది. అయితే బుకేలే ప్రభుత్వం అమలుచేస్తున్న ఈ అణచివేత వ్యవస్థలో అమాయకులు కూడా అరెస్టు అవుతున్నట్లు మానవ హక్కుల సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఎంతోమందిని క్రూరంగా, అమానుషంగా, అవమానకరంగా హింసించారని సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. అయితే ఎల్‌సాల్వాడార్ దేశంలోప్రజలనుంచి మాత్రం అధ్యక్షుడు బుకేలేకు మంచి ఆదరణలభిస్తోంది. దశాబ్దాల తరబడి నలిగిపోయిన వ్యవస్థనుంచి తమను కాపాడేందుకు వచ్చిన కొత్త కార్యాచరణగా వారుపేర్కొంటున్నారు. మొత్తంగా చూస్తే ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆనాటి బ్రిటిష్ కాలంనాటి నిరంకుశ శిక్షా విధానాలు మళ్లీ ఇపుడు ఈ చిన్నదేశాల్లో అమలుకు వచ్చాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# విద్యార్థుల ఊపిరితీస్తున్న ర్యాగింగ్?

**నీలం సంపత్**

ఓ ఇరవైముప్పయి ఏళ్ల క్రితం కూడా ఇంటర్మీడియేట్ స్థాయి నుండి డిగ్రీ, ప్రొఫెషనల్ డిగ్రీలైన మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలతోపాటు విశ్వవిద్యాలయాలలో నూతన విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ పార్టీలు జరిగేవి. సదరు పార్టీలు కొత్త విద్యార్థులకు విద్యాసంస్థను దాని గొప్పతనాన్ని, ఫ్యాకల్టీ ప్రత్యేక విద్యార్హతలనూ, విశేష అనుభవాన్ని, సామర్థ్యాలను, సీనియర్లు సాధించిన విజయాలను, జూనియర్లకు తెలియచేయడం ద్వారా వారిలో ఓ ఉత్తేజాన్ని ప్రేరణగా అందించేవి. తద్వారా కొత్త విద్యాసంస్థల్లో, కొత్త వాతావరణంలో సీనియర్ విద్యార్థుల మధ్య ఎలాంటి బెరుకు లేకుండా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ విజయతీరాలకు చేరేవారు. కాలం మారింది. కార్పొరేట్ విద్యాసంస్థలు పట్టుగొడుగుల్లా పుట్టుకు రావడంతోపాటు పాశ్చాత్య నాగరికత తాలూకు విషసంస్కృతి జడలు విప్పుతూ విద్యాసంస్థల్లో ఫ్రెషర్స్ పార్టీల పేరుతో ర్యాగింగ్ ముసుగులో అత్యంత హేయమైన వికృత చేష్టలతో నూతన విద్యార్థులను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్న నేపథ్యంలో సున్నితమైన మనస్తత్వం గల విద్యార్థులు ఆ అవమానాలను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని వివిధ మెడికల్, ఇంజినీరింగ్, ఇతర ఉన్నత వృత్తివిద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలలో పుంఖానుపుంఖాలుగా ర్యాగింగ్ సంఘటనలు జరిగి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న దురదృష్టకరమైన పరిణామాన్ని పరిగణనలోకి తీసుకున్న మావన వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి 2009వ సంవత్సరంలోనే విద్యాసంస్థలలో ర్యాగింగ్‌ని ఓ అమానవీయవికృత చర్యగా గుర్తించి దానిని నిషేధిస్తూ చట్టాన్ని జారీ చేయడం గమనార్హం. సదరు చట్టాన్ని మరింత పదునుపెడుతూ 2011, 2016, 2021లలో అదనపు సవరణలను చేర్చడంబహిరంగ రహస్యమే. ఈ చట్టం ప్రకారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రత్యేక నిబంధనావళిని రూపొందించింది. దాని ప్రకారం అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు తప్పనిసరిగా చేయాల్సిందే. కళాశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసే ఈ కమిటీలో సీనియర్, జూనియర్ విద్యార్థి ప్రతినిధులతోపాటు స్థానిక పోలీసు అధికారి, తల్లిదండ్రుల ప్రతినిధులతోపాటు యన్.జి.ఓ ప్రతినిధి, స్థానిక మీడియా ప్రతినిధి, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ప్రతినిధులు సభ్యులుగా కొనసాగుతారు. విద్యాసంస్థల్లో అందరికీ కనపడే విధంగా ఈ కమిటీ సభ్యుల వివరాలు ప్రకటించాల్సి ఉంటుంది. ర్యాగింగ్ బాధితుల సౌకర్యార్థం యూ.జి.సి ఇరవైనాలుగు గంటలూ అందుబాటులో ఉండే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌తోపాటు ఈమెయిల్‌ని సమకూర్చడం గమనార్హం. వాటితోపాటు ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై చట్టరీత్యా తీసుకునే చర్యల వివరాలను సైతం బహిరంగ నోటీస్ ద్వారా విద్యార్థులకు తెలియచేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా అడ్మిషన్ల సమయంలో నూతన విద్యార్థులు విద్యాసంస్థల్లోకి ప్రవేశించేటప్పుడు ఈ కమిటీ పీరియాడికల్‌గా సమావేశాలు జరుపుతూ ర్యాగింగ్ జరగకుండా విద్యార్థులకు కౌన్సిలింగ్ రూపంలో తగు చర్యలు తీసుకోవాలి. కాని ఆచరణలో ఈ చట్టస్ఫూర్తికి తిలోదకాలిస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు కళాశాలల్లో రికార్డులకు, గోడలకు పోస్టర్లకే పరిమితమవుతున్నాయి. అడ్మిషన్ల సమయంలో నేను ర్యాగింగ్‌కి పాల్పడను అని విద్యార్థులు ఇచ్చిన ప్రమాణ పత్రాలు కాగితాలుగానే మిగిలిపోతున్నాయి. మరోవైపు ఈ విష సంస్కృతి అనునిత్యం అనేక విద్యాసంస్థల్లో విలయతాండవం చేస్తున్నా సదరు సంఘటనల్లో నేరస్తులను గుర్తించి చట్టపరంగా ఉన్నత విద్యాశాఖ అధికారులకు, పోలీసుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యతను విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు చేపట్టడం లేదు. మరోవైపు బాసర ఐఐటి లాంటి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సంస్థలో అసలు పోలీసులు క్యాంపస్‌లో ప్రవేశించడానికే వీల్లేదనే విద్యార్థుల వైఖరి కూడా ర్యాగింగ్ ఉధృతిని పెంచుతుందనే సత్యాన్ని విస్మరించరాదు. ఇలాంటి ధోరణుల ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాదివిద్యాసంస్థలలో పెద్ద సంఖ్యలో ర్యాగింగ్ జరుగుతున్నా కేవలం వందల సంఖ్యలో నేరాల రిపోర్టు జరుగుతుండడం ఒక ఎత్తైతే నమోదైన కేసులు సైతం చార్జ్‌షీట్ వరకు వెళ్లకుండా రాజకీయ ఒత్తిళ్లతో, ఉన్నత విద్యాశాఖ అధికారుల ఉదాసీనతతో సాధారణ హెచ్చరికలతో రాజీవైపు మళ్లిస్తున్న వైనం ఈ సమస్యకు ఆజ్యంపోస్తోంది.



అత్యున్నత నైతిక విలువలతో, ఉక్కు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ తమ తల్లిదండ్రుల కలలను నిజం చేసే క్రమంలో తాము ఎంపిక చేసుకున్న రంగంలో తమను తాము విజేతలుగా ఆవిష్కరించుకోవాల్సిన యువత చెడుసావాసంతో ర్యాగింగ్ పేరుతో వికృతచేష్టలకు పాల్పడుతూ తోటి విద్యార్థుల బలవన్మరణాలకు కారణంగా మారడానికి కారకులెవరు? తోటి విద్యార్థులను ప్రేమించే తత్వాన్ని అలవరచలేని విద్యాప్రణాళికవైఫల్యమా? విద్యాసంస్థల యాజమాన్యాలు, నిర్వాహకుల పర్యవేక్షణలోపమా? ప్రభుత్వాల నిర్లక్ష్యమా? వినోదం పేరుతో ర్యాగింగ్ సంఘటనలను తమచిత్రాల్లో నింపి విద్యార్థుల బుర్రలను విషతుల్యం చేస్తూ వారిని సదరు దురదృష్టకరమైన చర్యల పట్ల ఆకర్షితులయ్యేలా చేస్తున్న సినిమాలదా? సీరియళ్లదా? అశ్లీలాన్ని హింసను యువతకు అలవాటు చేస్తున్న దృశ్య, శ్రవణ మాధ్యమాలదా? సాంఘిక పర్యావరణానిదా? రాజకీయ అధికారంతో, డబ్బు అహంకారంతో ర్యాగింగ్ క్రీడకు పాల్పడుతున్న తమ పిల్లలను కట్టడి చేయలేని కొంత మంది సంపన్న వర్గాల తల్లిదండ్రులదా? ఇలా ఎందుకు జరుగుతోందనే ప్రశ్న జవాబులేని ప్రశ్నగా మిగిలిపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. సహనానికి, సహకారానికి, సంఘజీవనానికి, త్యాగానికీ, శాశ్వత చిరునామాగా నిలిచే యువతలో రాక్షసస్వభావాన్ని నింపుతున్న శక్తులెవరు? ర్యాగింగ్ సంఘటనలు జరిగినప్పుడు బాధితుల తల్లిదండ్రులు ఏడ్వడం సమాజం వారికి సానుభూతిని ప్రకటించినంత మాత్రాన ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుంది? కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల ఇంటర్వ్యూలతో బ్రేకింగ్ న్యూస్ ప్రసారంతో ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుందో బోధపడడం లేదు. పదిహేనేళ్లుగా ర్యాగింగ్ కొనసాగుతూనే ఉంది. ఎయిమ్స్ లాంటి మెడికల్, నిట్, జేయన్‌టియు, ఐఐటి లాంటి ఇంజినీరింగ్, ఐఐయమ్ లాంటి మేనేజ్‌మెంట్ ఉన్నత వృత్తి విద్యాసంస్థల్లో సైతం ర్యాగింగ్ సంఘటనలు రిపీటెడ్‌గా కొనసాగుతున్నా వాటిని గుర్తించి రికార్డు చేసి చర్యల కోసం పైఅధికారులకు పంపకపోవడానికి ప్రధాన కారణం తమ విద్యాసంస్థల ఇమేజ్‌తగ్గి అడ్మిషన్లు రావనే భయమని చెప్పక తప్పదు. ర్యాగింగ్ ఆకృత్యాలను ఉన్నత విద్యాశాఖ వెన్నుదన్నుతో విద్యాసంస్థలు కప్పిపుచ్చుకోగలగడానికి కారణం అవన్నీ డబ్బున్నవాళ్ల యాజమాన్యంలో కొనసాగడం. ప్రభుత్వాలకు, యాజమాన్యాలకు మధ్యవున్న ప్రత్యేక సంబంధం. ఈ క్రమంలో నిన్నటికి నిన్న ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థిపై మరోవిద్యార్థి మిత్రబృందంతో అత్యంత అమానవీయంగా ర్యాగింగ్ చేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరలవుతున్న తర్వాత డ్యామేజ్ కంట్రోల్ చర్యల్లో భాగంగా యాజమాన్యం సదరు విద్యార్థిపై ర్యాగింగ్ కేసు పెట్టినప్పటికీ 24 గంటలు గడవకముందే బాధిత విద్యార్థి తననెవరూ ర్యాగింగ్ చేయలేదని అదంతా ఓ స్నేహపూర్వక సంవాదంలోభాగమనే ముక్తాయింపునిచ్చే మరో వీడియో సోషల్ మీడియాలో వైరలవడాన్నిబట్టి ర్యాగింగ్ భూతం మూలాలెక్కడున్నాయో సులభంగానే ఊహించవచ్చు. ఈ దేశంలోని అత్యున్నత విద్యాసంస్థల్లో కొన్ని ఆధిపత్య భావజాల ముష్కరముఠాల నేతృత్వంలో కొనసాగుతున్న అమానవీయ ర్యాగింగ్ సంఘటనలను నిరోధించాలంటే యాంటీర్యాగింగ్ చట్టాలను అన్నివిద్యాసంస్థలు ఎలాంటి రాజకీయ, అధికార ఒత్తిళ్లకు తావులేకుండా అమలుపరచాలి. అందులో భాగంగా ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లూ, సెల్‌లూ ఏర్పాటు చేయాల్సిందే. ర్యాగింగ్ నేరాన్ని భారత శిక్షాస్మృతిలో చేర్చి నాన్ బెయిలబుల్ నేరంగా పరిగణిస్తూ నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిందే. అన్ని విద్యాసంస్థలలో విద్యార్థుల కదలికలను తెలుసుకోవడానికి కళా శాలల్లో లైబ్రరీ, హాస్టళ్లు, ఇతర ముఖ్యప్రదేశాలలో సిసిటివి నిఘాని ఏర్పాటుచేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై చర్యలు, శిక్షల వివరాలతో విస్తృతంగా ప్రచారం చేయాలి. విద్యాసంస్థలో జరిగే ప్రతి ర్యాగింగ్ సంఘటన యాంటీ ర్యాగింగ్ కమిటీ నోటీసులోకి తీసుకురావాల్సిన బాధ్యతను విద్యాసంస్థల నిర్వాహకులు తు.చ తప్పకుండా తీసుకురావడం ద్వారా దానిపై సమగ్రవిచారణ జరిపి నేరస్తులను శిక్షించే బాధ్యతను పోలీసు న్యాయశాఖకు అప్పగించాల్సిందే. ఉన్నత విద్యాసంస్థలు ర్యాగింగ్‌తో తమ ఇమేజ్ పాడైపోతుందనే స్వార్థంతో, ఫలితంగా అడ్మిషన్లు తగ్గిపోతాయనే భయంతో, మరోవైపు తమసంస్థ అవసరాలకోసం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతూ స్వల్ప కాలిక సస్పెన్షన్లూ, హెచ్చరికలూ, రాజీ బేరాలతో పొద్దుగడిపితే ఈ ర్యాగింగ్ రావణకాష్టం మండుతూనే ఉంటుంది. ఆ మంటల్లో ఉన్నత విద్యాభ్యాసంతో మహోన్నతమైన భవిష్యత్తును నిర్మించు కుంటామని కలలగంటూ క్యాంపస్‌లోకి వచ్చిన విద్యార్థులు మాడిమసైపోకతప్పదు. ఆ మారణహోమాన్ని ఆపడానికి ప్రభుత్వాలు, ఉన్నత విద్యాశాఖ, న్యాయవ్యవస్థ, పోలీసులు సమీకృత న్యాయాత్మక చర్యలు తీసుకోవాలి. ●



గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

**టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిని గెలిపించాలని మాజీ మంత్రి గంటా వెల్లడి**



7లో




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం 5 మార్చి 2023









# జీఐఎస్ విజయవంతం

## - అందరికీ ధన్యవాదాలు
## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి








**సీఎం జగన్ ఏమన్నారంటే... కేంద్ర మంత్రులు, వివిధ దేశాలకు చెందిన రాయబారులు, దౌత్యవేత్తలు, రాష్ట్ర మంత్రి వర్గంలోని నా సహచరులు, వ్యాపార ప్రముఖులు, పారిశ్రామిక ప్రతినిధులు, అధికారులందరికీ నమస్సులు**

13లో







## భారత్ దర్శన్ పథకంలో భాగంగా అరుకు లంబసింగిలకు రూ.75 కోట్ల మంజూరు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

విశాఖపట్నం, మార్చి 4,ప్రభాతవార్త

భారత్ దర్శన్ పథకంలో భాగంగా అరుకు, లంబసింగ్‌లకు 75 కోట్ల మంజూరు అన్నవరం, శ్రీశైలం అమరావతి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో కూడా అల్లూరి 125వ జయంత్యుత్స వాలు ఘనంగా చేస్తాం. రాజమండ్రిలో సంగీత నాటక అకాడమీ ఏర్పాటు విశాఖ లాంటి ఒక నగరంలో ప్రజల తలలో నాలుకలా ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలి అని అన్నారు. గత ఆరేళ్ ్లలో మాధవ్ ఉత్తరాంధ్రకే పరిమితం కాలేదు ఏపీ సమస్యలన్నింటి మీదా గళమెత్తారు ఆయన సమర్ధుడు, అర్హుడు ఈనెల 13వ మరోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. అందరూ ఆశీస్సులు మద్దతు ఇచ్చి గెలిపించాలి బాల్యం నుంచీ జన జీవితంలో వున్న వ్యక్తి మాధవ్ ఆయన తండ్రి చలపతిరావు దేశభక్తికి నిజాయితీకి, సేవా అంకిత భావాలకు ప్రతీక అని ఆయన ఆడుగుజాడల్లో నడుస్తున్నారు ఇక్కడ ఏ సమస్య వచ్చినా మాధవ్ ముందుకు వచ్చి పరిష్కారానికి కృషి చేస్తారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలతో పరిచయాలు పలుకుబడి ఉన్న వారు అని అన్నారు. ఏపీలో కుటుంబ రాజకీయాల ప్రజలకు నష్టం చేస్తున్నాయి. రాజకీయాల్లో నాయకులు అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా సాగాలి కానీ కక్ష సాధింపులు ప్రతీకారాలతో పొద్దు పుచ్చరాదు అని హితవు పలికారు. ఈ ప్రాంతంలో నేడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో



ఉంటాం అని హామీ ఇచ్చారు కేంద్రం ఇచ్చే ప్రాజెక్టులు, సంస్థలూ ఉత్తరాంధ్రకు వచ్చేలా మాధవ్ సమన్వయంగా చేస్తారు. సబ్‌కా సాధ్ సబ్‌కా వికాష్ నినాదానికి కేంద్ర కట్టుబడవి ఉంది పర్యాటక శాఖ నుంచి ఈ ప్రాంతానికి భారీ పథకాలు ఇస్తాం అని అన్నారు. రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న నాకు వివిధ వర్గాల మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత ్తరాంధ్రకు కేంద్రం ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయి. అన్ని రంగాలలో అభివృద్ధి సాగుతోంది అనేక విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. వాటికి భవనాలు నిర్మాణం సాగుతోంది. విప్లవ వీరుడు అల్లూరి పేరిట జిల్లా పెట్టుకున్నాం, భీమవరంలో విగ్రహావిష్కరణకు ప్రధాని మోదీ వచ్చారు. కేంద్రం సమన్వయంతో మరింత అభివృద్ధి సాధించడానికి మరోసార ఎన్నుకోవాలని కోరారు. కార్యదర్శి సత్యకుమార్ మోదీజీ మిగతా 7లో

## గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్

### -రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై దేశ విదేశాల నుంచి మద్దతు-మన పారిశ్రామిక విధానం బాగుందన్న పారిశ్రామిక దిగ్గజాలు
### : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

రెండు రోజుల పాటు విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ ్టర్స్ సమ్మిట్ విజయవంతమైందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమన్నాధ్ వెల్లడించారు. సమ్మిట్ ముగిసిన తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రులు నితిన్‌గడ్కరి, సర్వానంత సోనోవాల్, కిషన్‌రెడ్డి, దేశ విదేశాల నుంచి ప్రముఖ పారి శ్రామికవేత ్తలు, ప్రతినిధులు పెద్దఎత్తున హాజరై సదస్సు ను విజయవంతం చేశారని చెప్పారు. సదస్సు లో మాట్లాడిన పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలోని పారి శ్రామిక విధానం ప్రభుత్వం పరిశ్రమలకు ఇస్తున్న సహకారాన్ని గురించి ఎంత బాగా వివరించారో తెలుగు ప్రజలంతా చూశారని అన్నారు. అంబానీ ఆదాని, మిట్టల్, జిందాల్ వంటి పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంలో వారు పెట్టనున్న పెట్టుబడుల గురించి ప్రభుత్వానిక, పారిశ్రామిక ప్రగతికి ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి గడచిన మూడున్నర సంవత్స రాలలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు, పారిశ్రామికవ్తేతలకు ఇచ్చిన భరోసా ఈ సదస్సు వేదికపై నుంచే పారిశ్రామికవేత్తలు వివరించడం తమకెంతో ఆనందంగా ఉందని



అన్నారు. ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంపై తమకు నమ్మకం ఉందని పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమని మంత్రి వివరించారు. ఈ సదస్సు ద్వారా పారిశ్రామిక పెట్టుబడులను రెండు లక్షల కోట్ల నుంచి ప్రారంభించాలని నిర్ణయించామని, ఐదారు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తాయని భావించామని కానీ 13 లక్షల కోట్ల రూపాయలకు పైబడి పెట్టుబడులు రావడం వెనుక ముఖ ్యమంత్రి కృషి చాలా ఉందని ఆయన అన్నారు. వచ్చిన పెట్టుబడులపై పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేసుకొనే కాన్నా మన పరిపాలన, పారిశ్రామిక సంస్కరణలు పరిశ్రమలకు మనం అందిస్తున్న సహాకారం గురించి మాత్రమే ప్రజలకు తెలియపరచాలని సీఎం సదేపదే చెప్పారని మంత్రి అమర్నాధ్ చెప్పారు. ఈ సదస్సులో మిగతా7లో

## టెలీ కాలింగ్ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించిన వైవి సుబ్బారెడ్డి





విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విశాఖ జిల్లా వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వైఎస్సా ర్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు 1ని వేసి అతని గెలుపునకు కృషిచేయాలని కోరుతూ నిర్వహిస్తున్న టెలీ కాలింగ్ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఈ కార్యక్రమంలో రవిరెడ్డి, సతీష్‌వర్మ, జాన్ వెస్లీ. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు, జిల్లా బిసి వింగ్ అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్, జిల్లా ఐటి విభాగం అధ్యక్షుడు బొడా ఉమామహేశ్వరరావు మత్స్యకార కార్పొరేషన్ డైరెక్ ్టర్ పేర్ల విజయచంద్ర, విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చొక్కర శేఖర్, నల్లా రవి, విశాఖ జిల్లా కార్యాలయం టెలీ కాలింగ్ ఇంచార్జి మధు, సంపతి, రాయడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ ధన ప్రవాహాం...!

**విశాఖలో భారీగా నగదు పట్టి వేత - 26 లక్షల 89 వేల 500 రూపాయల నగదు స్వాధీనం - టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నగదుగా గుర్తింపు**



వార్త 13లో

## కల్యాణ వైభోగమే

### నేత్రపర్వంగా ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవం
### వీక్షించిన వేలాది మంది భక్తులు
### -గోవింద నామస్మరణలో కళ్యాణ వేదిక పటిష్టమైన భద్రత





నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

ఆనాడు దేవాది దేవుని పెళ్లి వేడుక ఎలా జరిగిందో ఎవరికీ తెలియదు. చదవడమే తప్ప చూసిన వారే కలియుగంలో లేరు. కానీ కళ్లముందరే ఆ సర్వాంతర్యామి వివాహ వేడుకలను చూస్తే, అవును అలనాడు కూడా ఇలాగే జరిగివుంటుంది కదా? అంటూ ఉపమాక వెంకన్న భక్తులు మురిసిపోయేలా ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి 1.30 గంటల నుంచి శనివారం తెల్లవారు జామున 4 గంటల వరకూ ఉపమాక వెంకన్న క్షేత్రంతో వేలాదిమంది భక్తులు సమక్షంలో కలియుగదైవం వేంకటేశ్వ రస్వామి వార్షిక కల్యాణోత్స వం మిగతా 6లో





## కళ్యాణ వైభోగమే

5వపేజీ తరువాయి

వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానర్చకులు గొట్టుముక్కలు ప్రసాదా చార్యులు, వేదపండితులు సంకర్షణపల్లి కృష్ణ రామాచార్యులు పీసపాట శేషా చార్యులు, నర్సింహా చార్యులు సత్యనారయణచార్యులు తదితరులు పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం గరుడాలచవాసుని కళ్యాణాన్ని జరిపించారు. ఆలయ ప్రధాన రాజభోగపురం పక్కన ప్రత్యకంగా నిర్మించిన కళ్యాణవేదికపై శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని పట్టుపీతాంబరాలు స్వర్ణాభరణాలు బంగారు కిరీటాలతో వధూ వరులుగా అర్చకుల అలంకరించారు. ఆలయ అర్చకుల బృందం నిర్వహించిన శ్రీనివాసుడి కళ్యాణం ఆద్యంతం భక్తులను ఆకట్టుకుంది. కళ్యాణ ఘట్టంలో పలు తంతులు ఎందుకు నిర్వహించాలో అర్చక స్వాములు భక్తులకు వివరించారు. కలియుగ వెంకటేశ్వరుడు భూలోకాన్ని రక్షించినందుకుగానూ భూదేవిని తనలో నిలుపుకున్నందుకు గానూ వివాహమాడారని, కాని అక్కడ అమ్మవారిద్దరినీ అలమేర్మంగా స్వరూపంగానే భక్తులు భావించాలని అర్చకులు చెప్పారు. విష్వక్సేన ఆరాధన, యజ్ఞోపవీత ధారణ. జీలకర్ర, బెల్లం మంగళ సూత్రధారణ తలంబ్రాల బియ్యం, వంటి ఘట్టాల గురించి వర్ణించి తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. విశాలమైన కల్యాణవేదిక నిర్వహించడంతో వేలాదిమంది భక్తులు స్వామి కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. స్వామివారికి పలు సందర్భాంలో అర్చకులు హారతులిచ్చినప్పుడు భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. గోవిందనామస్మరణతో ఆలయం మర్మోగిపోయింది



### నేత్రపర్వంగా రథోత్సవం

కల్యాణోత్సవానికి ముందు ఉపమాక క్షేత్రంలో రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. రాత్రి 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకూ మాడవీధుల్లో కల్యాణ వెంకటేశ్వరుడు ఉభయదేవేరుతో కలిసి మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు విశేషమైన దర్శనమిచ్చారు. రథాన్ని పూలమాలలతో అలంకరించారు. భక్తులు గోవిందనామస్మరణతో రథాన్ని లాగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీలు ప్రవీణ్ కుమార్ సుభద్రమ్మ సీఐలు నారాయణరావు గణేష్ నక్కపల్లి ఎస్ఐ శిరీష నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.





## స్పృహ కోల్పోయిన భక్తురాలు... స్పందించిన పోలీసులు

నక్కపల్లి, మార్చి 4 ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన ఒక మహిళా భక్తురాలు ఆలయ ప్రధాన ద్వారం వద్ద కళ్ళు తిరిగి స్పృహ కోల్పోయింది. అంతే డ్యూటీలో ఉన్న పోలీసులు అప్రమత్తమైయ్యారు. వివరాలిలా ఉన్నాయి. విశాఖపట్నం అక్కిరెడ్డిపాలెంకి చెందిన కె.అమ్మాజి శుక్రవారం ఉదయం దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. కళ్ళ తిరిగి పడిపోయిన సంఘటనలో నడుముకు దెబ్బతలిగింది. స్పందించిన పోలీసులు రమణ, మహిళా కానిస్టేబుల్ కలిసి సిఐ నారాయణ రావు సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం స్థానిక 50 పడకల ఆసుపత్రికి తరలించారు.

## రాజయ్యపేట తీరంలో భక్తుల సందడి

నక్కపల్లి, మార్చి 4 ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారి ఆలయ రహదారి మార్గంలో ఉన్న మండలంలోని రాజయ్యపేట సముద్ర తీరానికి చేరుకుని సముద్ర స్నానాలు ఆచరించారు. భక్తులు రాకతో తీరమంతా సందడి వాతావరణం నెలకొంది.

## పెదతీనార్లలో విషాదం

### గుండెపోటుతో ఉపాధి కూలి మృతి-రక్షించేందుకు ప్రయత్నించిన సాటి కూలీలు స్పందించిన ఎంపీటీసీ మేరుగు









నక్కపల్లి, మార్చి 4 ప్రభాతవార్త

పొట్టికూటికోసం పనిలోకి వెళ్లిన ఒక మహిళా ఉపాధి కూలి గుండెపోటు రావడంతో పనిచేస్తున్న చోటనే కుప్పకూలిన పరిస్థితి మండలంలోని పెదతీనార్ల గ్రామానికి చెందిన మేరుగు నూకమ్మ (55) శనివారం ఉదయం గ్రామానికి శివార్లల్లో ఉన్న కొండపైకి ఉపాధి పనులకు వెళ్లింది. పనిలోకి వెళ్లిన కొద్ది క్షణాలకే నూకాలమ్మ కుప్పకూలిపోవడంతో ఈ పరిస్థితిని గమనించిన సాటి కూలీలు నూకమ్మను రక్షించే ప్రయత్నం చేశారు. ఒక్కసారిగా తీవ్రమైన గుండెపోటు రావడంతో ఎంత మేర ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పనిలో ఉన్న నూకమ్మ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్నా గ్రామస్తులు ఒక్కసారిగా విషాదం చోటు చేసుకుంది. సంఘటనా విషయం తెలుసుకున్న ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు కూలీల సహాయంతో కొండపైకి వెళ్లి నూకమ్మ పరిస్థితి తెలుసుకుని హుటాహుటిన 108కి సమాచారం అందించి రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. కొండపై నుంచి క్రిందికి నూకమ్మ మృతదేహాన్ని తీసుకురావడానికి దుప్పట్లో పెట్టి మోసుకొని వచ్చారు. విషయం తెలుసుకున్న ఎపీవో ఈశ్వరరావు, టెక్నికల్ సిబ్బంది కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ మైలపల్లి శ్రీను, ఎంపీటీసీ నాగేశ్వరరావులు మండల అధికారులకు సమాచారం అందజేశారు. కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక ఆసరా వైఎస్సార్ బీమా

ముంచంగిపుట్టు, మార్చి 4 ప్రభాతవార్త



మృతుల కుటుంబాలకు ఆర్థిక ఆసరా వైఎస్సార్ బీమా అని వైస్ఎంపీపీ సీరగం భాగ్యవతి అన్నారు. మండలంలో గల పనుగుమ్మ పంచాయితీ సగండ గ్రామంలో ఇటీవల ప్రధాని దేవరాజు అనే గిరిజనులు ఇంటి వద్ద అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. దీంతో వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ మిల్కి, వైసీపీ నేతలు, సచివాలయ సిబ్బంది చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు శనివారం బీమా సొమ్మును అందజేశారు. తక్షణ సహాయం 10వేలు నగదు రూపంలో అందించి, మిగిలిన రూ.90వేలు మృత్యుడి భార్య బ్యాంకు ఖాతాలో నేరుగా జమ అవుతుందని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భాగ్యవతి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఆర్థిక ఆసరా వైఎస్సార్ బీమా అని తెల్లరేషన్ కార్డు ఉన్న యజమాని మరణిస్తే వెంటనే లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం ఏ రాష్ట్రంలోను జరగదని ముఖ్యమంత్రి జగనన్న పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు అయిత రాంచందర్, గురుమూర్తి, వాలెంటీర్స్ దేవా, నీలకంఠం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

అరకులోయ, మార్చి 4 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళ డిగ్రీ కళాశాలల వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్, డా.సిహెచ్‌రామకృష్ణ అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ మెంబర్ జి. సుజాత ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్తం, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఐక్యూఎసీ కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీఓ పి.నాగబాబు వ్యవహరించారు. వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ మెంబర్స్ వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేస్తామని వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ కె.పద్మలత తెలిపారు. లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ, సాంకేతిక అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు.

## మండల అధ్యక్షులు మల్లికార్జున్... వైసీపీ నేతలు సుధాకర్‌ను గెలిపిద్దాం

ముంచంగిపుట్టు, మార్చి 4 ప్రభాతవార్త



వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శనివారం వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, వైసీపీ నేతలు గ్రాడ్యుయేట్‌లను కలిసి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించుకుని మరింత అభివృద్ధిని సాధించుకుందామని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, వైసీపీ మండల నేతలు కొండలరావు, జయదేవ్, పద్మరావు, జగన్ పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈర్ల అనురాధ

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



రెండు రోజుల పాటు విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శనివారం ఉదయం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తనయ, కె.కోటపాడు జెడ్‌పీటీసీ ఈర్ల అనురాధ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎం జగన్మోహన్‌రెడ్డి నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ఈ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. సమ్మిట్ విజయవంతం అయిన నేపథ్యంలో సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా పోతుల సునీతకు శుభాభినందనలు తెలిపిన పేడాడ



విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీతని శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సందర్భంగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల రమేష్‌బాబు, విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు రాష్ట్ర, అధ్యక్షులు, బిసి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు బూత్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుంది

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



రాష్ట్రానికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. సమాఖ్య స్ఫూర్తితో ఏపీకి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు రెండోరోజు ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఐఎస్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మకంగా భావించి జీఐఎస్‌ను నిర్వహిస్తున్నారని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఏపీకి పారిశ్రామిక అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. నైపుణ్యంగల మానవ వనరులు ఏపీ సొంతమన్నారు. పలు కీలక రంగాల్లో కనెక్టివిటీ పెరిగిందని చెప్పారు. ప్రతిభ గల యువత ఏపీలో ఉందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక ప్రగతిలో ఇండియా కీలకమని ఐఎంఎఫ్ ప్రకటించిందన్నారు. దేశంలో అంతర్జాతీయ రహదారుల నిర్మిస్తున్నామని చెప్పారు. నూతన భారత నిర్మాణం వేగంగా జరుగుతుందని తెలిపారు. 2025 నాటికి ఇండియాలో 250 యూనికార్న్ సంస్థలు ఉంటాయని పేర్కొన్నారు. ఏపీలో 3 పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయన్నారు.

## కృష్ణా కాలేజీలో ఇన్సూరెన్స్‌పై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ శిక్షణా తరగతులు




విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

స్థానిక డా.వివిఎస్ కృష్ణా ప్రభుత్వ కళాశాల కామర్స్ అధ్యాపకులకు ఎంటర్రై న్యూర్ షిప్ ఇన్సూరెన్స్ పై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వారిచే మూడు రోజులు శిక్షణా తరగతులను కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ బీకాం విద్యార్థులకు ఎంటర్ప్రెన్యూర్ షిప్ ఇన్సూరెన్స్ కోర్సుల వలన అత్యధిక ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఉన్నత విద్యలో కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఐ.విజయబాబు, మాట్లాడుతూ కామర్స్ విద్యలో ఉపాధి అవకాశాల గురించి తెలియజేశారు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అకాడమీ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ టి.సంతోష నేషనల్ స్టాక్ చేంజ్ ట్రైనర్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని కామర్స్ అధ్యాపకులకు పూర్తి స్థాయి శిక్షణను అందించారు. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ప్రత్యేక అధికారి డా. ఒ.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ మూడు రోజులు శిక్షణా తరగతులను ప్రతి ఒక్క అధ్యాపకుడు ఉపయోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కళాశాలకు చెందిన 40మంది అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డా.గుడిపాటి శ్రీనివాసరావు వ్యవహరించారు. డా.సిహెచ్.విష్ణుమూర్తి, హెడ్ ఆఫ్ ది డిపార్మెంట్ ఆఫ్ కామర్స్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మన కళాశాలలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## ఆర్ఐఎన్ఎల్‌లో 52వ జాతీయ భద్రతా దినోత్సవ వేడుకలు

### - ఉద్యోగులకు, కార్మికులకు, ఎటువంటి హానీ లేకుండా సురక్షితంగా పనిచేయాలి : విశాఖ ఉక్కు సిఎండి అతుల్‌భట్

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త




విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ శనివారం రినిల్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట సెంటర్ ఆడిటోరియంలో 52వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిసిఎస్ వర్మ గౌరవ అతిధిగా హాజరయ్యారు. ముఖ్యఅతిధిగా అతుల్‌భట్ సీఎండీ ఈ సందర్భంగా తన సందేశాన్ని అందజేస్తూ జీరో హాని వుండేలా సురక్షితంగా పనిచేయడానికి ఉద్యోగులు, కాంట్రాక్ట వర్కర్లు తమని తాము పునరంకితం చేసుకోవాలని అన్నారు. జీరో ప్రమాదాన్ని సాధించడానికి భద్రతా నియమావళిని ఏమాత్రం ఉల్లఘించకుండా పని చేయడం వల్ల దీని ఫలితంగా జోరో హానీ సాధించడానికి దోహదపడుతుందని అతుల్ భట్ అన్నారు. ఆర్ఐఎన్ఎల్‌లో ప్రతి ఒక్కరికీ భద్రతపై శిక్షణ ఇస్తున్నామని ఎలాంటి భద్రతా నియమావళిని ఉల్లంఘించకుండా ఉండే సంస్కృతిని అమలు చేస్తున్నామని అతుల్‌భట్ నొక్కి చెప్పారు. డ్రోన్ల వినియోగం, డిజిట్‌లైజేషన్ మొదలైన తాజా సాంకేతికతలు భద్రతను నిర్ధారించడానికి రినిల్‌లో మరింతగా ఉపయోగించబడుతున్నాయి అని గ్రేటర్ డిజిటలైజేషన్‌కు వైపుమరో ముందు అడుగుగా రినిల్‌లో కల్పతరు అనే ప్రాజెక్టు ప్రారంభించడిందని, ఇక్కడ భద్రత ఉల్లంఘనలను తగ్గించడానికి, భద్రతతో ఉత్పత్తిని మెరుగుపరచడానికి విఎస్‌పిలో సహాయం కోసం స్టార్ అప్‌లను ఆహ్వానించామని అతుల్‌భట్ తెలిపారు. ఆర్ఐఎన్ఎల్‌కు అందించిన సహాయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఫ్యాక్టరీల శాఖకు ప్రత్యేకించి ఏపి ప్రభుత్వం ఫ్యాక్టరీల డైరెక్టర్ డిసిఎస్ వర్మ తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జోరో హాని దిశగా ఉద్యోగులు కాంట్రాక్టు, కార్మికులందరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏపి ప్రభుత్వ ఫ్యాక్టరీల డైరెక్టర్ డిసిఎస్‌వర్మ మాట్లాడుతూ భద్రతపై రినిల్ నిబద్ధతను ప్రశంసించారు. జోరో హాని భద్రతా నియమావళిని నిబద్ధత అంకితభావంతో పాటించడం ద్వారా జోరో హానీను సాధించడం ద్వారా జీరో హానిను సాధించవచ్చని ఆయన అన్నారు. మెరుగైన పర్యవేక్షణ, మెరుగైన భద్రత కోసం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వర్చువల్ రియాలిటీ, రోబోటిక్స్, డ్రోన టెక్నాలజీ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఆచరణలో పెట్టాలని ఆయన సూచించారు. జాతీయ భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్లు వంటి పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన పాఠశాల విద్యార్థులకు ఉద్యోగులకు సభకు విచ్చేసిన ప్రముఖులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డికె మహంతి, రినిల్ డైరెక్టర్ (వాణిజ్య) ఏకె బాగ్చి, డైరెక్టర్ (ప్రాజెక్ట్) అండిషనల్ ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) రినిల్ సిజిఎం (వర్క్) సిజిఎంలు, హెచ్ఓడిలు, జిఎంలు, రినిల్ సీనియర్ అధికారులు, ప్రతినిధులు, సీయా యూనియన్లు ఎస్‌సి ఎస్‌టి అసోసియేషన్ విప్‌లు, ఉద్యోగులు పాఠశాల విద్యార్థులు జాతీయ భద్రతా దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్‌లో సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన పలువురు నాయకులు





విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్లో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 రెండవ రోజు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పలువురు వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులతో ఆయనను కలిసినవారిలో వున్నారు.



## టెన్నీస్ క్రీడాకారిణి సింధును కలిసిన జెడ్‌పిటిసి అనురాధ



విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

గ్లోబల్ సమ్మిట్‌కు విచ్చేసిన టెన్నీస్ క్రీడాకారిణి పి.వి.సింధును కలిసిన కె.కోటపాడు జెడ్‌పీటీసీ ఈర్ల అనురాధను కలిశారు. ఈ నేపథ్యంలో టెన్నీస్ క్రీడాకారిణి సింధును కలవడం చాలా ఆనందంగా వుందని ఈర్ల అనురాధ తెలిపారు.

## సింహగిరి అభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం

### -ప్రసాద్ స్కీం కింద 53 కోట్లు నిధులు

### -కేంద్ర మంత్రులకు సింహాద్రినాధుడు జ్ఞాపికలు బహుకరణ

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. పెట్టుబడుల సదస్సులో పాల్గొనడానికి నగరానికి వచ్చిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి సర్బానంద్ సోనావాలోను శనివారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులకు సింహాద్రినాధుడు జ్ఞాపికల శ్రీనుబాబు బహుకరించారు. సింహగిరి ఆలయ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత తోడ్పాటును అందించాలని శ్రీనుబాబు కోరారు. ఇందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ప్రసాద్ స్కీం కింద 54 కోట్లు నిధులు కేంద్రం మంజూరు చేసినట్లు చెప్పారు. వీలైనంత త్వరలో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభించాలని కేంద్రమంత్రి సూచించారు. రెండో విడత కూడా మరింతగా నిధులు మంజూరు చేసేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామన్నారు. కేంద్ర పోర్టులు వాటర్ వేష్ శాఖ మంత్రి సర్బానంద సోనో వాల్ కేంద్ర శ్రీనుబాబు సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ డాక లేబర్ బోర్డు నుంచి పోర్ట్‌లో విలీనమైన 347 క్యాజువల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో కూడా ఇదే విషయం పలుమార్లు విన్నవించినట్టు శ్రీనుబాబు వివరించారు.

## దళిత యువకుడు హత్యకేసులో ముందుకురాని వైఎస్ఆర్ టిడిపి దళిత ప్రజాప్రతినిధులు

పాయకరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త



ప్రభాతవార్త సంచలనం రేకెత్తించిన పిఎల్‌పురం గ్రామంలో దళితయువకుడు హత్యకేసులో దళిత ఎమ్మెల్యేగొల్ల, టిడిపి మాజీఎమ్మెల్యే వంగలపూడి అనిత హత్యచే యబడిన దళితకుటుంబానికిఅండగా నిలవకపోవడం పట్ల దళితుల్లో అసంతృప్తులు వ్యక్తం అవుతున్నాయిఓదళిత నియోజకవర్గంలో దళితయువకుడిని హత్యచేస్తే దళితులు ధైర్యం చెప్పి వాళ్ళకఅండగా ఉండి హత్య చేసినవారు ఎంతటివారైనా వదిలిపెట్టమని ధైర్యం చేప్పే విషయంలతాజా, మాజీ దళిత ఎమ్మెల్యేలు ముందుకు రాకపోవడం దళితుల్లో నిరాశ నిస్ప్రహలు వ్యక్తంఅవుతున్నాయి. దళితులకు మద్దత్తుగా దళితసంఘాలు అంతా అండగా నిలబడినప్పటికీదళిత నియోజకవర్గంలో దళిత తాజా, మాజీ ఎమ్మెల్యేలు నిలబడకపోవడం పెద్దచర్చాంశనీయాంసమైంది. దళితసంఘాలు అగ్రవర్ణాలకు చెందిన మేడిశెట్టిసూర్యనారాయణఅతని బందువులపై హత్యచేసే విషయంలో అనుమానాలు ఉన్నాయని పత్రికాముఖంగంప్రకటించిన విషయం తెలిసిందే. ఆ వార్త రాసిన వార్త దినపత్రిక విలేఖరిపైపిఎల్‌పురం గ్రామానికి చెందిన ఓవ్యక్తి దళితులు హత్యచేసారని ఆరోపణచేస్తే మీరువ్రాసేస్తారా అంటూ అలా వ్రాయడం కరెక్టు కాదు అలా వ్రాసి మమ్మల్ని అవమానపరిచారనిందితులుగా అనుమానిస్తున్న వారికి మద్దత్తుగా మాట్లాడాడు. దళితసంఘాలఇచ్చిన స్టేట్‌మెంట్ తప్పుఅని ఇందులో దళితులు ఆరోపించిన వ్యక్తులకు ఎలాంటి సంభందలేదని ఖండన ఇవ్వడం వ్రాస్తాం అని వార్తావిలేఖరి అడుగగా దళితులకు వ్యతిరేకంగా ఇవ్వడానికభయపడి తనకెందుకులే అని ఫోన్‌పెట్టేసారు. నిజాలను నిర్భయంగా వ్రాసే వార్తావిలేఖరిపెకొంతమంది టార్గెట్ చేస్తూ భయపెట్టి మానసికంగా ధైర్యం కోల్పోయేటట్లు చేసి వాస్తవాలనుబయటకు రాకుండా ప్రయత్నం చేస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసఎంక్వయిరీ దాదాపు 95శాతం ఒక కొలిక్కి వచ్చినప్పటికీ ఓమంత్రి హస్థంతో కేసు విచారణవివరాలు పోలీసులు ఆలస్యం చేసస్తున న్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

## ఈఎస్ఐసి సేవలు సౌకర్యాలు వినియోగించుకోండి

పాయకరావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త



ఉద్యోగకార్మికుల సౌకర్యార్థం ఈఎస్ఐసి సేవలు మరింత మెరుగుపరచబడినట్లు 71వ ఈఐఎస్ఐఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా పాయకరావుపేట, తుని ఉద్యోగులు అలాగే కార్మికులకు శ్రీప్రకాషనందు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సునందు డీసీబీఓ బ్రాంచిమేనేజర్ ఎస్‌రాజీవ్ తెలిపారు. ఈ అవగాహనా సదస్సునందు ఈఎస్ఐసి స్కీం వివరాలు ఉద్యోగులు కార్మికులు ఈఎస్ఐఅందచేసే నగదుసౌకర్యాలు అలాగే వైద్యసౌకర్యాలు ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించారుయాజమాన్యాలు ఆన్‌లైన్లో ఈఎస్ఐసిలో వివరాలు ఎలా పొందుపరచాలి అలాగే సిబ్బంది వివరాలఎలా నమోదుచేయాలి ఈఎస్ఐసి స్కీంనకు ఎవరు అర్హులు అనే వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట తుని ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసనాభివృద్ధిలో ఆంగ్ల ఉపాధ్యాయుల పాత్ర కీలకం

భీమునిపట్నం, మార్చి 4 ప్రభాతవార్త



స్కూలు కాంప్లెక్స్ మీటింగ్ భీమునిపట్నం, చినగదిలి మండలాల ఆంగ్ల ఉపాధ్యాయులకు భీమునిపట్నం మండలం గవర్నమెంటు హైస్కూలు నందు జరిగింది. ఈ సమావేశంలో స్కూలు కాంప్లెక్స్ చైర్‌పర్సన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని ఎం.శివరాణి అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించి పలు సూచనలు చేశారు. డైట్ అబ్జర్వర్ జి.జిఎస్. నాగేశ్వరరావు లిప్‌పై టీచింగ్ ప్రాక్టీస్, ప్రాక్టీస్ పిరిడ్‌పై తరగతి గదిలో ఉపాధ్యాయులు ఏవిధంగా బోధించాలో కూలంకుషంగా వివరించారు. ఈ సమావేశంలో 10వ తరగతి స్టూడెంట్స్‌కి ఇంగ్లీషునందు మార్కులు ఏ విధంగా సాధించాలో తగిన సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంఈఓ బాలామణి పాల్గొన్నారు. డిర్పీలు ఎన్.సోమయాజులు, ఆర్పీ డి.యజ్ఞేశ్వరరావు, జె.అల్బర్ట్, ఆర్.అప్పారావు వ్యవహరించారు. సీఆర్పీ జీ.వి. శివదయాల్ పాల్గొన్నారు.

# ఉగాది నాటికి గృహాలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి

అనకాపల్లి (అచ్యుతాపురం) మార్చి 4,ప్రభాతవార్త

జిల్లాలో చేపట్టిన పేదలందరికి ఇల్లు పథకంలో జగనన్న కాలనీలో ఉగాదినాటికి లక్ష్యంగా నిర్ణయించిన గృహాల నిర్మాణం పూర్తిచేయాలని జిల్లాకలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగాఆయన అచ్యుతాపురం మండలం మడుతూరు గ్రామం కొల్లివానిపాలెంలో పర్యటించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం మన జిల్లా గృహ నిర్మాణంలో ముందు వరసలో ఉందన్నారు.గృహ నిర్మాణ శాఖ కృషిచేస్తూ రాష్ట్రాన్ని ఎల్లప్పుడూ ప్రథమ స్థాయిలో (టాప్‌పొజిషన్)లో ఉంచాలని చెప్పారు. గృహ నిర్మాణానికి ఎటువంటి చిక్కులు ఏర్పడకుండా, నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. అవసరమైన మౌళిక వసతులువేగంగా పూర్తిచేయాలని, ఉత్సాహవంతులైన లబ్దిదారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి గృహాలు పూర్తిచేయాలన్నారు. అచ్యుతాపురం మండలంలో ఎపి ఎంఐపి వారుచేస్తున్న మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కింద సాగవుతున్న భూములనుకలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ, బిందుసేద్యాలను గురించి రైతులకుసంపూర్ణమైన అవగాహన కల్గించి పంటలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించాలన్నారు. దాని వలన కలిగే లాభాలను గురించి తెలియచేయాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి, అచ్యుతాపురం తహాశీల్దార్, ఎంపిడిఒ, హౌసింగ్ ఎఇ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అవగాహన ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మద్దతు పలకండి

అనకాపల్లి, మార్చి 4,ప్రభాతవార్త

శాసనమండలి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ అనకాపల్లి మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ తుమ్మపాల, మార్టూరు, మామిడిపాలెం, భోజన విరామ సమయంలో అనకాలప్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుమాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు ప్రచారంలో మాట్లాడుతూ నిరుద్యోగుల,భాధలు, ఉద్యోగం, పెన్షనర్ల సమ్యలు, కాంట్రాక్ట ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భాధలును చూసి కలతచెది పరిష్కరించడానికి తనదైన భాధ్యతను నిర్వర్తించాలన్న ఆశయంతో 12 సంవత్సరాలు ఇంకా సర్వీసున్నప్పటికి ప్రభుత్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని త్యాగం చేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవిరావుకు మీ సంపూర్ణ సహకారాలు, మద్దతు ఇవ్వాలని ఉపాధ్యాయులను హృదయ పూర్వకంగా కోరారు. చిరంజీవిరావును గెలిపించడం ద్వారా ప్రతి సంవత్సరం జాబ్‌క్యాలెండర్ విడుదలకు కృషి, ఉత్తరాంధ్రలో ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటు, సిపిఎస్ సమస్యపై పోరాటానికి మద్దతు, పరిశ్రమ ఉక్కు పరిరక్షనకు కృషి, కెజిబివి అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారాన్ని కృషి, ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు సకాలంలో అందేటట్లు కృషిచేస్తారని ఇటువంటి వ్యక్తిని శాసనమండలిలోగళం వినిపించే వ్యక్తిని సంపూర్ణ మద్దతు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, రాష్ట్రపెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ద కాశీవిశ్వనాధం, జిల్లా నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ, విద్యాకమిటి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగీత ప్రియుల మనసులు దోచిన సూపర్‌స్టార్ కృష్ణ సూపర్ హిట్స్

జగదాంబ, మార్చి 4,ప్రభాతవార్త

మెలోడి క్రియేటర్స్ సినీ సంగీత సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు సిహెచ్‌వి సత్యనారాయణ ఆధ్వర్యంలో 'రగిలింది విప్లవాగ్ని' శీర్షికన శనివారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సూపర్‌స్టార్ కృష్ణ నటించిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి ఆద్యంతం సంగీత ప్రియుల మనసులను దోచింది.ఈ సందర్భంగా సూపర్‌స్టార్ కృష్ణ నటించిన పలు చిత్రాల్లోని పాటలను సంస్థ గాయనీ,గాయకులు మధురంగా ఆలపించారు.ఈ సందర్భంగా స్వరార్చన సంస్థ వ్యవస్థాపకుడు,గాయకుడు దెందేటి భూపతిరావు, వెంకటరత్నం దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులు, కళాసంస్థల ప్రతినిధులు కొణతాలరాజు, చెన్నాతిరుమలరావు, మహమ్మద్‌ఖాన్,ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, షోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి,జెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేక్ కేచర్ కిరణ్ కుమార్‌కు ఘనసత్కారం



జగదాంబ, మార్చి 4,ప్రభాతవార్త

ప్రజల ప్రాణాలను కాపాడుతూ, విషసర్పాల వలన ప్రజల ప్రాణాలను కాపాడుతున్న స్నేక్ కేచర్ కిరణ్‌కుమార్‌కు శనివారం భారత్ వికాష్ పరిషత్ ఆధ్వర్యంలో శుభం ఫంక్షన్ హాల్లో ఘన సన్మానం చేసారు.సర్పజాతి సంరక్షకునిగా పేరుగాంచిన రొక్కం కిరణ్‌కుమార్ సేవలను గుర్తిస్తూ ఈ సన్మానం చేసినట్లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత్ వికాస్‌పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలే కాకుండా సర్పాలను జీవకారుణ్యాలను రక్షిస్తున్న కిరణ్‌కుమార్ సేవలను కొనియాడి అభినందించారు.తన సేవలను గుర్తించి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి జివిబి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, బివిపి జాతీయ స్థాయి ప్రతినిధి అల్లూరి దివాకర్ శర్మ, ప్రాంతీయ స్థాయి కార్యదర్శి ఎం.వి.వి.సత్యనారాయణ, బివిపి తుని శాఖ గౌరవాధ్యక్షులు ఎం.వి.సూర్యనారాయణరాజు, అధ్యక్షులువదరం శివాజీ, కార్యదర్శి జి.వేణుగోపాలస్వామి, బివిపి స్టేట్ మీడియా కన్వీనర్ వి.ఎస్ఆర్ ఆంజనేయప్రసాద్, తుని శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేలైన సేవలందించడమే తమ ముఖ్యోద్దేశ్యం

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త

వినియోగదారులకు అత్యంత మేలైన సేవలను అందించడమే తమ లక్ష్యమని ట్రాయ్ సంస్థ వ్యవస్థాపకులు,సిఇఒ ప్రదీప్ కుమార్ సబ్బవరపు తెలిపారు. ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నగరంలో వర్క్‌షాప్ నిర్వహించి, అనంతరం సంస్థ లోగో వినియోగదారులకు ఈ వర్క్‌షాప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులు తనకు నచ్చిన దుస్తులను అత్యంత నాణ్యతతో కుట్టి ఇస్తామని చెప్పారు.నేడు అనేకమంది ఆన్‌లైన్‌లోను, షాపుల్లోను షర్ట్ కొనుగోలుచేస్తున్నప్పటికి సైజుల్లో తేడాలువస్తున్నాయన్నారు. దీన్నిదృష్టిలో పెట్టుకునిపలు కొలతలనుతీసుకుని నచ్చే కొలతలకు విధంగా షర్ట్ కుట్టి ఇస్తామని తెలిపారు. డబ్లుడబ్లుడబ్లు ట్రాయ్.కామ్‌లో తమ వివరాలను నింపితే ఇంటికి వచ్చి కొలతలుతీసుకుని వారికి నచ్చేవిధంగా స్టిచ్చింగ్‌చేసి ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాయ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు వెంకట్రావు, ఆదిరెడ్డి, రాజాన చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# దివీస్‌లో జాతీయ భద్రత దినోత్సవం

భీమునిపట్నం, మార్చి 4 ప్రభాతవార్త

52వ జాతీయ భద్రత వారోత్సవాలు చిప్పాడలోని దివీస్ కర్మాగారంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.సంజయ్, రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసి తగిన విధంగా తీసుకోవలసిన జాగ్రత్తలను ముందుగానే ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. సంస్థలోని ప్రమాదాల నివారణపై సమగ్ర శిక్షణను నిరంతరం అందజేస్తూ ఉండాలన్నారు. భద్రతపై దివీస్ యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధ మానవ వనరులకు వివిధ రకాలైన ప్రమాదాల నివారణపై ఇస్తున్న శిక్షణలోని నాణ్యత ప్రమాణాలు అత్యున్నతంగా ఉన్నాయన్నారు. జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు నిర్వహించిన ర్యాలీని పీవీ రమణ, డైరెక్టర్ రాష్ట్ర పరిశ్రమల స్పందన, అగ్నిమాపక శాఖ జెండా ఊపి ప్రారంభించారు. దివీస్ కర్మాగారంలో అమలు పరుస్తున్న భద్రత పరికరాలను ఒక చోట ఏర్పాటు చేసిన ప్రదర్శనను జి.శ్రీనివాసులు, అడిషనల్ డైరెక్టర్ ఉత్తరాంధ్ర, అగ్నిమాపక శాఖ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్.సంజయ్ నూతనంగా నిర్మించిన అత్యవసర వాహనాలు, పరికరాలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.నిరంజన్‌రెడ్డి, రీజనల్ ఫైర్ ఆఫీసర్, జె.మోహన్‌రావు, జిల్లా అగ్నిమాపక అధికారి, దివి మధుసూదనరావు, దివీస్ డైరెక్టర్, ఎస్.దేవేంద్రరావు, ఎలిచ రమణ, వైస్ ప్రెసిడెంట్, వైస్ కోటేశ్వరరావు, కె.సుబ్బారావు, ఎంఎస్ఎన్ రావు, జనరల్ మేనేజర్స్, ఎం.చంద్రశేఖర్, ఎవిఎల్ ప్రసాద్ భద్రతా విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవ సంస్థల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త

సిఎస్ఐ,ఎస్ఇ, డబ్ల్యుఎంఇ కి చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్‌సిఎం దళిత క్రిస్టియన్‌రైట్స్ జాతీయ అధ్యక్షులు పి.పరస్పాదరావు డిమాండ్ చేసారు. నగరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో విలువైన భూములను ప్రభుత్వ ఉద్యోగి అయిన ఆర్ఎస్ జాన్, ఫిలోమన్ అనే ఇద్దరుకలిసి క్రైస్తవ సంస్థల ఆస్తులను అమ్మేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే చాలావరకు భూములను విక్రయించేశారని, ఇంకా మిగిలిన భూములను కూడా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. క్రిస్టియన్, మైనార్టీ భూముల పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ సుధాకర్ పాల్గొన్నారు.

# ఎటువంటి తనిఖీలకు భయపడవద్దు

## మీకు అండగా యుటిఎఫ్ ఉంటుంది - జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి

పాయకరావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త

బాధ్యతగా ఉపాధ్యాయ వృత్తిని సక్రమంగా నిర్వహిస్తున్న నేపధ్యంలో ఎటువంటి తనిఖీలకుభయపడవలసిన అవ సరం లేదని ఉపాధ్యాయులకు ఇబ్బందులను గురిచేస్తే మీ కు అండగాకుండానే ఉపాధ్యాయ సంఘాలతో అత్యధిక సభ్యత్వం గల యుటిఎఫ్ మీకు వెన్నంటి అండంటుందనియని అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి తెలిపారు. పాయకరావుపేట మెయిన్‌ప్రాథమిక పాఠశాలలో సర్వసభ్యసమావేశం జరిగింది. నూతనకార్యవర్గం ఎన్నికకుసంబంధించి ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి పాల్గొనటం జరిగింది.పై మండల సమస్యలపై చర్చించారు. అనంతరం జరిగిన పేట మండలంలోఎన్నికలలో ఎన్నుకోబడిన యుటిఎఫ్ కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షులుగా కోడిగానబోయిన రమణ, సహాధ్యక్షులు ఎంగాలుమర్ల,కట్టాశ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కట్లావోరాజు, కోశాధికారి వైట్టశ్రీనివాసరావు, జిల్లాకార్యదర్శులు కట్లశ్రీనివాసరావు, కెఎస్‌ఆర్‌కె రాజు, ఎల్‌సాయిసరోజ, జెపిఎన్‌వి రాజేష్, కార్యదర్శులు వీపీ కుమార్, ఆర్ఫ్‌సాయిరాణి, విశాఖరాజులు, కెశ్రీనివాసులుమండల కార్యదర్శులు జెడినిరమణ, ఎన్‌శ్రీనివాసరావు, వైవంద్రశేఖర్, ఎన్‌వెంటివేలుజిజెఎస్ ప్రసూనాంభ, ఎకోటేశ్వర్, ఎంటవర్ధ, ఎంనాగరాజు, జిపిఎస్‌శ్రీనివాసరావు, సిహెచ్‌శివాజీరావులు, ఆడిట్ కన్వీనర్‌గాకొరకాపురెడ్డి, విజిలెన్స్‌కమిటీసభ్యులు డి.శ్రీదేవి, ఎన్‌రోశారాణి అకడమిక్‌సెల్ కెవిజయకుమార్, కల్చరల్‌విభాగం అల్కుట్టరావు, కెవిబిరామారావు, ప్రచారవిభాగం కన్వీనర్ డివజాక్ వీరంతా ప్రమాణ స్వీకారంచేశారు.

# ఇంటర్మీడియేట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## -జిల్లా కలెక్టర్ రవి పట్టణ్‌శెట్టి -ఫ్లయింగ్ స్క్వాడ్‌ల నియామకం

అనకాపల్లి, మార్చి 4,ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లాకలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి అధికారులను ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్‌చాంబర్లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 34 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 13,281 (10732 రెగ్యులర్, ప్లస్ 2,549 వోకేషనల్) ద్వితీయ సంవత్సరం వారు, 16,236 (13974 రెగ్యులర్ ప్లస్ 2262 ఒకేషనల్) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుఅవుతున్నారని తెలిపారు. పరీక్షలు ప్రతిరోజుఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్షా కేంద్రాలను రెవెన్యూ, పోలీస్, లెక్చరర్‌లతో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్‌స్క్వాడ్‌లునాలుగు బృందాలుగా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. 5 సిట్టింగ్ స్క్వాడ్‌లుకూడా తనిఖీలో పాల్గొంటాయన్నారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చూడాలన్నారు. 4 ఫ్లయింగ్ స్క్వాడ్లనురెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వేస్తున్నట్టు తెలిపారు. అన్ని పరీక్ష కేద్రాలలో సిసిటివిలు అమర్చాలని,మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని పోలీస్ బందోబస్తు ఏర్పాట్లనుపటిష్టంగా చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద తాగునీటిసరఫరా ఉండాలని, వైద్యశాఖవారు ప్రధమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ వారు నిరంతరవిద్యుత్ సరఫరాఉండేలా చూడాలన్నారు. ఆర్టీసివారు పరీక్షా సమయాలలో అభ్యర్థులకు ఇబ్బందులుకలగకుండా ప్రతి గ్రామం నుండి ప్రత్యేక బస్సులనునడపాలనిసూచించారు. రోలుగుం, వేములపూడి, కోటవురట్ల, కెడిపేట, నక్కపల్లి, కె.కోటపాడుమండలాల్లో పరీక్షకేంద్రాలకు అందుబాటులో ప్రత్యేకంగా బస్సులువేయాలని సూచించారు. బస్సులులేక స్టూడెంట్స్ ఇబ్బందులు పడకూడదని పలుజాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఉమారాని, జిల్లా ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌సుజాత, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటి మెంబర్ బి.రాధ, జోనల్‌కమిషనర్, విద్యుత్ శాఖ ఎస్ఇ, డిప్యూటీ డిఇఒలు, ఆర్టీసి డిఎం తదితరులు పాల్గొన్నారు.

# సాంసంగ్ గ్యాలక్సీ బుక్ 3 సిరీస్ విడుదల

విశాఖపట్నం, మార్చి 4 ప్రభాతవార్త

సాంసంగ్ కొత్త పిసి లైన్‌అప్ గ్యాలక్సి బుక్క్ 3ప్రో 360, గ్యాలకి స్ బుక్ 360 ఫిబ్రవరి 24 నుంచి విక్రమంలోకి వచ్చాయి. అంతరాయంలేని బహుళ పరికరాల కనెక్టివిటీ, వారి ఉత్పాదకత సృజనని ఒక స్థాయి పైకి తీసుకెళ్ళడానికి ప్రీమియం హార్డ్‌వేర్ కావల్సిన వారికి గ్యాలెక్స్ 3 సిరీస్ రూపొందించబడింది ఈ అంతా కొత్తదైనా గ్యాలెక్స్ బుక్స్3 సీరిస్ రూపొందించబడింది. ఈ అంతా కొత్తదైన గ్యాలెక్స్ బుక్క్ 3 సిరీస్ రూపొందించబడింది. ఈ అంతా కొత్తదైన సామ్‌సంగ్.కమ్,అమోజాన్.ఇన్ ఎంచుకోబడ్డ రిటైల్ ఔట్‌లెట్స్ లో అందుబాటులో ఉంది. స్మార్ట్‌ఫోన్స్ ట్యాబ్‌లెట్స్ ఆంతటా భంగపాట్లు లేకుండా బహుళ స్క్రీన్ మధ్యన మారవచ్చు బహుథ నియంత్రణ ఫీచర్‌తో యుజర్స్ పిసి గ్యాలెక్స్ ట్యాబ్, స్మార్ట్‌ఫోన్‌ని బుక్కస్ సిరీస్ కీబోర్డు, మృదువైన డ్రాగ్ అండ్ డ్రాప్ లేదా కాపీ పేస్ట్ ఫంక్షనాలిటీకి నియంత్రణ సామర్థ్యం ఇస్తుంది బడ్స్ 2ని రూ.1999 ప్రత్యేక ధర వద్ద పొందవచ్చు అదనంగా అందరు వినియోగదారల రూ.8వేల వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా రూ.6వేలు విలువగల ట్రేడ్ ఇన్ బోనస్ 8వేల సాంమ్‌సంగ్ ఫైనాన్స్ క్యాష్ బ్యాక్ పొందవచ్చు.

# త్రైమాసికంలో రిటైల్ అమ్మకాలతో బలమైన ప్రదర్శన చేసిన ప్లాటినం

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

అక్టోబర్ డిసెంబర్ త్రైమాసికంలో భారతీయ వినియోగదారులలో ప్లాటినం తన బలమైన డిమాండ్ను కొనసాగించింది. దీని ఫలితంగా 2022 క్యూ 4లో రిటైల్ అమ్మకాలు 22శాతం వరకు పెరిగాయి పెళ్ళిళ్ల సీజన్, పండుగల సీజన్ ఇంటర్నేషనల్‌కు చెందిన వ్యూహాత్మక భాగస్వాములు ప్లాటినం ఆభరణాల డిమాండ్లో, అమ్మకాలలో బలమైన వృద్ధిని కొనసాగించారు. వినియోగదారుల షాపింగ్ సామర్థ్యంలో పెరుగుదల, విస్తరణ ఇ-కామర్స్ పట్ల పెరుగుతున్న ప్రజాదరణ కారణంగా ప్లాటినం ఆభరణాలు తదుపరి విక్రమాల కోసం కస్టమర్ ప్రాధాన్యత పెరిగింది. గుజరాత్లో డిసెంబర్లో కూడా డిమాండ్ డైరెక్టర్ వైశాలి బెనర్జీ, భారతీయ కస్టమర్లలో ప్లాటినం ఆభరణాలు అనేవి మువతతో పాటు ముఖ్యంగా ఎంతో వివేకం కలిగిన వినియోగదారులలో విలక్షణమైన స్థానాన్ని పొందింది. సమాకాలీన డిజైన్ ద్వారా ఏర్పడుతుంది. చాలా మంది కస్టమర్లు ప్లాటినం యొక్క అరుదైన స్వచ్ఛతను ఎంచుకున్నారు. పిజిఐ మా రిటైల్ పర్టానర్ల స్థిరమైన ప్రయత్నాలు కారణంగా ప్లాటినం మెటల్ పట్ల విశ్వాసాన్ని పెంపొందించడంలో పాత్ర పోషించింది. 2023లో పీజిఐ వ్యూహాత్మక విధానం కార్యక్రమాలు భాగస్వాముల ఉనికిని మరింత పెంచడానికి విస్తరించడానికి మేము కృషి చేస్తాము.

# ఐదు పంచాయతీలో విద్యుత్ సమస్యకు నివారణ చర్యలు

## అమీనాబాద్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు, స్తంభాలు ఏర్పాటు



రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల ఐదు పంచాయతీలో విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్ దృష్టికి సమస్యలు తేవడంపై విద్యుత్ అధికారులు ఆసమస్యలను ఇరువురు ప్రజాప్రతినిధులు చెప్పడంతో స్పందించారు. మారేడుబాక, వంచంగి, చికిలింత, వాతంగి, అమీనాబాద్ పంచాయతీల్లో గల మారేడుబాక, రత్నాలపేట, మంగంపాడు, వంచంగి, జి.కొత్తపల్లి, కరుదేవపాలెం, చికిలింత, దుర్గానగర్, కొమరాపురం గ్రామాల్లో 33 విద్యుత్ స్థంబాలకు సమస్య ఉన్నచోట గుర్తించి ఏర్పాటు చేసామని రాజవొమ్మంగి జూనియర్ ఇంజనీర్ సురేష్‌కుమార్ తెలిపారు. శనివారం అమీనాబాద్ పంచాయతీ అమీనాబాద్ కాలనీ గ్రామంలో రెండు విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు, 8 విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేసారని సర్పంచ్ కించు వెంకటలక్ష్మి తెలిపారు. చాలా కాలంగా ఈవిద్యుత్ సమస్య ఉందని, నేటికి పరిష్కారం అయ్యిందని సర్పంచ్ వెంకటలక్ష్మి అన్నారు. వాతంగిలో కూడా ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటు చేస్తామని సురేష్ కుమార్ అన్నారు. తమ సిబ్బంది ఎల్.ఐ వెంకట్రావు, సచివాలయాల గ్రేడ్ .2 లైన్‌మెన్లు బీరబోయిన వరప్రసాద్, కన్నపురాజుదొరలు విద్యుత్ స్థంబాలు ఏర్పాటులో కృషి చేసారని సురేష్‌కుమార్ అన్నారు.

# పాఠశాలలకు ఉపాధ్యాయుల గైర్హాజర్‌పై రభస

## సర్వసభ్య సమావేశంలో అధికారులతో ప్రజాప్రతినిధుల వాగ్వాదం

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త

మండలంలోని పలుప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విధులకు డుమ్మాకొ డుతున్నాసరే సంభంధి తవిద్యాశాఖాధికారులు స్పందించడంలేదంటూ మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో కొంతమంది ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేసారు. మండలంలోని యు.చీడిపాలెం మర్రిపాకలు ప్రాథమిక పాఠశాల ఏడాదికాలంగా తెరుచుకోవడం లేదంటూ యు.చీడిపాలెం ఎంపిటిసి మాధవరావు తెలిపారు. ఈ విషయమై తాను అధికారులకు, మండలస్థాయి ప్రజాప్రతినిధులకు ఎన్నిమార్లుచెప్పినా ఫళితంలేకపోయిందని, ఈ విషయమై తాను జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. అలాగే చింతవానిపాలెంపాఠశాల ఉపాధ్యాయుడు కూడా సక్రమంగా రావడంలేదంటూ కొయ్యూరు ఎంపిటిసి మల్లిఖార్జునరావు తెలిపారు. మండలంలోని మారుమూలగ్రామాల్లోగల పాఠశాలల పరిస్తితి ఎలా ఉన్నా, నర్సీపట్నానికి అతిచేరువలో ఉన్నటువంటి ధర్మవరం తదితర పాఠశాలలు సక్రమంగా తెరుచుకోవడంలేదంటూ డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు తెలుపుతూ, ఎంఇఒ బోడంనాయుడును నిలదీసారు. మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులుగల పాఠశాలల్లోని ఉపాధ్యాయులు వంతులుగా గైర్హాజరవుతూ, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని, ఈ విషయమై గతంలో ఎన్నిసార్లు చెప్పినా అధికారులు చర్యలు చేపట్టడంలేదని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తంచేసారు. ఈ విషయమై ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు స్పందిస్తూ, సమాజంలో గురువులకు ఉన్న గౌరవం మరొకవృత్తికి లేదని, అటువంటి వృత్తికి మచ్చతీసుకురావద్దని, రూ.వేలకువేలు జీతాలు తీసుకుంటూ విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

పీఎం పాలెం, మార్చి 4 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో దొండపర్తి, ముస్లిం తాటిచెట్లపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోవ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పర్యవేక్షణ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాక్సిన్ వేయించుకొనుటకు వచ్చిన పిల్లల తల్లిదండ్రులతో వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతను తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకోవాల్సి ఉన్నటువంటి పిల్లల జాబితా గురించి, ఆరోగ్య సిబ్బందికి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిమిత్తం సెషన్ ప్లానింగ్, శిశువుల జాబితా తయారు చేసుకోవాలని వ్యాక్సిన్ పొటెన్సీ పోకుండా వ్యాక్సిన్ కారియర్‌లో ఐస్ ప్యాక్‌లు సరిగా సిద్ధం చేసుకోవాలని, ప్రతీ బుధ, శని వారాలు క్రమం తప్పకుండా నూటికి నూరుశాతం శిశువులందరికీ వ్యాక్సినేషన్ జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. తదుపరి ముస్లిం తాటిచెట్లపాలెంలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి ఐసిడిఎస్ సిబ్బందికి మధ్యాహ్న భోజన పథకంలో గల పోషకాహారం గురించి వారికి పలు సూచనలు చేసి పిల్లల అందరి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు శశిభూషణ్, నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేటీ బచావో-బేటీ పఢావో కార్యక్రమం

పీఎం పాలెం, మార్చి 4 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు ఆదేశానుసారం బేటీ బచావో-బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా మార్చి1 నుంచి 8వ తేదీ వరకు పీసీ అండ్ పీఎన్‌డిటి యాక్ట్ పైవివిధ రకాలైనటువంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 4వ రోజు జిల్లా అధికారులు, జిల్లా వ్యాధి నిరోధక శాఖాధికారి డా.ఎస్.జీవనరాణి, జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్ర బాబు, జిల్లా రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం సమన్వయ కర్త డా.స మిత వారి వారి టీంలతో మహారాణిపేట పరిధిలో గల స్కానింగ్ కేంద్రాలనందు, డా.బి.ఉమాపతి, బి.నాగేశ్వరరావు, డెమో, రాంనగర్‌లో గల అపోలో ఆసుపత్రి నందు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పలు సూచనలు చేయడం జరిగింది. స్కానింగ్ కేంద్రాలన్ని కూడా నమోదు చేసుకోవాలని ఎవరూ కూడా లింగ నిర్ధారణ చేయరాదని ప్రజలకు అవగాహన కలగజేశారు. ఈ కార్యక్రమం నందు జిల్లా వ్యాధి నిరోధక శాఖాధికారి డా.ఎస్.జీవనరాణి, జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్ర బాబు, జిల్లా రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం సమన్వయ కర్త డా.సమత, డా.బి.ఉమావతి, బి.నాగేశ్వరరావు, డెమో, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిని గెలిపించాలని మాజీ మంత్రి గంటా వెల్లడి

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించండి అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. శనివారం అనకాపల్లి పట్టణం స్థానిక బైపాస్ రోడ్డు గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సమీక్ష సమావేశంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మేధావులు ఉద్యోగ సంఘ నేతలు అందరూ బాగా ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి వ్యక్తి సామాన్యుడు అధ్యాపకుడు, వేపాడు చిరంజీవిరావును బ్యాలెట్‌లో రెండు ఎదురుగా 1 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేస్తూ అనకాపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో తీసుకుంటున్న జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి మాజీ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ దర్శన్ పథకంలో భాగంగా అరుకు లంబసింగిలకు రూ. 75 కోట్ల మంజూరు

5వపేజీ తరువాయి

పాలనలో దేశం అభివృద్ధి ప్రధాన దూసుకుపోతోంది మౌలిక వసతుల కల్పన నుంచి సుస్థిరాభివృద్ధికి అవసరమైన రెన్యూవబుల్ ఎనర్జీ వరకూ అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇక్కడ మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గత ఆరేళ్లలో మాధవ్ కేంద్ర సమన్వయంతో సేవలు అందించారన్నారు. ఆయన్ను మళ్లీ ఎన్నుకుని ఈ అభివృద్ధి నిరాటంకంగా కొనసాగేలా చూడాలి అని పిలుపు నిచ్చారు. విశాఖ పెట్టుబడుల సదస్సు విజయవంతం కావడం సంతోషదాయకం, కేంద్రం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు పారి శ్రామికవేత్తలకు ఉత్తేజాన్నిస్తున్నాయి.

# గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్

5వపేజీ తరువాయి

48 దేశాలకు చెందిన సుమారు వందమంది వివిద అంశాలపై చర్చించారని ఆయన చెప్పారు. మరో 40 దేశాల్లో చెందిన 6వందలమంది ప్రతినిధులు వర్చువల్‌గా సదస్సులో మా ఆలోచనలను తెలియజేశారని అని చెప్పారు. ప్రస్తుతం జరిగిన ఒప్పందాలు 90 శాతం వరకు గ్రౌండ అయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వ ంలో పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమల శాఖ డైరెక్టర్ తదితరులతో ఒక కమిటీ వేశారని వారానికి ఒకసారి ఈ కమిటీ సమావేశమై ఎంఒయూలు ఏ మేరకు అమలు జరుగుతున్నాయో పర్యవేక్షించాలని చెప్పినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ల్యాండ్ బ్యాంక్‌కు పరిశ్రమలకు సిద్ధంగా ఉంచామని, ఇంకా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వర్వలోనే ప్రకటించనున్న నూతన పారిశ్రామిక విధానం కూడా పారిశ్రామికవేత్తలకు మరింత సౌకర్యంగా ఉండొచ్చు అని ఆయన చెప్పారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించండంటూ ఇంటింటి ప్రచారం



గాజువాక, మార్చి 4, ప్రభాతవార్త

ఈనెల 13న జరిగే ఉత్తఆరంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిని గెలిపించడంటూ విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం 63వ వార్డులో ఇంటింటికి వెళ్లి శనివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి విద్యావంతుల వైపు పోరాడగలరా అనేది చూసుకొని మొదటి ప్రాధాన్యత ఓటును చిరంజీవికి వేయాలని కోరారు.పట్టభద్రులంతా ఆలోచించి ఓటు వేయాలని చెప్పారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలేషియా నుంచి గంగవరంకి కోరి ధనంత్ మృతదేహం



గాజువాక, మార్చి 4, ప్రభాతవార్త

గంగవరంకి చెందిన ధనంత్ ఏడాది క్రితం మలేషియాలోని శిబు ప్రాంతంలో గల షిప్‌లో సీమెన్‌గా పనిచేయడానికి వెళ్లాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రమాదవశాత్తు షిప్‌లో గ్యాస్ లీక్ అయి చనిపోయారు. పోస్టుమార్టం అనంతరం శనివారం తన కుటుంభ సభ్యులు తండ్రి కోరి కొండయ్య, తల్లి లక్ష్మీ, తమ్ముడు భార్గవ్‌లకు మృతదేహాన్ని విమానాశ్రయం నుండి ఇంటికి అంబులేన్సు ద్వారా కేంద్ర పెద్దలు జీవీఎల్ నరసింహారావు సూచనలతో అందజేశారు. ఆయన కేంద్ర మంత్రితో మలేషియా హైకమిషనర్‌తో ఫోన్లో మాట్లాడి తన కుమారుడు మృతదేహాన్ని త్వరగా రావడానికి సహాయం చేసారని అన్నారు. మృతదేహానికి గాజువాక బీజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు పేర్ల అప్పారావు నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెంటయ్య, నూకాలు, జగన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సీఎంను కలిసిన ఆడారి ఆనంద్, పీవీ సురేష్



గాజువాక, మార్చి 4, ప్రభాతవార్త

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్ 2023కి విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పశ్చిమినియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి సంభందించిన విషయాలు చర్చించారు.

# భెల్ త్రిఫ్ట్ సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

గాజువాక, మార్చి 4, ప్రభాతవార్త

ఇటీవల భెల్ త్రిఫ్ట్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు శనివారం ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. మాజీ కార్యవర్గ సభ్యులు నూతన కార్యవర్గ కార్యదర్శి మండా వెంకటరరాజుకి సొసైటీ మినిట్స్ బుక్ అందజేశారు. సొసైటీ అధ్యక్షులు కొరపోలు రామునాయుడు సభాధ్యక్షత వహించారు. భెల్ యూనిట్‌లో ఉన్న ఎంప్లాయిస్ సొసైటీలకు ధీటుగా ఈ సొసైటీని అభివృద్ధి చేస్తామని మిగతా యూనిట్ సొసైటీల యాజమాన్యం సహాయ సహకారాలును తీసుకొని సభ్యులు రుణపరిమితిని పెంపు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉరుకూటి బాబూరావు, వారాడ ఆనంద్‌రావు, ఎస్.సాహూ, ఎ.వెంకటేశ్వరరావు, పీవీఎస్ రాజు, కొల్లి దేముడు, కె.ధర్మారావు, జీటీపీ ప్రకాశ్, వి.గోవిందరావు, సొసైటీ మేనేజర్ గవర వెంకటరమణారావు, సొసైటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మర్రిపాలెం బ్రాంచ్ - 10491
డి.నెం. 38-40-18, మెయిన్ రోడ్డు, 104 ఏరియా మర్రిపాలెం, విశాఖపట్నం-530018,
ఫోన్: 0891-2546804. ఇ-మెయిల్ ఐడి: ubin0814261@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
**(1). శ్రీమతి పిన్నమనేని వెంకట నాగ ప్రభావతి**, డి.నెం 8-3-13/4(3), ఫ్లాట్ నెం. 104, గ్రౌండ్ ఫ్లోర్, వేణు వైభవం అపార్ట్‌మెంట్స్, ప్యాలెస్ లే-అవుట్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. **(2) శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు**, డి.నెం 8-3-13/4(3), ఫ్లాట్ నెం. 104, గ్రౌండ్ ఫ్లోర్, వేణు వైభవం అపార్ట్‌మెంట్స్, ప్యాలెస్ లే-అవుట్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017. **(3) శ్రీ పిన్నమనేని శివ గంగా ధీరజ్**, డి.నెం 8-3-13/4(3), ఫ్లాట్ నెం. 104, గ్రౌండ్ ఫ్లోర్, వేణు వైభవం అపార్ట్‌మెంట్స్, ప్యాలెస్ లే-అవుట్, పెదవాల్తేరు, విశాఖపట్నం-530017.
డియర్ సర్ / మేడమ్
**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా మర్రిపాలెం బ్రాంచ్ నందలి **శ్రీమతి పిన్నమనేని వెంకట నాగ ప్రభావతి మరియు శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు** అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది **28.10.2022**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.10.2022 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 31,10,878.87 (అక్షరాల ముప్పై ఒక్క లక్షల పది వేల ఎనిమిది వందల డబ్బై ఎనిమిది రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోన్ | రూ. 7.10 లక్షలు | రూ. 7,30,373.58 |
| మార్టుగేజ్ లోన్ | రూ. 3.00 లక్షలు | రూ. 75,200.76 |
| ఎడ్యుకేషనల్ లోన్ | రూ. 18.60 లక్షలు | రూ. 23,05,304.53 |
| మొత్తం | రూ. 28.70 లక్షలు | రూ. 31,10,878.87 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 31,10,878.87 (అక్షరాల ముప్పై ఒక్క లక్షల పది వేల ఎనిమిది వందల డబ్బై ఎనిమిది రూపాయలు మరియు ఎనభై ఏడు పైసలు)** మరియు తేది. 23.09.2022 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**(విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 3235/1998 ప్రకారం శ్రీమతి పిన్నమనేని వెంకట నాగ ప్రభావతి పేరున గల ఆస్తి).** విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం. 14, వార్డు నెం. 21, డి.టి.పి. నెం. 23/71, ఎస్.సి. నెం. 113799/1305, టి.ఎస్. నెం. 116A, టి.పి.నెం. 58/65, అసెస్‌మెంట్ నెం. 32800/37, డి.నెం. జిఎఫ్-104, ప్లాట్ నెం. 25 లోని మొత్తం 795 చ॥గ॥ లేదా 664.723 చ॥మీ॥ లలో అవిభాజ్యపు 36 చ॥గ॥ స్థలంతో వేణు వైభవం అపార్ట్‌మెంట్స్, గ్రౌండ్ ఫ్లోర్, నిర్మాణపు ప్లింత్ ఏరియా 910 చ॥అ॥ కలిగిన **ఫ్లాట్ నెం. 104** అన్ని సౌకర్యాలు, ప్రహారీ గోడలు మరియు ఈజ్‌మెంటరీలతో. స్థలానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 29, దక్షిణం: ప్లాట్ నెం. 23, పశ్చిమం: 30 చ॥అ॥ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 26. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 101, దక్షిణం: ఫ్లాట్ నెం. 103, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: ఓపెన్ స్పేస్.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
**2]** సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
**3]** సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 10.11.2022, స్థలం: విశాఖపట్నం** — **సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## సీతంలో ఫైర్ అండ్ సేఫ్టీ కార్యశాల




మాధవధార, మార్చి 4 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అగ్నిమాపక భద్రత వారోత్సవాలలో భాగంగా ఫైర్ అండ్ సేఫ్టీ కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ప్రాముఖ్యతను సన్ రైజ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ ఇంజనీర్స్ డైరెక్టర్, శిక్షకుడు జి.భాస్కర్ రావు విద్యార్థులకు తెలియజేస్తూ దేశ విదేశాలలో సేఫ్టీ ఇంజనీర్స్ కోర్స్ చేసిన ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. అనంతరం విద్యార్థుల చేత అనేక రకాల ఏబీసీ, బీసీ, ఏబీ, పౌడర్ తరహా అగ్నిమాపక పరికరాల గూర్చి అనుభవ పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కోర్స్ పైన అవగాహన పెంచుకుంటూ విద్యతో పాటుగా ఇటువంటి సాంకేతిక నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ డా.డి.వి. రామమూర్తి, ఎలక్ట్రికల్ విభాగాధిపతి వై.సంతోష్, ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలి

### కించురు పంచాయితీలో వైసిపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం

పాడేరు, మార్చి4,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాలు మేరకు పాడేరు మండలం కించురు పంచాయితీలో గ్రాడ్యుయేట్స్‌లను కలసి వైఎస్సార్‌సీపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతు తెలిపి మొదటి ప్రాధన్యత ఓటు(1)ను వేసిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, మండల కన్వీనర్ పలాసి కోటిబాబు, యువజన అధ్యక్షులు కొట్టగుల్లి కొండాజీ, సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ నాగేష్, కొట్టగుల్లి నాగేంద్ర, సచివాలయ కన్వీనర్ బాలరాజు పాల్గొన్నారు.

## పివిఎన్ మాధవ్ బీజేపీ ఎంఎల్‌సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, మార్చి4,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు మండలంలో అత్యధిక మెజారిటీతో పివిఎన్ మాధవ్‌ని గెలిపించాలని రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు. శనివారం పాడేరు నియోజకవర్గంలో పాడేరు మండల కేంద్రంలో పలు పాఠశాలలు, గ్రామాల్లో 153,154 బూతు, మండల ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, సల్లా రామకృష్ణా, పాంగి రవిచంద్ర ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం భాగంగా కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ ఎంతో కృషి చేస్తారన్నారు. గిరిజన ప్రాంతాల్లో విజయనగరం నుండి రాజమండ్రి వరకు ఎన్‌హెచ్ 516 హైవే రోడ్ 370కి.మీ దూరం రూ.1575 కోట్లుతో నిర్మాణం, 350 కోట్లతో మెడికల్ కళాశాల, గిరిజన ప్రాంతాల్లో 17 ఏకలవ్య పాఠశాలలు మంజారుకు ఆయన కృషి చేశార న్నారు. ఎంఎల్‌సి ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్‌ను గెలిపించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహద పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, ఎస్సీ మోర్చా కోన్ సీమా జోనల్ ఇన్‌చార్జ్ పెనుమాక రవి కుమార్, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్, మినుములు గోపాల్ పాత్రుడు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణా, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజ సత్యనారాయణమ్మ, మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, మండల యువ మోర్చా అధ్యక్షులు పాంగి సురేష్, శివ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బి.కొండబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వేలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించండి : జిల్లా కలెక్టర్

పాడేరు,మార్చి4,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరుగుతున్న జగనన్న భూహక్కు, భూరక్షా పథకంలో భాగంగా రీ సర్వేలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రీసర్వే నోడల్ ఆఫీసర్స్, తహశీల్దార్ల తో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటిని అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలను విస్తృతంగా చర్చించి దిశా నిర్దేశం చేశారు. సమస్యలకు సరైన మార్గాలను చూపుతూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చెయ్యాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రీసర్వేలో అమలు అవుతున్న చట్టబద్ధమైన నోటీసులను తగిన విధంగా భద్రపరచాలని ఆదేశించారు. ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో రీసర్వే రికార్డ్ భద్రపరుచాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుకు అవసరమైన బీరువాలను ఏర్పాటు చేయాలని తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్ రీసర్వే వేగవంతం చేయుటకు తగిన సూచనలు అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి.అంబేద్కర్, పాడేరు డివిజన్ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, ఏడి సర్వే వై.మోహనరావుతో పాటు సర్వే శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శాసన మండలి ఎన్నికల ఏజెంట్లను నియమించండి

### ఎన్నికల నిబంధనలు పాటించి ప్రశాంత ఎన్నికలకు సహకరించండి : జెసి శివ శ్రీనివాసు

పాడేరు,మార్చి4,ప్రభాతవార్త



ఈ నెల 13న జరగున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నియమ నిబంధనలు పాటించి ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జెసి శివశ్రీనివాసు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జేసీ తెలిపారు. జిల్లాలో 11525 మంది ఓటర్లు ఉన్నారని అందులో 7861 మంది పురుషులు, 3661 స్త్రీ ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. పోలింగ్ ఏజెంట్లను నియమించి శిక్షణ ఇవ్వాలని జేసీ సూచించారు. ఇప్పటికే జిల్లా పరిధిలో శాసనమండలి ఎన్నికలు జరగున్న 11 మండలాలలో ఓటరు స్లిప్‌ల పంపిణీ చేయడం జరుగుతోందని, 65 శాతం స్లిప్పులు పంపిణీ జరిగిందని జెసి శివ శ్రీనివాసు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్, వైసీపీ నుంచి ఎస్.రామశాస్త్రి, టీడీపీ నుంచి జి.శివకుమార్ బి.జ్యోతికిరణ్, సీపీఐ నుంచి కె.రాధాకృష్ణ, బిజెపి నుంచి కె.ఉమా మహేశ్వరరావు, కె.రాఘవేంద్రరావు, ఎ.ఓ.గోపాలకృష్ణ, ఎం.మహేష్, పి.మత్యకొండబాబు పాల్గొన్నారు.

## తాంగులగుడలో వైభవోపేతంగా రాధకృష్ణ ఉత్సవాలు

### వివి జయ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

అరకులోయ మార్చి 3 ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని తాంగుల గుడ గ్రామంలో గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో రాధాకృష్ణ మహోత్సవం వైభవోపేతంగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. మహోత్సవం సందర్భంగా గ్రామ ఆధ్వర్యంలో సాంస్కృతిక, కళ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో గిరిజన మహిళ సంఘం నాయకులు వివి జయ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలు ఇంటికే పరిమితమై అనేక సాధక బాధలు, బాధ్యతలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పెరిగిన ధరలు వలన మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కాగా మహిళలు ఉపశమనం కొరకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలు నాటి నుండి ఉన్న గిరిజన ఆచార, సాంప్రదాయాలను గుర్తు చేస్తాయన్నారు. మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గుడి కమిటి పెద్దలు టి.హరి, గ్రామ పెద్దలు, రెండు గ్రామ మహిళా కమిటి నాయకులు నిర్మల, కౌసల్య, మోనిమ, రాధ, భవాని, అరుణ పాల్గొన్నారు.

## అనంత స్వామి భక్తులను భరతనాట్యంతో మెప్పించిన మొకర గీత సాయి ప్రసూన

పద్మనాభం, మార్చి 4 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభ మండలంలో వెలిసియున్న శ్రీ అనంత పద్మనాభస్వామి కళ్యాణోత్సవంలో తన భరతనాట్యంతో మద్ది గ్రామానికి చెందిన మొకర గీత సాయి ప్రసూన భక్తులను ఆహ్లాద పరిచయం చిన్ననాటి నుండి భరతనాట్యంలో శిక్షణ పొంది అనేక సంస్కృతి కార్యక్రమాలలో తన భరతనాట్య విన్యాసాలను ప్రదర్శించేది. ఈ ప్రదర్శనకు ముగ్గురిని దేవస్థానం ఈవో నాగార్జున బాబు పద్మనాభ ఎంపీపీ కే సంతోషం కుమారి మొకర గీతా సాయి ప్రసూనను శాలువ కప్పి అనంతపద్మనాభ స్వామి మేమొంటోన్సిని సత్కరించారు. అనంత పద్మనాభ స్వామి దేవస్థానం ఉండాలని స్వామివారిని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కే.లక్ష్మణ టి.పద్దు టి.నరసింహనాయుడు కేరి నాయుడు మద్ది గ్రామ సర్పంచ్ బి.సత్యనారాయణ విలాస్ ఖాన్ పారెం సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

### ఎస్‌టి కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు, ఎంపి మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



చింతపల్లి మార్చి 4 ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎస్టీ కమీషన్ చైర్మెన్ కుంభా రవిబాబు అన్నారు. శనివారం స్థానిక గిరిజన ఉద్యోగ భవనంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన గిరిజన ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా 20సం.లు అనంతరం ఎస్టీ కమీషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, గతంలో రాష్ట్రంలో ఎస్టీ కమీషన్ కావాలని ఎన్నో ప్రజాసంఘాలు ఎంతో మంది ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలకు తెలియజేశారన్నారు. ప్రభుత్వం గిరిజనులకు పలు చట్టాలు తీసుకువస్తున్నా అవి అమలు కావడంలేదన్నారు. కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్న పర్యవేక్షణ లోపం తదితర అంశాలు దృష్టిలో ఉంచుకుని, సీఎం జగన్ రాష్ట్రంలోనున్న 37 లక్షల మంది గిరిజనుల కొరకు ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేశారన్నారు. మన్యంలో గంజాయి సాగు, రవాణ చేస్తున్న యువత సుమారు 1800 మంది విశాఖపట్నం, రాజమండ్రి జైళ్లలో మగ్గుతున్నారన్నారు. వీరిలో అధిక శాతం ఇంటర్ డిగ్రీ చదివిన యువతేనన్నారు. ఈ విషయమై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేతో కలసి సీఎం దృష్టిలో తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైకాపా తరుపున పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతరాజు సుధాకర్కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీ మాధవి మాటాడుతూ సీఎం జగన్ గిరిజనుల పక్షపాతని, ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. స్థానిక ఉపాధ్యాయులు తమ సమస్యలను వెళ్లబుచ్చుకున్నారు. సీపీఎస్ రద్దు, ముఖ హాజరును సడలించాలని, నిరుద్యోగ గిరియువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఎంపీ గొడ్డేటి మాధవి, జీసీసీ చైర్మెన్ శోభా స్వాతిరాణి, ఎంపీపీ అనూషా దేవి, జడ్పీటీసీ సభ్యులు బాలయ్య, వెంకటలక్ష్మి, సర్పంచి పుష్పలత, వైద్యులు నర్సింగరావు పాల్గొన్నారు.

## పి.కొత్తూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన టిడిపి నాయకులు

### ఓటర్ పరిశీలన చేసి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలుపుకు సహాకరించాలన్న రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం పీ.కొత్తూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగు తుందని దానిని వైసీపీ నాయకులు దేశంలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. అలాంటి పాలనకు అడ్డుకట్ట వేయాలంటే ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటిపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి కార్యకర్తలు ప్రజలకు అవగాహన నిర్వహించి గెలుపుకు సన్నదం పిలుపు నిచ్చారు. చింతపల్లి తెలుగుదేశం పార్టీ టిడిపి ఇన్‌చార్జ్ ఎస్.శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు భూషణం, సోమేశ్, మండల క్లస్టర్ ఇన్‌చార్జిలు బూత్ కన్వీనర్లు సేవా మిత్రులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కో-ఆప్షన్ మెంబర్

### అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడిని ఆసుపత్రికి పంపించడంలో చొరవ

గూడెంకొత్తవీధి మార్చి 4 ప్రభాతవార్త





గూడెంకొత్తవీధి మండలం గుండాలపనస గ్రామంలో కొర్ర శివ(6) అనే బాలుడు ఆడుకుంటూ పడిపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురై చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా విషయం తెలుసుకున్న జీకేవీధి మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించి ఏఎన్ఎంతో ఆ గ్రామానికి చేరుకుని అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి చికిత్స పొందుతున్నట్లు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా మరో మారు అవకాశం సంతోషకరం

### ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ వసుపరి ప్రసాద్



గూడెంకొత్తవీధి మార్చి 4 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి కో-ఆపరేటివ్ బ్యాంక్ (పిఎసిఎస్) చైర్మన్‌గా తనకు మరో మారు పదవి బాధ్యతలు అప్పగించినందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షురాలు పాడేరు శాసనసభ్యురాలు కొట్టాగుల్లి భాగ్యలక్ష్మికి పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఈ పదవిని మరింత బాగా నిర్వర్తించటానికి కృషి చేస్తానని చైర్మన్ వసుపరి ప్రసాద్ మీడియాతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారాధ్యంలో ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయని అలాగే పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మారుమూల గ్రామాలలో సైతం పర్యటించి వారికి కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి పార్టీ బలపరిచిన సీతం సుధాకర్‌కు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఎంపీ సహాయ సహకారాలతో కో-ఆపరేటివ్ బ్యాంక్ సేవలు మెరుగుపరచడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచనలకు అనుగుణంగా పనిచేయటం జరుగుతుందని ప్రసాద్ అన్నారు.

## ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదు : యోగా గురువు ఉపేంద్రసాయి గురూజీ

నర్సీపట్నం మార్చి 4 ప్రభాతవార్త



ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవితాన్ని ప్రారంభిద్దాం రావాలని ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదని యోగా గురువు ఉపేంద్ర సాయి గురూజీ పేర్కొన్నారు. నర్సీపట్నం నలంద స్కూల్లో గత నెల రోజులుగా రెండు బ్యాచులు వారిగా శిక్షణ తరగతులు శ్రీఋషి యోగ ధ్యాన శిక్షణా తరగతులు పూర్తయ్యాయి. యోగా గురువు ఉపేంద్ర సాయి గురూజీ శిక్షణ పొందిన వారికి ఉచితంగా యోగా పుస్తకాలు అందజేశారు. ఈ పుస్తకాలను నర్సీపట్నం ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ యక్కల రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రతి ఒక్కరిలో అవయవాల పనితీరు దెబ్బతిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నత వాతావరణంలో సంపూర్ణ ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరికి ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగమన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఏ యోగా కోర్సులో లేనన్ని ప్రత్యేకతలతో అందరికి ఆరోగ్యం, ఆనందం, మానసిక ప్రశాంతత అందించాలనే సంకల్పంతో ఏడాది మార్చి 5న ఆదివారం నర్సీపట్నం నలంద ఇంగ్లీషు మీడియం స్కూల్ ఉచిత పరిచయ కార్యక్రమంకు హాజరై ఈ నెల 6వ నుండి ప్రారంభమయ్యే యోగ శిక్షణ తరగతులు కొరకు పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించాలని ఎంపిపి ప్రచారం



నర్సీపట్నం మార్చి 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మండల వైసిపి అధ్యక్షులు సుర్ల సత్యనారాయణలు శనివారం ప్రచారం నిర్వహించారు. నర్సీపట్నం మండలం యరకన్నపాలెం గ్రామంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని కోరారు.

## నేత్రపర్వంగా ఎదురుసన్నాహోత్సవం

### తరలివచ్చిన భక్తులు -పటిష్టమైన భద్రత -కళ్యాణతంతును భక్తులు వివరించిన డా.వేదాల

నక్కపల్లి, మార్చి 4 ప్రభాతవార్త



ఉపమాక వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో భాగంగా కీలకమైన ఘట్టం ఎదురు సన్నాహ మహోత్సవం శుక్రవారం రాత్రి 11గం.కు కన్నుల వైభవంగా జరిగింది. ఆలయ సంప్రదాయాల ప్రకారం వరుడిగా బంగారు ఆభరణాలతో అలంకార భూషితుడైన స్వామివారు ఇత్తడి గరుడవాహనంపై పెద్దవీధిలో ఊరేగుతూ రాగా, ఇత్తడి శేషతల్పంపై ఉభయదేవేరులు సిగ్గులొలుకుతూ చిన్నవీధిలో ఊరేగారు. ఈ రెండు వాహ నాలపై వున్న స్వామివారు, అమ్మవారిని ఉపమాక సింహాద్రాచార్యులు ఇంటి వద్ద ఎదురెదురుగా వుం చారు. ఆ సమయంలో భక్తులు తిరువీధుల వెంబడ గోవింద నామస్మరణతో ముందుకు సాగుతూ ముం దుకు నడిచారు. ఈ సందర్భంగా అమ్మవారు, స్వామివార్ల పెండ్లి చూపులు, వారి గుణగణాలు, వారి కుటుంబ నేపథ్యం, తదితర అంశాలను ప్రముఖ వేదపండితురాలు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయురాలు డా.గాయత్రీదేవి అద్భుతంగా వర్ణించారు. సంస్కృత శ్లోకాలతో పాటు, అందరికీ అర్థమయ్యేరీతిలో ఎదురు సన్నాహమహోత్సవం విశిష్టత గురించి ఆమె వివరించారు. మధ్యలో ఆమె చెప్పిన ఛలోక్తులు, సందర్భానుసారం చెప్పిన వివాహ వేడుక ముచ్చట్లు భక్తులను ఎంతగానో మురిపించాయి. ఇందుకు సంబంధించి ఉపమాక సింహాద్రాచార్యుల కుటుంబీకులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో భక్తులు ఎదురు సన్నాహ మహోత్సవంలో పాల్గొన్నారు. జరుగుతున్న కార్యక్రమం అంతటిని ఎంతో శ్రద్ధగా విని గోవిందా... గోవింద.. అంటూ నామస్మరణ చేశారు. ఇందులో ఆలయ అర్చకులు, పోలీస్ అధికారులు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మమ్మల్ని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలి

### ఎంఈఓకు మధ్యాహ్నం భోజనం కార్మికుల వినతిపత్రం



నర్సీపట్నం మార్చి 4 ప్రభాతవార్త

తమను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, తదితర డిమాండ్లతో నర్సీపట్నం మండల మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారిణి సాయి శైలజకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘ జిల్లా అధ్యక్షురాలు కె.ప్రసన్న మాట్లాడుతూ, మధ్యాహ్నం భోజన కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, సంవత్సరంలో 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ.20లకు పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, వంటచేసేటప్పుడు అగ్ని ప్రమా దానికి గురైనటువంటి వారికి నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో వంట చేస్తుండగా అగ్నిప్రమాదానికి గురై హాస్పిటల్లో చికిత్స పొందుగూ మృతి చెందిన కార్మికురాలు మలిపెద్ది రమాదేవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. మల్లి పెద్ది మల్లిపెద్ది రమాదేవి కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారని, ప్రభుత్వం వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, బడ్జెట్‌ను పెంచి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని (సిఐటియు) ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలనే మంచి లక్ష్యాలతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందన్నారు. అయితే మంచి లక్ష్యాలతోను ప్రారంభించినటువంటి ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యాలకి విరుద్ధంగా ఈ పథకాన్ని నీరుగారుస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల 54 ప్రభుత్వ పాఠశాలలో 38.44 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. ఈ పథకంలో 88 వేల మంది వంట కార్మికులు పనిచేస్తున్నారని, గత 20సం.లుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుంది తప్ప సామాజిక భద్రత పెన్షన్లు ఇవ్వలేదన్నారు. వంట పనిలో అగ్ని ప్రమా దాలకు గురయ్యే అవకాశాలు వున్నా ఎలాంటి వైద్య బీమా సౌకర్యం కల్పించలేదని, కొన్ని పాఠశాలల్లో ప్రథమ చికిత్స కిట్టు కూడా ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన పథకం అమలుకు పాఠశాలలో వంటషెడ్లు, వంట పాత్రలు, మంచినీరు, గ్యాస్ సరఫరా వంటి మౌళిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## జగనన్న ఇళ్లను తనిఖీ చేసిన అధికారులు

ఎస్.రాయవరం, మార్చి 4 ప్రభాతవార్త



మండలంలోని తిమ్మాపురం, కోనవానిపాలెం గ్రామాల్లో గల జగనన్న లేఅవుట్లను జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ డిఆర్డీఏ పీడీ లక్ష్మిపతి తనిఖీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న గృహ యజమానులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న పక్కా ఇళ్ళు పథకంలో భాగంగా మంజూరు అయిన ప్రతీ ఒక్క లబ్దిదారుడు ఉగాది లోగా ప్రతీ ఒక్కరు ఇల్లు నిర్మించే దిశగా పనులు మొదలు పెట్టాలని లేని పక్షంలో వారికి కేటాయించిన స్థలాలను అర్హత కలిగి ఇల్లు లేనివారికి కేటాయిస్తామని, ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టని వారికి నోటీసులు జారీ చేయమని హౌసింగ్ ఇంజనీర్లకు తెలిపారు. ఈయన వెంట ఎంపిడివో రామచంద్ర మూర్తి, ఎమ్మార్వో శ్యామ్ కుమార్, యుఆర్‌డి సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఈఏఈ, హౌసింగ్ ఇంజనీర్, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజుకి మద్దతుగా ధర్మశ్రీ విస్తృత ప్రచారం



చోడవరం మార్చి 4 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ధర్మశ్రీ శనివారం చోడవరంలో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మద్దతుగా విస్తృత ప్రచారం చేపట్టారు. చోడవరంలో పాఠశాలలో కళాశాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వివిధ గ్రామాల్లో కూడా ప్రచార నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రధానిత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా చోడవరం బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులను, అధ్యాపకులను, పట్టపద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఆవశ్యకతను వివరించారు. తొలి ప్రాధాన్యత ఓటు సుధాకర్‌కు వేసి గెలిపించాలని, ఉత్తరాంధ్ర నుంచి ముఖ్యమంత్రికి బహుమతిగా అందజేసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి చేయూత అందించాలని కోరారు. అలాగే చోడవరం అన్నవరం ప్రాంతాల్లో కూడా ఇంటింటికి తిరిగి పట్టబద్రులను కలిసి ఎమ్మెల్సీగా సీతంరాజుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ కమిటీ చైర్మన్ పరామర్శించిన డిప్యూటీ సీఎం

మాడుగుల మార్చి 4 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం దండి సురవరం గ్రామానికి చెందిన స్కూల్ కమిటీ చైర్మన్ భూషల రామకిష్ణ గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైజాగ్ కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన్ను శనివారం డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు కో-ఆపరేటివ్ అధ్యక్షులు నందరపు రమణబాబు ఉన్నారు.

## కేజేపురం మోదమ్మ ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

మాడుగుల మార్చి 4 ప్రభాతవార్త

మాడుగుల మండలం కస్పా జగన్నాధపురం గ్రామ ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి దేవాలయంలో శనివారం ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ నిమిత్తం దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో ఈ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినదనీ కమిటీ ప్రతినిధులు తెలిపారు. గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, కమిటీ ప్రతినిధులు ఆడారి కన్నారావు అడారి సన్యాసి నాయుడు, రాపేట్ గోవిందు, ఆలయ అర్చకుడు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

చోడవరం మార్చి 4 ప్రభాతవార్త

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని చోడవరం నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఫారెస్ట్ సెటిల్మెంట్స్) డి.ప్రమీలా గాంధీ అన్నారు. చోడవరం తహశీల్దారు కార్యాలయంలో శనివారం ఎన్నికల రికార్డ్స్ తనిఖీ చేయడానికి వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఓటర్ కార్డు గుర్తింపునకు ఆధార్ అనుసంధానంలో నియోజకవర్గంలో చోడవరం లోనే చాలా తక్కువ నమోదు చేశారు అని తెలిపారు. మండలాల వారీగా చూస్తే ఇప్పటి వరకు రోలుగుంట మండలంలో 41 శాతం, రావికమతం 55 శాతం, బుచ్చయ్యపేట 51 శాతం, చోడవరం 35 శాతం నమోదు అయిందన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో భూముల రెవెన్యూ రీ సర్వే జరుగుతుండడం తో సిబ్బంది కొరత వుందన్నారు. ముందుగా చనిపోయిన వారు, దూర ప్రాంతాల్లో స్థిర పడ్డవారు, పెళ్లి అయి వెళ్లిపోయిన వారు, డబుల్ ఎంట్రీలను గుర్తిస్తామని చెప్పారు. బూత్ లెవెల్ అధికారులు తమ ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు ప్రతీ ఒక్కరూ విడి, విడిగా తమ ఆధార్ కార్డు లేదా పాన్, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ అకౌంట్ తదితరమైన వాటితో తమ స్థానికతను నిరూపించుకుని, ఓటర్ కార్డుకు అనుసంధానం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ రిజిస్టర్‌లో సంతకం చేయాలని సూచించారు. అలాగే మండలాల వారీగా ప్రస్తుతం ఓటర్ల సంఖ్య ఇలా వుంది. రోలుగుంట పురుష ఓటర్లు 18,232, మహిళలు- 19,734, రావికమతం మండలంలో పురుషులు-27283, మహిళలు- 28915, బుచ్చయ్య పేట మండలంలో - పురుషులు - 25049, మహిళలు- 26,127, చోడవరం మండలంలో పురుషులు - 34473, మహిళలు - 35879 వున్నట్లు తెలిపారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ప్రతీ ఒక్కరూ భాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఆర్.ఓ. వెంట స్థానిక తహశీల్దార్ ఎల్.తిరుమల బాబు తదితరులు వున్నారు.

## ఘనంగా వీర బ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం

మాడుగుల మార్చి 4 ప్రభాతవార్త



మాడుగుల జగ్గన్న చావడి దరి నూకలమ్మ కాలనీలో వేంచేసి యున్న శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ఎనిమిదవ వార్షి కోత్సవ కళ్యాణ ఉత్సవాలు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో 108 జంటలచే స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. అనేక మంది గ్రామస్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.



**ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైకాపా అభ్యర్థిగా పోటీలో ఉన్న సీతం రాజు సుధాకర్ విజయం కోసం ఏర్పాటుచేసిన మండల స్థాయి ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు పరిశీలకులు డైరెక్టర్ వీసం రామకృష్ణ అనంతరం నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాజీ ఎమ్మెల్సీ, డివి సూర్యనారాయణ రాజులను కలసిన సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పిటిసి కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వీసం నానాజీ, అయినంపూడి మణిరాజులు ఉన్న దృశ్యం. (నక్కపల్లి,ప్రభాతవార్త)**

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 05 మార్చి 2023

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు : కలెక్టర్



**శృంగవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూర్యకుమారి తెలిపారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఎస్ కోట లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలు వద్ద తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్ తదితర వసతులను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ కేంద్రాలు వద్ద ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ఓటుహక్కు ఉన్న పట్టభద్రులకు పక్కాగా ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈమేరకు మండలంలో 2,535మంది పట్టభద్రులు ఓటును నమోదు చేసుకున్నారని తహశీల్దార్ శ్రీనువాసరావు కలెక్టర్ కు తెలిపారు. ఈకార్యక్రమం అనంతరం పాఠశాలలో 9,10 తరగతులను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆమె సూచించారు.

మండలంలో తిమిడి గ్రామంలో జరుగుతున్న భూరీసర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ సూర్యకుమారి పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలు సర్వే చేశారో ఆమె ఆరాతీశారు. సర్వే చేసే సమయంలో రైతులందరూ పొలాలు వద్ద ఉండాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వే నిర్వహించాలని ఆమె సర్వే అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటి నారాయణమ్మ, సీఎస్‌డీటీ వి.వి.మూర్తి, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పి.కీర్తన, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రులు ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి : సంధ్యారాణి

**– ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు – గుషిణి, అలుగోలు గ్రామాల్లో చురుగ్గా ప్రచారం**



**సాలూరు, మార్చి 4 ప్రభాతవార్త :**
టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి ఒక్క వాటర్ మొదటి ప్రాధాన్యతగా ఆయనకే ఓటు వేయాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి. సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం ఆమె ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పట్టణంలో ఉన్న పాఠశాలలు కాలేజీలకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లా డుతు తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల రాజా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మి మరోసారి మోస పోవద్దని రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు గుర్తించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్ దేవ్, కౌన్సిలర్లు బందాపు సీతమ్మ, హర్ష, మాజీ కౌన్సిలర్లు అల్లు అప్పయ్యమ్మ, శోభారాణి, బందపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడు నోట జగనన్న మాటే : మంత్రి రోజా



**శృంగవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఈరోజు ప్రతీ పేదవాడు నోట జగనన్న మాటే వినిపిస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా తెలిపారు. శనివారం మంత్రి రోజా అరుకు ప్రాంతాల్లో గుమ్మకోటలో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని తిరిగి విశాఖ వెళుతూ మండలంలో బొడ్డవర గ్రామంలో గణేష్ కళ్యాణమండపంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ గడచిన మూడున్నరేళ్లలో సీఎం జగన్ రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేశారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే సీఎం జగన్ చరిత్ర సృష్టించారని, వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి సీఎం జగన్ ప్రజలు వద్దకే పాలన అందిస్తున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో మునిగి పోయిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమంలో ఎంత తేడాఉందో ప్రజలు గమనించాలని తెలిపారు. ఈరోజు ఏప్రాంతలో చూసినా మళ్లి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అలాగే ప్రస్తుతం విశాఖలో జరుగుతున్న సమ్మిట్ లో ప్రపంచంలో 48దేశాలు నుంచి వ్యాపార వేత్తలు పాల్గొన్నారని రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే ఒక్క వైసీపీ పార్టీ తోనే సాధ్యమన్నారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయానికొస్తే వైసీపీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పట్టభద్రుల ఓటర్లు సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అరుకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ, ఎమ్మెల్సీ వి.కళ్యాణి, ఎంపిపి నీలవేణి, వైసీపీ నాయకులు శెట్టి గంగాధర్, గంగులు పలువురు నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీని గెలిపించండి.. వైసీపీకు బుద్ధి చెప్పండి

**– టీడీపీ యువనేత గొంప క్రిష్ణ**



**శృంగవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త :**
టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలోకి దిగుతున్న విద్యావంతుడు, మేధావులైన టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైసీపీపార్టీకు గట్టిగా బుద్ధి చెప్పాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. శనివారం మండలంలోని మూల బొడ్డవర, ముషిడిపల్లి పంచాయతీలలో యువనేత గొంపక్రిష్ణ నేరుగా పట్టభద్రుల ఓటర్లును కలిసి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈసందర్భంగా గొంపక్రిష్ణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పనికిమాలిన పథకాలును ప్రవేశ పెట్టి రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలేశారని, నిరుద్యోగంతో యువత భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని, టీడీపీపార్టీ తోనే అభివృద్ధి, సంక్షేమం, ముఖ్యంగా యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన తెలిపారు. ఇక రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీపార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అందువలన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించి వైసీపీపార్టీకి ముందస్తుగా హెచ్చరించాలని తెలిపారు. ఈమేరకు పట్టభద్రుల ఓటర్లకు ఆయన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విశాఖ పార్లమెంటు టీడీపీపార్టీ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్, బొడ్డవర పంచాయతీ మాజీ సర్పంచ్ ఇందుకూరి దేవరాయలు, టీడీపీ నాయకులు మేడపురెడ్డి శ్రీను, నాయుడు, శ్రీనురాజు, రాము, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతాం : డిఆర్ఎం



**బొబ్బిలి, మార్చి 4 ప్రభాతవార్త :**
బొబ్బిలి రైల్వేస్టేషన్ అత్యంత ఆధునీకరణగా తీర్చిదిద్దుతామని రైల్వే డివిజనల్ మేనేజర్ అనూప్‌కుమార్ శతపతి వెల్లడించారు. శనివారం అమృత్ భారత్ పథకం సక్రమంగా అమలు తీరును పరిశీలించడానికి విచ్చేసిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రైల్వే ఆస్తుల వివరాలు అన్ని సంక్రమంగా ఉన్నాయా లేవా ఏమైనా ఆక్రమణలు జరిగాయా అని అధికార్లును అడిగి తెలుసుకొన్నానని అన్నారు. బొబ్బిలిలో రైల్వే స్టేషన్ భవనం నిర్మాణం జరుగుతుందన్నారు. అత్యంత సుందరంగా అన్ని వసతులుతో నిర్మాణం జరుగుతుందని దీనిని పరిశీలించానని అన్నారు. దీని నిర్మాణం అంతా పక్కాప్రణాళికా బద్దంగా జరుగుతుందన్నారు. రిజర్వేషన్‌కౌంటర్ సమయం పెంచాలన్న ప్రశ్నలకు అది తొందరలో పరిశీలిస్తామన్నారు. సాలూర్ రైల్ బస్సు కోసం విద్యార్దులు ప్రజా సంఘాలు, బహుజన సమాజవాది పార్టీ అద్యక్షుడు సోరు సాంబయ్య అడిగిన ప్రశ్నకు రైల్ బస్సురూట్ అంతా కప్పిబడిపోయింది దానివలన రైల్వేకు నష్టమే వస్తుందికాని ప్రయోజనం లేదని అన్నారు. దానిపై కూడా పూర్తిస్థాయి అద్యాయనం చేయించి పునఃపరిశీలించాడానికి చర్యలు తీసుకొంటామని అన్నారు. రైల్వేకాలినడక వంతన నిర్మాణాలు స్టేషన్ మద్యలో ఉండాలి అది 12 అడుగులు వచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. బొబ్బిలి– శ్రీకాకుళం కొత్త రైల్వేలైన్ ప్రతిపాధనులు ఇంకాఏమి జరుగ లేదని అన్నారు. పరిశుభ్రతపై ప్రతీ స్టేషన్ ప్రత్యేక చర్యలుతీసుకొవడం తప్పని సరిఅన్నారు. రైల్వే ఆస్తులు భద్రత సంబందిస్టేషన్ మాష్టర్‌కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం ఎడిఆర్ఎం సుధీర్‌కుమార్ గుస్తా, సీనియర్ ఇఎంఒ సునీల్‌కుర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్ధిని గెలిపించాలి

**వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు సూరిబాబు**



**నెల్లిమర్ల, మార్చి 4 ప్రభాతవార్త :**
ఈ నెల 13వ తేదీన జరుగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఒకటో ప్రాధాన్యం ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు సూచించారు. వైసిపి అభ్యర్థి సుధాకర్‌కు మద్దతుగా మండలంలోని సతివాడలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పట్టభద్రులను కలుసుకుని వారికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజక వర్గ పరిశీలకుడు సూరిబాబు మాట్లాడుతూ వైసిపి అభ్యర్దులను ఎంఎల్‌సిలుగా గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఒక లక్షా 60 వేల మంది వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ నియామకాలకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబుతో పాటు ఎంపీపీ అంబల్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే నెల్లిమర్లలో జరిగిన ప్రచార కార్యక్రమంలో సూరిబాబుతో పాటు ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, రాష్ట్ర రోడ్లు భవనాల కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, పార్టీ నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ కారుకొండ వెంకటకృష్ణారావు, సచివాలయాల కన్వీనర్ మజ్జి గణేష్, బూర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతోనే న్యాయం



**బొండపల్లి, మార్చి 4 ప్రభాతవార్త :**
చట్టాలపై అవగాహనతోనే మహిళలకు న్యాయం జరుగుతుందని గజపతి నగరం మున్సిఫ్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ బి.కనకలక్ష్మి అన్నారు. శనివారం మండలపరిషత్ కార్యాలయం సమావేశంలో ఎంపిడిఒ ఎ.వేదవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ సమాజంలో చట్టాలపై అవగాహన పెరగాలన్నారు. గ్రామంలో చాలా మంది కుటుంబాలు గోడవతో ఇబ్బందులు పడుతున్నారని వారికి న్యాయసహయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మూడు ప్రత్యేకాధికారి, ఎంఇఒ భవానీనాయుడు, ఎ.ఎస్.ఐ శ్రీనివాసరావు, ఆర్ఐ కరుణ్, ఏపిఎం సులోచనదేవి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఖాదర్ బాబా గంధ మహోత్సవాలు





**విజయనగరం, మార్చి04 (ప్రభాత వార్త) :**
విజయనగరం బాబామెట్టలో గల సూఫీ చక్రవర్తి హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ ఔలియా(ర.అ.) బాబా వారి 64వ మహా సూఫీ గంధ మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవాల్లో దేశ విదేశాల నుంచి వేలాది మంది భక్తులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని బాబా వారి దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ, విశాఖ, విజయనగరం జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని నాగపూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త (ముతవల్లి) హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి తనయులు విజయనగరం ఖాదర్ దర్గా దర్బార్ ధర్మకర్త డాక్టర్ ఎండి ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి నేతృత్వం వహించగా చీమల పాడు అతావుల్లా బాబా దర్గా, దర్బార్ పీఠాధిపతి సజ్జాదా నషీన్ పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ, గులాం ముహమ్మద్ జాఫర్ సిద్దిక్ పర్యవేక్షించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల కోసం ఉచిత భోజన, వసతి, తాగునీరు, మరుగుదిడ్లు వంటి ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా సూఫీ సంప్రదాయం ప్రకారం ఆధ్యాత్మిక చక్రవర్తి సర్కార్ షహేన్షా హజరత్ ఖాదర్ వలీ బాబా వారి సుగంధ మహోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా టుటౌన్ సీఐ లక్ష్మణరావు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉత్సవాల్లో ఆఖరి రోజైన శనివారం ఉదయం ఖురాన్ షరీఫ్ పఠనం, దర్గాలో ఖాదర్ బాబాకు చాదర్ సమర్పణ జరిగాయి. భక్తులకు తబరుక్ ప్రసాదాలను అందచేశారు. సలామ్ ఖుల్ షరీఫ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీమలపాడు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా దర్గా, దర్బార్ పీఠాధిపతి సజ్జాదా నషీన్, పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ వారు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. నాగపూర్ వారి ఖవ్వాలీ షరీఫ్ ఆకట్టుకుంది. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల కోసం మూడు రోజుల పాటు నిర్విరామంగా భారీ లంగర్ ఖానాలో అన్నదాన క్రతువును ఘనంగా నిర్వహించారు. ఖాదర్ బాబా దర్గా, దర్బార్‌లో ముజాఫర్ల ప్రార్థనలు నడుమ భక్తులు సుగంధ, పూలు, చాదర్లు సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. బాబా ఆశీస్సులతో ఉత్సవాలు ఘనంగా జరిగి, ఘనంగా ముగిశాయని ధర్మకర్త ఖలీల్ బాబు తెలిపారు.

## విజయనగరం ప్రజల ఆదరాభిమానాలకు ముగ్ధురాలినయ్యా..!

**– సినీ నటి తమన్నా భాటియా**



**విజయనగరం కలెక్టరేట్, మార్చి 4 ప్రభాతవార్త :**
విజయనగరం ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరాభిమానాలు చూసి ముగ్ధురాలినయ్యాయని ప్రముఖ సినీనటి తమన్నా భాటియా అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్16వ షోరూంను శనివారం విజయనగరంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయనగరం ప్రజలు, ప్రేక్షకులకు అభివాదం చేస్తూ కాసేపు అలరించారు. అనంతరం మాట్లాడుతూ ఎప్పుడూ తెరపై కనిపించే తాను ఈ విధంగా ప్రేక్షకులతో నేరుగా కలుసుకునే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. విజయనగరం ప్రజలు తనపై చూపించిన ప్రేమ, అభిమానాలను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. రైల్వే స్టేషన్ ఎదురుగా నూతనంగా నిర్మించిన ఫోర్ట్‌సిటీ సెంట్రల్‌మాల్‌లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సరికొత్త డిజైన్‌లతో విజయనగరం పరిసర ప్రాంత ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన బంగారు, వజ్రాభరణాలను అందుబాటులో ఉంచనున్నట్లు మలబార్ రిటైల్ హెడ్ సిరాజ్, స్టోర్ హెడ్ తహసిల్ అహ్మద్‌లు పేర్కొన్నారు.

## రక్తదానం వెయ్యండి.. తోటి ప్రాణాలు కాపాడండి..



**– సుబ్బలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ కనకాల**

**కొత్తవలస మార్చి 4 ప్రభాతవార్త :**
రక్తదానం చెయ్యండి తోటి ప్రాణాలు కాపాడండి అని సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కనకాల శివ అన్నారు, మండలంలో ఈ నెల 6న సోమవారం ఉదయం 9 గంటల నుండి కొత్తవలస మండల కేంద్రంలో వైజాగ్ రోడ్లో ఉన్న శ్రీనివాస కళ్యాణం మండపంలో సుబ్బలక్ష్మి చార్టీబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడు తుందని తెలిపారు. రక్తం మనిషి నుండి మరో మనిషికి ఇవ్వాలి తప్పా వేరే అవకాశం లేదుకనుక వేసవి కాలం కూ డా వచ్చేసింది, విశాఖ విజయనగరం జిల్లాలో రక్త నిధి కేంద్రాల్లో నిల్వలు లేక రోగులు చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. రక్త దానం చెయ్యండి .తోటి వారి ప్రాణాలు కాపాడండి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ, రక్తదానం చెయ్యవచ్చునియన్నారు, అందువలన యువకులు ఆరోగ్యవంతులు ముందుకు రావాలన్నారు, తమ ట్రస్టు ద్వారా అందరి సహకారంతో వందల యూనిట్లు రక్తం సేకరించి ప్రజలకు దానం ఇవ్వాడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయవలసిందిగా కోరుచున్నామని తెలిపారు.

## గుర్లలో జోరందుకున్న వైసీపీ ప్రచార పర్వం



**గుర్ల, మార్చి 4 ప్రభాతవార్త :**
మార్చి 13న జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల కదనరంగంలో పోరాటానికి సర్వ శక్తులూ గుర్ల మండల నేతలు దారపోస్తున్నారు. ఈ నేపథ్యంలో జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు చింతలపేట, కలవచర్ల, కోట గండ్రేడు, ఆనందపురం గ్రామంలో ఆయా గ్రామ పెద్దలతో కలిసి పర్యటించి పట్టభద్రులు కలిసి ఓట్లను అభ్యర్థించారు. వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి విజయాన్ని అందించాలని కోరారు. కొండగండ్రెడు గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కెంగువ మధు సూదన రావు, సర్పంచ్ గోవింద, తెట్టంగి గ్రామ మాజీ సర్పంచ్ జమ్ము స్వామి నాయుడులు పాల్గొని పట్టభద్రులు కలిసి ఓట్లను అభ్యర్థించారు. రాగోలు తాటిపూడి గ్రామాలలో ఆయా గ్రామ పెద్దలు గిడిజాల రామ కృష్ణ, కలిసెట్టి అప్పల రాజు, చందక బంగారు నాయుడు పాల్గొని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన విద్యార్థులను అభినందనల వెల్లువ



**గరివిడి, మార్చి 4 ప్రభాతవార్త :**
రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌లో స్వర్ణ, రజిత పతకాలు సాధించిన వెదుళ్ళ వలస ఉన్నత పాఠశాలకు చెందిన ఐదు గురు విద్యార్థులకు, పిడి హెచ్‌ఎం లకు గ్రామ సర్పంచ్ మండల ఉపాధ్యక్షుడు శనివారం సత్కరించి వారి సేవల్ని కొనియాడారు. పాఠశాలకు చెందిన పడాల ఝాన్సీ(సాఫ్ట్ బాల్‌లో స్వర్ణపతకం) గంటా మణికంఠ (సాఫ్ట్‌బాల్‌లో రజిత పతకం), మడపాన దుర్గాప్రసాద్ (సాఫ్ట్‌బాల్‌లో స్వర్ణపతకం), కె.కిరణ్‌కుమార్ (బేస్‌బాల్‌లో స్వర్ణపతకం), నిమిడి మోహనలక్ష్మి (బేస్‌బాల్ బంగారు పతకం)లు అండర్ –14, అండర్ 17 విభాగాల్లో రాష్ట్రస్థాయి ఆటల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి పాఠశాల కీర్తిని, ఆ గ్రామ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప జేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందించి హెచ్.ఎం సి.హెచ్.వెంకటరావు, పి.డి ఎస్.సూర్య నారాయణలకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. గ్రామ సర్పంచ్ జి.తమ్మి నాయుడు, మండల ఉపాధ్యక్షులు –2 గుడివాడ శ్రీరాములునాయుడు, గ్రామ పెద్దలు ఉపాధ్యా యుల సేవల్ని, విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. విద్యలో కూడా వెదుళ్ళవలస అగ్రగామిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కాగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సి.హెచ్.ధనుంజయచారి తన శెలవులను విద్యార్థుల అదనపు తరగతుల బోధనకు కేటాయించడం పట్ల ఆచారిని సత్కరించి అభినందించారు.

## ఇందిరమ్మ కాలనీలో గుడిసెలు కూల్చడంపై ధర్నా



**బొబ్బిలి, మార్చి 4 ప్రభాతవార్త :**
బొబ్బిలి ఇందిర్మకాలనీలో ఇటీవల హెచ్‌టీ లైన్ క్రింద వేసు కొన్న గుడిసెలను మున్సిపాలటీవారు తొలగించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసారు. ఈ కార్యక్రమంలో గెస్ట్‌హౌస్‌కాలనీలో కొంతమంది అధికారపార్టీ నాయకుల అండతో ఇల్లు నిర్మాణాలు చేపట్టినా వారికి ఏమన కుండా పేదవారు గుసెలు వేసుకొంటే తొలగించడంపై ప్రజా సంఘాలు అగ్రహం వ్యక్తం చేసాయి. సోమవారం లోగా ఈసమస్యపరిస్కరించకుండా ఉంటే కార్యచరణ ఉదృతం చేస్తామని సిపిఐ కార్యదర్శి ఒమ్మిరమణ, కోటఅప్పన్న తీవ్రస్థాయి ఉంటుందన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**పాచిపెంట, మార్చి 4 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ, అభ్యర్థి డాక్టర్ వి చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో తమ ఓట్లు వేసి గెలిపించాలని పాచిపెంట మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఎన్నింటి ప్రసాద్‌బాబు పట్టభద్రులను కోరారు. మండల కేంద్రమైన పాచిపెంటలో గల వివిధ కార్యాలయంలో పనిచేస్తున్న పట్టభద్రుల ఉద్యోగులను కలిసి తమ అమూల్యమైన ఓటు ముద్రను మొదట ప్రాధాన్యతను కల్పించి అత్యధిక మెజార్టీతో డాక్టర్ చిరంజీవిరావును గెలిపించాలని పట్టభద్రులను కోరారు. విద్యావంతులైన పట్టభద్రుల ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ దేశం పార్టీ జడ్పీ వైస్ చైర్మన్ పి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పి ఉమా, కర్రివలస మాజీ సర్పంచ్ తిరుపతిరావు, మిర్తివలస సర్పంచ్ ప్రతినిధి పోలినాయుడు, విశ్వనాధపురం దేశం పార్టీ నాయకులు జి.సత్యంనాయుడు, పాచిపెంట దేశం పార్టీ సీనియర్ నాయకులు దండిమోహనరావు, దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తకం మా నేస్తం పేరుతో పుస్తకాలు పంపిణీ



**కురుపాం, మార్చి 4 ప్రభాతవార్త :**
విద్యార్థులు ఈ పుస్తకాలు చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలని ప్రముఖ కవి గంటేడ గౌరినాయుడు అన్నారు. శనివారం కురుపాం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు పుస్తకం మా నేస్తం పేరుతో కురుపాం పాఠశాల గ్రంథాలయానికి ఎన్ఆర్ఐవిఏ పుస్తక మిత్ర, విజ్ఞాన ప్రచురణ వారు 36000 విలువగల పుస్తకాలు అందజేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా గంటేడ గౌరునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పుస్తకం యొక్క అవసరం వివరించారు. ప్రధానో పాధ్యాయులు రామ గోవింద మాట్లాడుతూ "పుస్తకం మా జీవన నేస్తం" అనే కార్యక్రమం పాఠశాల లో నిర్వహిస్తూ పలు పుస్తకాలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఇంత విలువైన పుస్తకాలు అందజేసిన పుస్తక మిత్ర బృందానికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సీతారాములను దర్శించుకున్న
## కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సూరిబాబు



**నెల్లిమర్ల, మార్చి 4 ప్రభాతవార్త :** రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్, వైసిపి నెల్లిమర్ల నియోజక వర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సీతారాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబుతో పాటు ఎంపీపీ అంబళ్ల సుధారాణి,దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ,జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలి



**కొత్తవలస మార్చి 4 ప్రభాతవార్త :** టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని యస్ కోట నియోజక వర్గం యువ నాయకుడు గొంప క్రిష్ణ అన్నారు. మండలంలో రాజపాత్రునిగ్రామం, సెంట్ జార్జి పాఠశాలలో, శనివారం రాష్ట్ర తెలుగుదేశం యువనేత గొంప క్రిష్ణ అధ్యక్ష తన టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయం కోసం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. లెంక శ్రీను (విశాఖ టీడీపీ యువత ఉపాధ్యక్షులు) నివాసంలో పట్టభద్రులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు, ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి కలసి, అలాగే ఆ పట్టభద్రులకు టీడీపి ఎమ్మెల్సీ అభ్యర్థి కరపత్రమును ఇచ్చితమ అమూల్యమైన ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెదేపా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. మేధావుల తరపున చట్టసభలో చదువుకున్న ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన అనుభవం ఉన్న చిరంజీవి రావు వాణి వినిపించే అవకాశం ఇ వ్వాలని కోరారు,ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల పార్టీ అధక్ష్యలు గొరపల్లి రాము,విశాఖ పార్లమెంట్ టీడీపీ యువత ఉపాధ్యక్షలు లెంక శ్రీను,కాకర పైడయ్య, ఎం.శ్రీను (ఎస్‌సి సెల్ పార్లమెంట్ కార్యదర్శి), లెంక సత్యరాజు, సతీష్, నాయకుల పాల్గొన్నారు.

## సఖి, సాహెలీ గ్రూప్స్ పై కన్వెర్జెన్స్ సమావేశం



**సంతకవిటి, మార్చి 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సఖి, సాహెలీ గ్రూప్స్ పై కన్వెర్జెన్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రక్తహీనత, బాల్య వివాహాలు, డ్రాపౌట్స్, దిశ ఎపిపి, పిఎంజెవై హెల్త్ కార్డ్స్ తదితర విషయములపై సమీక్షించారు. పిల్లల పట్ల అజాగ్రత్తగా ఉండకుండా వాళ్ల కావలసిన పౌష్టికాహారం అందించాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన తర్వాతే ఆడపిల్లలకు వివాహం జరిపించాలన్నారు. అలాకాకుండా వివాహాలు చేస్తే చట్టరీత్య వారిపై చర్యలు తీసుకోక తప్పదని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్, ఎంఇఒ, మెడికల్ ఆఫీసర్స్, ఎపిఎం, వెలుగు ఎఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 6, 13 తేదీల్లో స్పందన రద్దు : ఎస్పీ ఎం.దీపిక

**విజయనగరం క్రైం మార్చి 4 ప్రభాతవార్త :** ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వ ర్యంలో ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ నెల 6, 13 తేదీల్లో స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లుగా జిల్లా ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన రద్దు కారణంగా ప్రజలు స్పందన అర్జీలు ఇచ్చేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చి, అసౌకర్యానికి గురికావద్దని ఎస్పీ దీపిక కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు వైసీపీ వర్గాలు ముమ్మర ప్రచారం



**బొబ్బిలి, మార్చి 4 ప్రభాతవార్త :** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు వైసిపి వర్గాలు విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు. మండలంలో కోమటిపల్లి గ్రామంలో బొద్దల సత్యనారాయణ, బొద్దల పద్మావతి వంగ పండు శ్రీరాముల నాయుడులు ఒటర్లువద్దకు వెల్లి పట్టభద్రులు మొడటి ప్రాదాన్యత ఓటు వేయాలని అన్నారు. కోమటపల్లి కుమందం పేట, జగన్నాధపురం, తదితర గ్రామాలలో తిరిగి ఒటర్లుకు ఓటు యొక్క ప్రాధాన్యత తెలియజేసారు.

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**వీరఘట్టం, మార్చి 4 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని పాలకొండ డిప్యూటీ డీఈఒకే విజయకుమారి ప్రధానోపా ధ్యాయులకు సూచించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మార్సీ కార్యా లయంలో ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పరీక్ష కేంద్రాల్లో లైటింగ్, మంచినీటి సదుపాయం, పర్నీచర్ అవసరమైనవి ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పఠి కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.భాస్కరరావు, రత్నాకరరావు, ఉప్పాడ అప్పారావు, రవిప్రసాద్, దూసి నాగమణి, కెపి నాగమణి, సుధీర్, ఈశ్వరరావు, శంబురు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల ప్రగతి స్పష్టంగా కనిపించాలి : జిల్లా కలెక్టర్



**సాలూరు,మార్చి 4 ప్రభాతవార్త :** సాలూరు అర్బన్ గుమడాం గృహ నిర్మాణ కాలనీ లేఅవుట్‌లోని ఇళ్ల నిర్మాణాల పురోగతిని శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాది స్థాయి నుండి ఇంటి పై కప్పుస్థాయి వరకు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణశాఖ డిఇ జి.సోమేశ్వరరావును ఆదేశించారు. నిర్మాణాలకు మంచినీటి సౌకర్యం,ఇంటర్నల్ రోడ్లను పరిశీలించారు.లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకుని త్వరితగతిన ఇళ్లు నిర్మించుకునేలా గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గృహ నిర్మాణ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. నిర్మాణాలకు అవసరమైన సామాగ్రిని సకాలంలో అందించి వేగవంతం చేయాలన్నారు. టిడ్కో ఇళ్ల పరిశీలన: సాలూరు అర్బన్ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటివరకు పూర్తయిన ఇళ్లు,నిర్మాణంలో ఉన్న ఇళ్ల వివరాలను హౌసింగ్ ఎ.ఇ ప్రవీణ్ అడిగి తెలుసుకున్నారు. 1248 ఇళ్ల నిర్మాణాలకు కేటగిరీ ఎ లో బ్లాక్‌కు 48 ఇళ్లు చొప్పున 24,బ్లాక్ బి కేటగిరీలో రెండు పూర్తయ్యాయని,మరో 48 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఎ.ఇ తెలిపారు. కాలనీలో రహదారులు,డ్రైనేజీలు నిర్మాణం,తాగునీటి ట్యాంకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు,తహసీల్దార్ కె.భానుప్రసాద్,ఎమ్పీడిఓ జి.పార్వతీ, హౌసింగ్ అర్బన్,రూరల్ ఎఇలు టి.శ్రీనివాసరావు, కె.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**గుర్ల, మార్చి 4 ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయ సిబ్బంది అందరూ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సూచించారు. శనివారం తెట్టంగి ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావోద్దని ప్రణాళిక బద్దంగా విజయం సాధించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష సమయంలో ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.మహాలక్ష్మి, మహిళా సంరక్షణ పోలీస్ బోడసింగి శారద, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు పకడ్బందీగా నిర్వహించాలి



**వీరఘట్టం, మార్చి 4 ప్రభాతవార్త :** ఆరోగ్య సేవలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎప్పుడు పని అప్పుడే పూర్తి చేయాలని ఈ విషయంలో ఎవరూ అశ్రద్ధ వహించకూడదని స్థానిక ప్రాథమిక వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి సిబ్బందికి సూచించారు. శనివారం పిహెచ్‌సిఓ, ఎఎన్ఎంలు, సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఇమ్యునైజేషన్, తల్లుల రిజిస్ట్రేషన్లను పురోగతిని సాధించాలని, 10-19 సంవత్సరాల వయస్సు వారికి, గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించాలని, రక్తహీనత ఉన్నవారికి సరైన మందులతో పాటు ఎటువంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి తెల్పడంతో పాటు అందుకు సంబంధించిన సలహాలు, సూచనలను అందజేయాలన్నారు. డెలివరీ డేటాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆరోగ్య కార్డులను డౌన్‌లోడ్ అవుతుందీ లేనిది పర్యవేక్షించాలన్నారు. మొట్టమొదటిసారి గర్భం దాల్చిన గర్భవతులచే బ్యాంకు అకౌంట్లను ప్రారంభించడంతో పాటు ఆరోగ్యానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని పొందు పర్చడంతో పాటు వారి ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.ఆదిలక్ష్మి, పిహెచ్ఎన్ఎం పార్వతి, ఎచ్‌వి ఓ.శాంతికుమారి, పి.నవోనమ్మ, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎఎస్ఐపై దాడి కేసులో ఆటోడ్రైవర్ అరెస్టు

### – 14 రోజుల రిమాండ్ విధింపు – రూరల్ సిఐ టివి తిరుపతిరావు



**విజయనగరం క్రైం, మార్చి 4 ప్రభాతవార్త :** విజయనగరం రూరల్ పోలీస్ స్టేషనులో పని చేస్తున్న ఎఎస్ఐ పి.రామారావుపై దాడి చేసిన ఆటో డ్రైవర్‌కు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు రూరల్ సిఐ టి.వి.తిరుపతిరావు చెప్పారు. ఇటీవల విటి అగ్రహారం జంక్షన్ వద్ద విధులు నిర్వర్తిస్తూ వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. ఈ సమయంలో ఎఎస్ఐ విధులకు ఆటంకం పరుస్తూ అతనిపై డెంకాడ మండలం చింతలవలసకు చెందిన ఆటో డ్రైవర్ చింతపల్లి తౌడు దాడికి పాల్పడ్డారని, ఈ సంఘటనపై ఎ.ఎస్.ఐ రామారావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.సంఘటన జరిగినప్పటి నుండి పరారీలో ఉన్న ఆటో డ్రైవరు చింతపల్లి తౌడును శనివారం అరెస్టు చేసి, రిమాండుకు తరలించగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లుగా రూరల్ సిఐ టివి తిరుపతిరావు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్‌కి ఉపాధ్యాయుడు వెళితే తప్పా

**గరివిడి, మార్చి 4 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసులరెడ్డి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్న ఏ.పి.సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రామాంజనేయులకు షోకాజ్ నోటీసు ఇవ్వడం పట్ల ఎపిటిపిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, గరివిడి మండల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యజ్జిపురపు సత్యం తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్‌కి ఉపాధ్యాయులు వెళ్లడం ఏవిధంగా తప్పిదం అవుతుందని ఆయన ప్రశ్నించారు. టీచర్లే ఓటర్లు టీచరు ఎన్నికల నామినేషన్‌కి వెళ్లడం తప్పా, ప్రభుత్వం ఉపాధ్యాయులను వేదిస్తుందనేందుకు ఇది ఒక నిదర్శనమని సత్యం ఆక్షేపించారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి పెట్టకుండా ఉపాధ్యాయులను నిరంతరం వేదిస్తూ, క్షోభకు గురి చేయడం దారుణమని ధ్వజమెత్తారు. ప్రభుత్వం విపరీత పోకడలకు పోవడంపై యజ్జిపురపు మండిపడ్డారు.

## బాబా మెట్ట దర్గాను దర్శించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, మార్చి04 (ప్రభాత వార్త) :** విజయనగరం బాబామెట్ట సూఫీ సెహన్షా హజరత్ సయ్యద్ ఖాదర్ బాబా వలీ 64వ సూఫీ గంధ మహోత్సవాల్లో భాగంగా శనివారం దర్గా, దర్బార్ షరీఫ్‌ను రాష్ట్ర ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి దర్శించుకున్నారు. హజరత్ అతావుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ బాబా కుమారులు, విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా. ఎం.డి. ఖలీలుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు), గులాం ముహమ్మద్ జాఫర్ సాదిక్ (జాఫర్ బాబు) దర్బార్ సంప్రదాయం ప్రకారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖాదర్దర్బార్‌లో బాబాకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మంచి సుపరిపాలన అందించేలా ఆశీర్వదించాలని, ప్రజలు శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఖాదర్ బాబా దర్గా మత సామరస్యానికి, విశ్వ శాంతికి నిలయమని ప్రస్తుతించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వెంట కార్పొరేటర్లు మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి, వజ్రపు సత్య గౌరీ, పైడితల్లి అమ్మవారి దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ రామాలయ 9వ వార్షికోత్సవం



**వేపాడ, మార్చి 4 ప్రభాతవార్త :** వేపాడ మండలంలోని జాకేరు గ్రామంలో శ్రీ రామాలయ 9వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతూ శనివారం రాత్రితో వైభవంగా ముగిసాయి. వేదపండితులు కుక్కల సురేష్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పల నాయుడు దంపతులతో పాటు గ్రామంలోని మరికొంత మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెళ్లి రాట, కలశ స్థాపన హోమం అనంతరం స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిపారు. అంతకు ముందు సర్పంచ్ ఇంటినుంచి రామాలయం వరకు సీతారాములు వారి కళ్యాణం నిమిత్తం వందలాది మంది భక్తులు సారే, చీరలు.వంట సామాన్లు నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా తరలించారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలనుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శనలో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం సాయంత్రం 6గంటల నుంచి జబర్దస్త్ కామెడీ షో, పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ విశేషంగా అలరించాయి. జిల్లా స్థాయి గుర్రాల పరుగు ప్రదర్శన పోటీలు ఉత్కంఠ భరితంగా సాగడమే కాకుండా ఈ ప్రాంత ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో మొదటి బహుమతి రామన్నపాలెంనకు చెందిన చోడమాంబిక విక్రం గుర్రం గెలుచుకోగా,రెండవ బహుమతి అలమండ శ్రీనురాజు గుర్రం , 3వ బహుమతి సింగపూర్ సత్యనారాయణ గుర్రం కైవసం చేసుకున్నారు. అనంతరం పోటీలలో గెలు పొందిన గుర్రాల యజమానులకు నగదు బహుమతులను అందజేశారు.అలాగే పోటీల్లో పాల్గొన్న బహుమతులు రాని గుర్రాలకు ప్రోత్సాహక బహుమతిగా వెయ్యి రూపాయలు చొప్పున అందజేశారు. మూడు రోజుల వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసినందుకు, జాకేరు గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరిగిపాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ,చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామనాయుడు, ఎన్‌కెఆర్ పురం ఉప సర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, నాయకులు పాల్గొన్నారు.

## ఖాదర్‌బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి



**విజయనగరం, మార్చి04 (ప్రభాత వార్త) :** విజయనగరం బాబామెట్ట సూఫీ సెహన్షా హజరత్ సయ్యద్ ఖాదర్ బాబా వలీ 64వ సూఫీ గంధ మహోత్సవాల్లో భాగంగా శనివారం దర్గా, దర్బార్ షరీఫ్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. హజరత్ అతావుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ బాబా కుమారులు, విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎం.డి. ఖలీలుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు), గులాం ముహమ్మద్ జాఫర్ సాదిక్ (జాఫర్ బాబు) దర్బార్ సంప్రదాయం ప్రకారం జెడ్పీ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖాదర్దర్బార్‌లో బాబాకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకు అతీతంగా బాబా దర్గాకు తరలివచ్చి ప్రార్థనలు చేయడం గొప్ప సందేశమని వ్యాఖ్యానించారు. ఖాదర్ బాబా దర్గా మరింతగా విరాజిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. అందరి పై బాబా ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ




**గజపతినగరం,మార్చి 4, ప్రభాతవార్త :** గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అధ్యాపక పోస్టులు మంజూరుకు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ శనివారం గజపతినగరంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అధ్యాపక పోస్టులు మంజూరు చేయాలని అనేక ధపాలుగా తాము విద్యార్థులతో కలిసి చేపట్టిన ఆందోళనలు ఎట్టకేలకు ఫలించాలన్నారు. విద్యార్థులు పోరాట ఫలితంగా కాలేజీలో 26 అధ్యాపక పోస్టులు 6 భోదనేతర సిబ్బంది ఒక ప్రిన్సిపాల్ పోస్టులు మంజూరయ్యాయని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌కి సొంత భవనం ఏర్పాటు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వి.సాయి, ఆర్.కుర్మారావు, ఎస్.మున్ని, కిరణ్‌తో పాటు కాలేజీ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

### హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి బాబా
## గంధమహోత్సవంలో పాల్గొన్న అవనాపు విక్రమ్



**విజయనగరం, మార్చి04, (ప్రభాత వార్త) :** సూఫీ మహాత్మ హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి వారి 64వ గంధమహోత్సవం విజయనగరం బాబామెట్ట దర్బార్‌లో అత్యంత వైభంగా జరిగింది. ఈ ఉత్సవంలో విజయనగరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్ పాల్గొన్నారు. బాబామెట్టలోని ఖాదర్ బాబా దర్బార్‌ను దర్శించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్గా సంప్రదాయానుసారం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి (ధర్మకర్త) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ అవనాపు విక్రమ్‌కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ ఖాదర్ వలీ బాబా దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. గంధమహోత్సవం చివరి రోజు బాబా ఆశీస్సులు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. అన్నదానం మహాదానం అని, పేదవాడి ఆకలి తీర్చే లక్ష్యంతో ఖాదర్ బాబా సన్నిధిలో నిరంతరం అన్న ప్రసాదాన్ని అందిస్తున్న నిర్వాహకులు అభినందనీయులని విక్రమ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు జాఫర్ షరీఫ్, క్వాజా మొహ ముద్దీన్, రాజు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గృహనిర్మానాలను వేగవంతం చేయాలి



**నెల్లిమర్ల, మార్చి 4 ప్రభాతవార్త :** జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రమణమూర్తి ఆదేశించారు. మండలంలోని సారిపల్లి గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. జగనన్న గృహాలను పరిశీలించారు. గృహ నిర్మాణాలను పూర్తిచేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.గిరి బాల, హౌసింగ్ డిఇ మురళీ మోహన్,ఇఒపిఆర్‌డి భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

### – టీడీపీ శ్రేణులకు యనమల కృష్ణుడు విజ్ఞప్తి



**కొత్తవలస, మార్చి 4 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించిన శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు యనమల కృష్ణుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుని శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మండలంలోని ముఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసి సన్మానం చేయడం జరిగింది. అనంతరం లక్కవరపుకోట మండలంలో టీడీపీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు ఆధ్వర్యంలో లక్కవరపుకోట మండలం, ఖాసాపేట గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా యనమల కృష్ణుడు మాట్లాడుతూ చిరంజీవిరావును గెలిపించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఒక్క పరిశ్రమలు రాష్ట్రానికి తేలేదు, ప్రతి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగం ఇస్తామని ఇవ్వలేదు.

మీ స్నేహితులందరికీ చెప్పి, మరల వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వకుండా నియోజక వర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసి ఈ నెల 13 వరకు కష్టపడి తెలుగుదేశం పార్టీ గొప్ప తనాన్ని చాటిచెప్పి మొట్ట మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెదేపా పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, చంద్రబాబు నాయుడు బహుమతిగా ఇవ్వాలని కోరారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ చిరంజీవిరావు మాస్టారు అంటే ఉత్తరాంధ్రలో తెలియని విద్యార్థులు, పట్టభద్రులు ఎవ్వరు ఉండరు. వివిధ కాంపిటేవిటివ్ ఎగ్జామ్స్‌కి గ్రామీణ ప్రాంత రైతు కుటుంబాల నుండి అనేక మంది వేపాడగారి దగ్గర చదువుకున్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థులందరూ కూడా ఎకానమీ చిరంజీవిరావు మాస్టారు విజయం కోసం కష్టపడుతున్నారు. ఈ రోజు చూస్తే ఏ విభాగాల ద్వారా ఉద్యోగాలు తీయలేని పరిస్థితి. అందుకే మీరందరూ ఆలోచించి వారితో పాటు ఉత్తరాంధ్ర చదువుకున్న మేదవులైన నిరుద్యోగ పట్టభద్రులను నమ్మించి ద్రోహం చేస్తుందని గ్రహించి, టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గారికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తెదేపా పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుని మాజీ ఎంపీపీ శేషగిరిరావు, ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, లక్కవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, శృంగవరపుకోట మండల పార్టీ జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ జక్కాన కన్నబాబు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, కొట్యాడ మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాముడు, మాజీ ఎంపీటీసీ మళ్ళా రామకృష్ణ, యూనిట్ ఇంఛార్జ్ సంగం వేంకట సూర్య సతీష్ కుమార్, ఎస్.కోట తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కరెడ్ల సత్యనారాయణ, ఎల్.కోట మండల తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాధు రాజేష్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకట రమణ, టీడీపీ విశాఖ పార్లమెంట్ మహిళా విభాగం కార్యానిర్వాహక కార్యదర్శి మాకిరెడ్డి శ్రీలక్ష్మి, వేపాడ మాజీ ఎంపీపీ లక్ష్మి, టీడీపీ వేపాడ మండల పార్టీ ప్రధాన అధ్యక్షులు కొట్యాడ రమణమూర్తి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, టిడిపి విశాఖ పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, జామి మండల ప్రధాన వర్రీ రమణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్నా యుడు, భీమాలీ మాజీ సర్పంచ్ గుల్లిపల్లి రామునాయుడు, మిడతాడ వెంకటరమణ, త్రాగునీటి సంఘము మాజీ అధ్యక్షులు సత్తిబాబు, మిడతాడ చంద్రరావు, మిడతాడ అప్పలనాయుడు, నియోజకవర్గములోని ఐదు మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు, క్లస్టర్ ఇంఛార్జ్ లు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్ లు, వివిధ హోదాల్లో ఉన్న ఐటీడీపీ, తెలుగుమహిళా, తెలుగుయువత, తెలుగురైతు, అనుబంధ కమిటీ మరియు యువజన విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ దృశ్యాలు























## వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలి

పీఎం పాలెం, మార్చి 4 ప్రభాతవార్త

ఏడో వార్డులో టిడిపి భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు-1 వేసి గెలిపించాలని ఏడో వార్డులో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్ నాగోతి సూర్య ప్రకాష్‌రావు ఓటర్లను కోరారు.

## జగనన్న పాలనకు మద్దతు ఇవ్వండి

**సీతం రాజు సుధాకర్‌ను గెలిపించండి: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -చింతపల్లి మండలం లమ్మసింగి, తాజంగిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

చింతపల్లి, మార్చి 4 ప్రభాతవార్త



సంక్షేమ సారధి గిరిజనుల పక్షపాతి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపాలనకు అంతా మద్దతు ఇవ్వాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. చింతపల్లి మండలం లమ్మసింగి, తాజంగి గ్రామాల్లో ఉన్న పాఠశాలలో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులను వ్యక్తిగతంగా కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. సుధాకర్‌ను గెలిపించి గిరిజన పక్షపాతి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా లమ్మసింగి, తాజంగి ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోని పర్యాటకం అభివృద్ధి చెందిందని చెప్పారు. గిరిజన మ్యూజియం గానీ, లమ్మసింగి పర్యాటక భవన సముదాయంగానే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాతే ప్రారంభం జరిగిందని ఇంతకుముందు ప్రభుత్వాలు అన్నింటినీ నీరుగార్చాయని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి గిరిజనులకు ఏది అవసరమో అన్న విషయాన్ని తానే స్వయంగా గుర్తించి ఎవరూ అడగకుండానే ఆదివాసీలకు మేలు చేసే వ్యక్తిని చెప్పారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రతీ గడపలోనూ సంక్షేమ పథకాల రూపంలో జగన్మోహన్ రెడ్డి సాయం చేయగలిగారని, ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపికి మద్దతు ఇచ్చినట్లయితే భవిష్యత్తులో ఇంతకు మించిన ఉత్తమ పాలన అందించేందుకు ప్రోత్సాహం అందించినట్టు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, ఎంపీపీ కోరాబు అనూష దేవి, పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, లమ్మసింగి సర్పంచ్ రఘునాథ్, లమ్మసింగి ఎంపిటిసి నూకరాజు, తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, నాయకులు దురియా హేమంత్ కుమార్, పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా జడ్జి ఎస్ఎం ఫణి కుమార్



యలమంచిలి, మార్చి 4 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో అనకాపల్లి జిల్లా జడ్జి శనివారం యల మంచిలి కోర్టు ప్రాంగణాన్ని సందర్శించారు. ముందుగా కనకమహాలక్ష్మి అమ్మవారి గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రాంగణంలో నిర్వహిస్తున్న చండీయాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకమహాలక్ష్మి అమ్మవారి కమిటీ సభ్యులు సాంబశివరావు వెంకటేశ్వరరావు, పురోహితులు జిల్లా జడ్జి ఎస్ ఎంఫణి కుమార్ స్వాగతం పలికారు. యలమంచిలి పట్టణంలో గల కోర్టు ప్రాంగణంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సాయికుమారి, స్థానిక న్యాయమూర్తులు రాఘవేంద్రరావు, స్వాతి భవాని, న్యాయవాదులు బార్ కౌన్సిల్ సభ్యులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిని గెలిపిద్దాం : తెదేపా మహిళా సాధికారత ఉపాధ్యక్షురాలు

యలమంచిలి, మార్చి 4 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ మహిళా సాధికారత ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ శనివారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను వేపాడ చిరంజీవి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆదారి రమణబాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆదారి ఆదిమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



యలమంచిలి, మార్చి 4 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో శనివారం వైసీపీ తరఫున ఎమ్మెల్సీగా ఉత్తరాంధ్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ ఛైర్పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోడపు గోవింద్ వైస్ మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త పట్టభద్రులను కోరారు. పెద్దపల్లి గ్రామంలో పట్టభద్రులను మొదటి ప్రాధాన్యత ఓటును సీతంరాజు సుధాకర్‌కు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర, పట్టభద్రులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను సందర్శించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు

యలమంచిలి, మార్చి 4 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆదేశాల మేరకు యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, శనివారం యలమంచిలి పట్టణంలో ఎన్టీఆర్ ట్రస్ట్ వారి నిర్వహణలో టీడీపీ ఎన్నారై మహిళ విభాగం వారి ఆర్థిక సాయంతో నడుస్తున్న అన్న క్యాంటీన్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ సందర్శించారు. యలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్ల శివన్నారాయణ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12:30కు ప్రారంభమవుతుందని రెండు రూపాయల కడుతు ఉంటుందని పట్టణ ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం రావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. విజయ్‌తో పాటు అనకాపల్లి జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి ఏపీఎం సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి మండల తెలుగు యువత అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్ యూనిట్ ఇన్‌చార్జ్‌లో ఉల్లూరి నూక సర్పంచ్ కాండ్రేగుల పరదేశి రావు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురం బిసి కాలనీని 41.5 కాంటూరులో చేర్చాలని నిర్వాసితుల ఆందోళన



వి.ఆర్.పురం, మార్చి4, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురవుతున్న తమ గ్రామాన్ని 41.5 కాంటూరు పరిధిలో చేర్చి తమకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం వి.ఆర్.పురం బిసి కాలనీ వాసులు పార్టీలకు అతీతంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాక ముందే, గత ఏడాది జూలైలో వచ్చిన వరదలకు తమ గ్రామం పూర్తిగా ముంపుకు గురికాగా, తాముతా 15 రోజులపాటు పునరావాస కేంద్రాల్లో అనేక అవస్థలు పడుతూ తలదాచుకున్నామని, అంటూనే తమ గ్రామాన్ని 41.5 కాంటూరు పరిధిలోకి చేర్చకపోవడం ఏమిటని బాధితులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంత అన్యాయం ఎక్కడన్న జరిగి ఉంటుందా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వాస్తవాలు గుర్తించి, తమ గ్రామాన్ని తక్షణం ముంపులో చేర్చి ఆదుకోకుంటే, నిర్వాసితులమైన తమకు తీరని అన్యాయం జరిగే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు తమకు జరుగుతున్న అన్యాయం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తహశీల్దార్ శ్రీధర్ ఆందోళనకారుల వద్దకు చేరుకొని, విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి తగు న్యాయం జరిగేట్టు చూస్తానని హామీ ఇవ్వటంతో, బాధితులు ఆందోళన విరమించి తహశీల్దారుకు వినతి పత్రం అందించారు. ధర్నాలో చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్ట రామారావు, గుండాల శ్రీనివాసరావు, బొర్రా దుర్గారావులు పాల్గొని ఆందోళనకారులకు మద్దతు పలికారు. కార్యక్రమంలో బి.సి.కాలనీ ప్రజలు మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేడి నీళ్లు తాగాలి : సర్పంచ్

ముంచంగిపుట్టు, మార్చి 4 ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం కిల గాద గ్రామ పంచాయితీలోగల తరిగెడ గ్రామంలో వేసవికాలం దృష్టిలో పెట్టుకొని కలుషితమైనటువంటి నీటిని తాగడం వల్ల విష జ్వరాలు వస్తున్నాయని ముందుగా గమనించిన గ్రామ పంచాయితీ సర్పంచ్ కే.శివ శంకర్ అలాగే సచివాలయం సెక్రెటరీ మహేష్ డిడిఓ ప్రసాద్ ఎఎన్ఎం లలిత సచివాలయం ఎఎన్ ఎం నీలమ్మ ఆశ వర్కర్ ధనమతి గ్రామ పెద్దలు సమక్షంలో ట్యాంక్ క్లీనింగ్ చేస్తూ బ్లీచింగ్ వేయడం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో మరిగించిన నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిదని కావున వేడి నీళ్లు తాగాలని అందరికి చెప్పారు. అలాగే నెలకి రెండుసార్లు ట్యాంక్ క్లీనింగ్ చేసుకోవాలని ఆశ వర్కర్‌కు ఎఎన్ఎం చెప్పారు.

## ఏజెన్సీలో పాఠశాలలను పరిశీలించిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్



రంపచోడవరం, మార్చి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని పాఠశాలలలో ఒకే విధమైన సిలబస్ ప్రవేశపెట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం మారేడుమిల్లి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కస్తూరిబా బాలికల స్కూలు పందిరి మామిడి కోట మండల పరిషత్ పాఠశాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వారితో పాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. మారేడుమిల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలు, పరిశీలించారు. ఈ హైస్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ఆరా తీశారు. ఏజెన్సీలోని విద్యార్థులకు నష్టం జరగకుండా విద్య అభివృద్ధి చేసే బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని కార్యదర్శి పేర్కొన్నారు. ఏజెన్సీలోని అన్ని స్కూళ్లకు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పరివేక్షించాలని అన్నారు. కస్తూరిబా బాలికల స్కూల్లో పరిశీలించారు. ఈ స్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నది గత సంవత్సరం జూన్ నెల నుండి ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులు లేరని కార్యదర్శి వారి దృష్టికి సంబంధిత అధికారులు తీసుకురాగా వెంటనే స్పందించి అమరావతిలోని సంబంధిత అధికారితో మాట్లాడి వెంటనే ఇంగ్లీషు సబ్జెక్టు సంబంధించిన ఉపాధ్యాయుని నియమించాలని ఆయన ఆదేశించారు. పందిరి మామిడి కోట గ్రామంలో మండల పరిషత్ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఏ సిలబస్ చెప్పింది విద్యార్థుల పుస్తకాలు తీసుకొని పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన గుడ్లు కొద్దిగా నిల్వ ఉన్న కారణంగా కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడ్లు సరిగా లేనియెడల గుడ్లు సరఫరా చేసే వారికి తిరిగి ఇచ్చేయాలని అన్నారు. రాష్ట్రంలో జగనన్న గోరుముద్దల పథకం అమలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ పందిరి మామిడి కోట మండల పరిషత్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రతిరోజు విద్యార్థులకు చెప్పే పాఠాలపై యూనిట్ టెస్ట్ నిర్వహించి ఒకటో తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్‌కి సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. రంపచోడవరం జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కార్యదర్శి పరిశీలించారు. ప్రాక్టికల్ ఎగ్జామ్ ఏజెన్సీలో ఎక్కడెక్కడ జరుగుతుందని సంబంధిత అధికారిని కార్యదర్శి ఆరా తీయగా రంపచోడవరం. అడ్డతీగల, వై రామవరం, చింతూరు, రాజవొమ్మంగి మొత్తం ఐదు సెంటర్లలో ఈ ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందని సంబంధిత అధికారి తెలిపారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వారి వెంట రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, రంపచోడవరం ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఐ.శారదా దేవి జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ నరసింహమూర్తి. జిసిడిఓ.సూర్య కుమారి, డివిఇఓ ఎన్.బెన్నస్వామి ఎడబ్ల్యుఓ రామతులసి, మండల విద్యాశాఖ అధికారులు తాతబ్బాయి దొర, మడకం సత్యనారాయణ దొర, ఏపీఇ డబ్ల్యుఐడిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, మారేడుమిల్లి ప్రధానోపాధ్యాయులు బిఎస్ కుమార్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు

**జీవో నెంబర్ 3 పై వైసిపి ప్రభుత్వాన్ని నిలదీయండి -టీడీపి బలపరిచిన వేపాడ చిరంజీవి రావును గెలిపించండి -కుమడ, బాబుసలలో ప్రచారం చేస్తున్న డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి**

ముంచంగిపుట్టు, మార్చి 3 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం మారుమూల కుమడ, బాబుసల పంచాయితీలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కుమడ, బాబుసలలో ప్రచారం చేశారు. అనంతరం పట్టభద్రుల యువకులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నెంబర్.3ని కూడా వైసిపి ప్రభుత్వం అమలు చేయకుండా చేసిందని ఇలాంటి పరిస్థితిలో వైసిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓటు వేయమని అడిగితే పట్టభద్రులు ఉద్యోగులు ప్రచారానికి వచ్చిన వారిని నిలదియ్యాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును ఓట్లు వేసి గెలిపించాలని దీనివలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశాలు ఉంటాయని ప్రతి ఒక్క పట్టభద్రులు గుర్తుంచుకుని వేపాడ చిరంజీవి రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి కిల్లో లైకొన్, టీడీపి నాయకులు తిరుపతి పడాల్, రామదాసు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి రావు గెలుపు ఉత్తరాంధ్రకు మేలుకొలుపు



ముంచంగిపుట్టు, మార్చి 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సీ శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపు ఉత్తరాంధ్రకు మేలుకొలుపు అని ఎంతో మంది విద్యార్థులను సమాజం లో ఉన్నత స్థానాలో నిలబెట్టిన ఘనత చిరంజీవిరావుకు ఉందని వారు అన్నారు. వేలాది మందికి విద్యావంతులుగా తీర్చి దిద్దిన ఘనత వారికి దక్కిందని కొనియాడారు. గిరిజన ప్రాంత సమస్యలపై అపారమైన అవగాహన ఉన్న అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని టీడీపీ విజ్ఞప్తి చేసింది. ముంచంగిపుట్టు మండలం జూనియర్ కాలేజీలో ప్రచారం నిర్వహించారు. ఆరుకు టీడీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో టిఎన్ఎస్ఎఫ్ మండల అధికార ప్రతినిధి చిరంజీవి టిఎన్‌టియుసి పార్లమెంట్ సెక్రటరీ కిముడు రామదాసు మండల నాయకులు కొచ్చు రామదాసు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో న్యాయ సలహా మీటింగ్ ఏర్పాటు

దేవీపట్నం, మార్చి 4 ప్రభాతవార్త



దేవీపట్నం మండలంలో రంపచోడవరం మెజిస్ట్రేట్ బి.ప్రవీణ్ దేవిపట్నం ఎస్ఐ నాగార్జున ఆధ్వర్యంలో దేవిపట్నం మండలం స్థానంపై తెలుసుకోవాల్సిన కొన్ని సలహాలను ఆడవాళ్లపై జరుగు నేరాలపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవిపట్నం అడిషనల్ ఎస్సై రంగారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 6న పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందన సభ

పాడేరు,మార్చి 4,ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జిఎఫ్ఐ) ప్రప్రదమంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన గిరిజన క్రీడాకారులకు పాడేరు కలెక్టరేట్లో అభినందన సభ ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు అల్లూరి జిల్లా ఎస్జిఎఫ్ఐ కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ పి.సూరిబాబు శనివారం తెలిపారు. పలు క్రీడల్లో అన్ని విభాగాల నుంచి గిరిజన క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని. రాష్ట్రస్థాయిలో 41 మంది జాతీయ స్థాయిలో 18 మంది పలు క్రీడల్లో గెలుపొందారని వీరిని సత్కరించేందుకు ఏర్పాటు చేస్తున్న అభినందన సభకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.



## పివిఎన్ మాధవ్ గెలిపించాలి

యలమంచిలి, మార్చి 4 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ గెలిపించాలని శనివారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. బూత్ ఇన్‌చార్జ్ పప్పు ఈశ్వర్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలోని సచివాలయాలు సెంట్ మేరీ స్కూల్ కరెంట్ ఆఫీస్ పట్టభద్రుల వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పివిఎన్ మాధవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. దాట్ల వెంకట సూర్యనారాయణరాజు మామిడాల శ్రీనివాస్ చోడిశెట్టి రమేష్ బాబు కె అప్పాజీ సిగిరెడ్డి శ్రీనివాసరావు ఆడారి శ్రీనివాసరావు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శారీరిక వ్యాయామం ఒత్తిడిని అధిగమిస్తే విజయం తథ్యం

పద్మనాభం మార్చి 4 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నేషనల్ సైన్స్ డే వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఆర్.అప్పారావు అధ్యక్షతన విద్యార్థులకు ధైర్యం చదువుల ఉత్తీర్ణతపై చిట్కాలను డా.జే.రమేష్ చెప్పారు. సైకలాజికల్ సమస్యలపై రానున్న రోజుల్లో పరీక్షలు రాసేటప్పుడు మానసిక ఒత్తిడికి గురికాకుండా భయపడకుండా ఏ విధంగా పరీక్షలు రాయాలి మనం ఏ టైంలో ఎన్ని గంటలు చదవాలి నిద్రపోవాలి ఆటలు ఆడాలి భోజనం అలవాట్లను ఈ సందర్భంగా విద్యార్థులకు డా.రమేష్ తెలిపారు. కొంతమంది పిల్లలకు తలనొప్పి మైగ్రేన్ అధిగమించడం ఎలా పిల్లలకి అర్థం అయ్యేటట్లు అవగాహన కల్పించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ పద్మనాభ మండల ఆర్ఎంపి సెక్రెటరీ ఎంవి రమణ డా.కె.నాయుడు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి మానసిక ధైర్యాన్ని ఇచ్చే ఇలాంటి తరగతులు పరీక్షలకు ముందు నిర్వహిస్తూ వారిలో ధైర్యాన్ని పెంచే విధంగా ఆర్ఎంపీ వైద్యులు చేస్తున్న కృషిని అభినందిస్తూ వైద్యులు డా.రమేష్‌కు అభినందనలు తెలిపారు.

## పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి పివిఎన్ మాధవ్‌ని గెలిపించండి

**ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జి రవికుమార్ పెనుమాక**



పాడేరు, మార్చి4,ప్రభాతవార్త

పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్‌ని గెలిపించాలని బీజేపీ ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇన్‌చార్జి రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు, శని వారం పాడేరు మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర ఆధ్వర్యంలో కందమామిడి, దిగు మోదా పుట్, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, గుత్తులపుట్, జీ.ముంచింగ్ పుట్, జల్లిపల్లి, కొత్తూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అభ్యర్థికి బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. గిరిజన ప్రాంతాల్లో విజయనగరం నుండి రాజమండ్రి వరకు ఎన్‌హెచ్ 516 హైవే రోడ్ 370కి.మీ దూరం రూ.1575 కోట్లు రూపాయలతో నిర్మాణం, 350 కోట్లతో మెడికల్ కళాశాల, గిరిజన ప్రాంతాల్లో 17 ఏకలవ్య పాఠశాలలు మంజూరుకు ఆయన కృషి చేశారని ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ గెలిపించి ఉత్తరాంధ్ర అభ్యర్ధికి దోహద పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణా, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజ సత్యనారాయణమ్మ, మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, మండల యువ మోర్చా అధ్యక్షులు పాంగి సురేష్, శివ, మండల యువ మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

## నకిలీ (ఎస్టీ) గిరిజనులపై సమావేశం

అరకులోయ, మార్చి 3, ప్రభాతవార్త



అరకులోయ గిరిజన ఉద్యోగుల భవనంలో శనివారం ఏఐ ఎస్‌టిఈఏ, జేఏసీ ఆధ్వర్యంలో నకిలీ ( ఎస్టి) గిరిజనులపై ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశంలో సంఘాల నాయకులు రామారావు దొర, ఎస్ గంగరాజు, పి నందో, సాంబ, సింహాచలం వి.నాగేశ్వరరావు, సిహెచ్ మోహన్, తిరుపతి, కామేశ్వరరావు తదితరులు పాల్గొని నకిలీ (ఎస్టి) గిరిజన కుల ధ్రువీకరణ పత్రం పొందిన వారి గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితృ సౌమ్య వ్యవస్థ గల భారతదేశంలో తండ్రి కుల పరంగా కులధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా కొంతమంది ఎస్టీ వాల్మీకి కుల ధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నారన్నారు. ఇది చట్ట విరుద్ధమని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, నకిలీలకు మంజూరు చేసిన ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్‌టిఈఏ, జేఏసీ నాయకులు సూర్య ప్రకాష్ కే బుజ్జి, మహదేవ్, అశోక్, జగన్ పాల్గొన్నారు.

మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని ఏఓబీ జోన్ వ్యాప్తంగా జరుపుకుందాం

## బ్రాహ్మణీయ హిందుత్వ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట లేఖ విడుదల**

జి.మాడుగుల, మార్చి 4 ప్రభాతవార్త

మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని ఏఓబీ జోన్ వ్యాప్తంగా గ్రామ గ్రామాన జరుపుకుందామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట శనివారం ఒక లేఖ విడుదల చేశారు. మావోయిస్టులు లేఖలో మార్చి 8ని శ్రామిక మహిళలు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా జరుపుకుంటున్నామని ఆ సందర్భంగా మహిళలపై కొనసాగుతున్న, భూస్వామ్య, కుల, తెగ, పెట్టుబడిదారీ, పితృస్వామ్య అణచివేతను సమీక్షిస్తూ, సమాజంలో మహిళల సమానత్వం కోసం చేపట్టవలసిన వర్తమాన పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకుంటున్నారన్నారు. ఈ పోరాట దినాన జరిగే సభలు, సమావేశాలు, ఊరేగింపులను ప్రభుత్వం తమ సాయుధ పోలీసుల ద్వారా అడ్డుకుంటూనే, ఇంకొకవైపు దోపిడీవర్గ పాలక ప్రభుత్వాలు, పార్టీలు ఈ మహిళా పోరాటదిన స్ఫూర్తిని దెబ్బతీస్తూ మార్చి 8న మహిళలకు ముగ్గులు, వంటలు, అందాల పోటీలు నిర్వహిస్తూ బహుమతులు ప్రధానం చేస్తున్నారన్నారు. వీరు మహిళలను మనుధర్మ సూత్రాలకు అనుగుణంగా, పురుషుని సేవకురాలిగా ఉంచాలని కుట్ర చేస్తున్నారన్నారని నేడు సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సకల సమస్యలకు కారణమైన ఈ ప్రభుత్వాలు చేపట్టే మహిళా దినోత్సవాలను పూర్తిగా బహిష్కరించండని మార్క్స్ మహోపాధ్యాయులు అన్నట్లుగా స్త్రీకి సమాజంలో ఉన్న స్థానాన్ని బట్టే సమాజం ఏ మేరకు పురోగమించింది అనేది చూడాల్సి ఉందని అన్నారు. నేడు దేశంలో ప్రతినిత్యం మహిళలు లైంగిక దాడులకూ, వేధింపులకూ, అత్యాచారాలకూ, అవమానాలకూ, హత్యలకూ, ప్రేమోన్మాద దాడులకూ, కుటుంబ హింసకూ, రాజ్యహింసకు గురికాని చోటు లేదంటే అతిశయోక్తి కాదు. ఇందులో ప్రధానంగా దళిత, ఆదివాసీ, పేద మహిళలు ఇలాంటి దాడులకు గురౌతున్నారన్నారు. నేడు సమాజంలో మహిళలపై అమలు జరుగుతున్న అన్ని రకాల అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడుతూ అన్ని రంగాలలో మహిళల సమానత్వం కోసం పోరాడుదామనీ, ఆర్ఎస్ఎస్-బీజేపీ మోదీ ప్రభుత్వం మహిళలపై అమలు జరుపుతున్న బ్రాహ్మణీయ, హిందుత్వ, పితృస్వామ్యాన్ని అన్ని రూపాలలో ప్రతిఘటిస్తూ పోరాడుదామని ప్రతిన బూనుతూ ఏఓబీ జోన్లోని గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపాలని పిలుపునిస్తున్నామని ఆ లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలి

భీమునిపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భీమిలి జోన్ జి.వి.ఎం.సి. 1వ వార్డు స్థానిక సంతపేట 1వ వార్డు సీనియర్ నాయకులు అక్కరమాని రామునాయుడు, సంతపేట సచివాలయం కన్వీనర్ జి.వి.రమణ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా విద్యావంతులకు, టీచర్స్‌కు జననేత జగనన్న, అవంతి శ్రీనివాసరావు ఈ మూడున్నర సంవత్సరాల కాలంగా చేసిన సంక్షేమ అభివృద్ధి పాలన కోసం వివరించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సౌమ్యులు విద్యావంతులైన సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. వార్డు అధ్యక్షులు జగుపిల్లి ప్రసాద్, కో-ఆప్షన్ కొప్పల ప్రభావతి, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మిన రాము, సీనియర్ నాయకులు భాగం గోపాలరావు, అక్కరమాని చినబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పందిరి విజయ్, ఎస్సి సెల్ అధ్యక్షులు సిమ్మల ప్రసన్న కొప్పల కృష్ణ, తమ్మిన కూర్మరావు, దుంపసాయి, కుంచం శివరామకృష్ణ, విజయ సారధి, టీ.సృజన, గంధ వరపు కృష్ణ చంద్రమౌళి, బొచ్చ కుమారి, లెంకా రమేష్, గిడుతూరి పూర్ణ పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావుకి మద్దతుగా ఓటు వేయాలి



భీమునిపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజాబాబు ఆదేశాలు మేరకు శనివారం భీమునిపట్నం 3వ వార్డు పరిధిలో అప్పికొండవీధి జంక్షన్ నుండి నల్లివీధి జంక్షన్ వరుకు 295,296,297లో గల పోలింగ్ కేంద్రం ఉన్న ఎమ్మెల్సీ ఓటర్స్ నిలియూనిట్ ఇంచార్జ్ కనకల అప్పలనాయుడుగారు, బూత్ ఇన్‌చార్జి అప్పికొండ శ్రీను ఆధ్వర్యంలో తెలుగదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలిసిందిగా పట్టభద్రులను అభ్యర్థిస్తు ఓటు అనే ఆయుధంతో వైసీపీ పార్టీకి పతనానికి నాంది పలికి పట్టభద్రులు వైసీపీకి పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పట్టభద్రులను అభ్యర్థిస్తున్నా భీమునిపట్నం3వ వార్డు తెలుగుయువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, తెలుగుయువత నాయకులు అప్పికొండ సురేంద్ర (23వ వార్డు బూత్ ఇన్‌చార్జి) ముని అప్పలరాజు, అప్పికొండ సంతోష్ మాదాసు మహేష్, కాళ్ళ లలిత మనోహర్, జారాజపు సురేష్, కండుబోతు శ్రీనివాసురావు, అప్పికొండ సంతోష్, జారాజపు చంటి చౌదరిరాజు, మొకర శ్రీను, కండుబోతు ఎర్నికుమార్ బూర ప్రవీణ్ కుమార్, అప్పికొండ అప్పలరాజు, ఎర్నింటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల సందర్శనలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి

**మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణి**

భీమునిపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



జగనన్న విద్యా కానుకలు ప్రతి ఒక్కరి దగ్గర ఉండాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల వర్క్ పుస్తకాలు, నోట్స్ పుస్తకాలు జాగ్రత్తగా సరిదిద్దాలని జేవి అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ఆయాల రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని వారి హాజరును జాగ్రత్తగా నమోదు చేయాలని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలలో బోధన చాలా బాగుందని ఉపాధ్యాయులను అభినందించారు. ఆరవ, ఏడవ, ఎనిమిదో తరగతి విద్యార్థులపై ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను, విద్యార్థుల హాజరు పట్టికను, ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలను, దినచర్య (డైరీ)లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అవసరమైతే పాఠశాల అనంతరం ఒక అరగంట వెనుకబడిన విద్యార్థులకు రెమెడియల్ టీచింగ్ నిర్వహించాలని తెలియజేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను నాటాలని సూచించారు. విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని భుజించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గాడు మురళి ఉపాధ్యాయులు రాంబాబు, పట్నాయక్, వై.రత్నా కెర్లిన్, జి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ఆనందపురం, మార్చి 4 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ సందర్భంగా జిల్లాలో కొన్ని పర్యటక ప్రాంతాలలో మెడికల్ క్యాంపు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది రుషికొండ బీచ్ పర్యటక కేంద్ర వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. సుమారుగా 55 మందికి వైద్య సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, పిఎన్‌హెచ్ కృష్ణవేణి, సిహెచ్‌ఓలు కె.లావణ్య, బి.జస్వంత్ పర్యాటక జాయింట మేనేజర్ వెంకటేశ్వర్లు ఎం.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయానందపురం జెడ్‌పి హెచ్ స్కూల్‌ను సందర్శించిన భీమిలి డైట్ ప్రిన్సిపాల్

పద్మనాభం మార్చి 4 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో విజయానందపురం గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్‌ని శనివారం భీమిలి డైట్ ప్రిన్సిపాల్ ఎస్.త్రినాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలకు ప్రేరణ కలిగించడానికి 10/10 పాయింట్లు సాధించడానికి మెలుకువలు సిడి గ్రేడ్ విద్యార్థుల మానసిక స్థితిని మెరుగుపరచడానికి తగిన సూచనలు తెలియజేశారు. ఎల్‌టిపి గ్రేడ్లు టీచర్ల డైరీలు టీచింగ్ నోట్స్ లెసన్ ప్లాన్లు ప్రాజెక్టులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఉపాధ్యాయురాలు ఎం.సరిత. ఉపాధ్యాయులు సోమేశ్వర రావు పద్మరాజు రాజరాజేశ్వరి ఉమాదేవి పాల్గొన్నారు.

## జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవానికి సన్నద్ధం కండి

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం మార్చి 4 ప్రభాతవార్త

14న మచిలీపట్నం వేదికగా జరిగే జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జనసైనికులు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజా వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన జనసేన నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వైసిపి ప్రభుత్వాన్ని 2024లో ఇంటికి పంపడమే లక్ష్యంగా ఈ ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు పేరిట సభా వేదికను ఏర్పాటు చేయనున్నారన్నారు. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం ఇప్పటికే పిలుపునిచ్చిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అదే దిశగా సభలో తన ప్రసంగంతో దిశానిర్దేశ్యం చేయనున్నారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమైందన్నారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ జన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరూ పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలని, పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. ఈ నెల 14న జరిగే ఛలో మచిలీపట్నం కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, మాకవరపాలెం నాయకులు కర్రి సురేష్, కర్రీ సంతోష్, గొలుగొండ మండల నాయకులు రేగుబళ్ల 8వ, సలాదుల ప్రసాద్. నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళి, నర్సీపట్నం నాయకులు మారిశెట్టి రాజా, కొత్తకోట రామశేఖర్ కొప్పాక కళ్యాణ్, సప్పా నానాజీ, వీసం వెంకటేష్, శేషు, చిరంజీవి, శ్రీను, పరవాడ లోవరాజు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ ధన ప్రవాహం..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ధన ప్రవాహం బయటపడుతుంది. విద్యావంతుల ఓట్లకు సైతం నోటులిచ్చే ప్రక్రియ గుట్టుచప్పుడు కాకుండా సాగించడానికి పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అదే రీతిలో పోలీసులు కూడా పటిష్టంగా నిఘా పెట్టారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీగా నగదు చేతులు మారబోతున్నదననే సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. పంపిణీకి సిద్ధం చేస్తున్న భారీగా నగదు స్వాధీనం చేసుకొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు ఎంవీపీ పీఎస్ లిమిట్స్‌లోని ఓ అపార్ట్ మెంట్లో బార్టీగా నగదు భద్రపరిచినట్టు సమాచారం అందుకొన్న ఎంవిపి పోలీసుల శనివారం వెంకోజీపాలెంలో లవకుశ అపార్టుమెంట్‌లో దాడి చేశారు. చోడవరం మండలం, బెన్నవోలు గ్రామానికి చెందిన కంచిపాటి రమేష్ నాయుడును అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి రూ.26 లక్షల 89వేల 500 నగదు స్వాధీనం చేసుకున్నామని దర్యాప్తులో పట్టుబడిన నగదు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడచిరంజీవికి చెందినట్టు పోలీసులు గుర్తించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నారు.

## మోదమ్మ శతకం పట్టుకు నిప్పు.. పోలీసుల అదుపులో నిందితుడు

మాడుగుల మార్చి 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత మాడుగుల ప్రాంత ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ వారి శతకం పట్టుకి నిప్పు పెట్టారు. ఈ నెల మూడో తేదీ అర్ధరాత్రి ఒక సైకో చేసిన పనికి ప్రజలు భక్తి భావాలకు చిహ్నంగా నిలిచిన అమ్మవారు కొలువుకి నిప్పు అంటించడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు సంబంధించిన వ్యక్తినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే రోజు రాత్రి టీచర్స్ కాలనీలో కూడా పురిపాకకు ఇదే వ్యక్తి నిప్పంటించాడు. వారం రోజుల కిందట రావిచెట్టు జంక్షన్లో కూరగాయలు అమ్ము కుంటున్న ఒక నిరుపేద మహిళ పాకను కూడా ఇదే వ్యక్తి దగ్ధం చేశాడని చెబుతున్నారు. మతిస్థిమితం లేక ఏం చేస్తున్నాడో తెలియని పరిస్థితుల్లో ఈ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారు. శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తులు, కమిటీ సభ్యులు అక్కడ చేరుకొని పరిస్థితి పరిశీలించారు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే శతకం పట్టుతో పాటు, ముందున్న పందిరి కూడా కాలి దగ్ధమైంది. జాతర నెల రోజులు అమ్మవారు ఇక్కడే కొలువుతీరి భక్తుల పూజలను అందుకుంటారు. మిగిలిన రోజుల్లో కూడా భక్తులు ఈ శతకం పట్టు వద్ద యధా ప్రకారం అంజలులు దర్శించుకుంటారు. అంతేకాకుండా నిత్యం ఎందరో వ్యక్తులు ముఖ్యంగా కార్మికులు ఈ శతకం పాటు వద్ద తీర్చుకుంటారు. అలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం విచారకరం అంటున్నారు. గతంలో కూడా ఒక సారి పండగ సమయంలో ఈ శతకం పట్టుకు నిప్పు అంటుకుంది. మరల ఈనెల 14న అమ్మవారి తీర్థ మహోత్సవం జరుగనున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం విచారకరమని, గ్రామానికి మంచిది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేపథ్యంలో మరల ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా పోలీసులు గట్టి బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నారు.

## ఆదివాసీల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలి

మాడుగుల మార్చి 4 ప్రభాతవార్త



సాగులో ఉన్న ఆదివాసీల వివరాలు రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలనీ, కొత్తవీధి కొండ ఆదివాసీ గ్రామానికి ఎస్టీ కమీషన్ రావాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ నిజ నిర్ధారణ కమిటీ డిమాండ్ చేసింది. శనివారం మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం కోనాం పంచాయితీ శివారు కొత్తవీధి గ్రామంలో ఆ కమిటీ పర్యటించి అక్కడ వారి పరిస్థితిపై అధ్యయనం చేసింది. సుమారు 70 ఏళ్లుగా సాగు హక్కు అనుభవంలో గల కొండ ఆదివాసీ గిరిజనుల వివరాలు తక్షణమే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని, రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి గిరిజనులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న భూ రాబందులు, అందుకు సహకరిస్తున్న రెవెన్యూ యంత్రాంగంపై బహిరంగ విచారణ చేపట్టేందుకు బాధిత గిరిజనుల పక్షాన సి.పి.ఐ. నిలిచిందని వారన్నారు. ఈ సందర్భంగా సి.పి.ఐ. అనకాపల్లి జిల్లా సమితి కార్యదర్శి సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ నేతృత్వంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ నిజ నిర్ధారణ కమిటీ కోనాం శివారు గుంటి ఆవాస గ్రామం నుండి సుమారు 3 కిలోమీటర్లు కాలిబాటలో నడిచి వెళ్ళి కొత్తవీధి గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టారు. దీనిపై సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి బాలేపల్లి మాట్లాడుతూ కొత్తవీధిలో తొమ్మిది ఆదివాసీ ఆవాసాలు వుండగా 11 కుటుంబాలు జీవిస్తున్నాయని అన్నారు. దీనిపై ఆదివాసీల నుండి సేకరించిన సమాచారం మేరకు రెవెన్యూ సర్వే నెంబర్ 289-1/బి లో ఈ ఆవాస గ్రామం వుండగా, 37 ఎకరాల్లో కొత్త వీధి చెందిన 9 కుటుంబాలు, గుంటి గ్రామానికి చెందిన ఏడు కుటుంబాలు 70 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆ భూముల్లో జీడి మామిడి, బీడు సాగు చేస్తున్నారని తమ సేవ సందర్భంలో తేలిందన్నారు. 65 సెంట్లలో వున్న కొత్తవీధి గ్రామంలో విద్యుత్ మీటర్లు, మినీ వాటర్ ట్యాంక్ ఉన్నాయన్నారు. ఈ గ్రామంలో నివసించే సుమారు 70 ఏళ్లు పైబడిన వంతాల బాలరాజు, కోట పెద్ద దేముడులు మాట్లాడుతూ తమ తాత తండ్రుల నాటి నుండి ఇక్కడ సాగు చేసుకుంటూ కుటుంబాలతో జీవిస్తున్నాం అని, రెవెన్యూ రికార్డ్ లో నమోదు చేయాల్సిందిగా చీడికాడ తహశీల్దారు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం అని, తమ గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అని తమ గూడు చెప్పుకున్నారు. ఇప్పటికీ వీరి ఇరువురు సుమారు ఐదు ఎకరాల్లో జీడి మామిడి, బీడు, జీలుగు చెట్లను పెంచి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇక్కడి భూముల పై కన్నేసిన భూ రాబందులు రెవెన్యూ అధికారుల సహకారంతో ఉన్న పళంగా తమ భూములను ఖాళీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై సి.పి.ఐ.జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఏ.పి.ఎస్టీ కమీషన్ గ్రామానికి రావాలని, కలెక్టర్ స్థాయి అధికారులతో ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, ఆదివాసీలకు సాగు హక్కులు కల్పిస్తూ అధికారి కొండ రెవెన్యూ రికార్డుల్లో వారి వివరాలు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు అన్యాయం తలపెడితే సహించేది లేదని, భారీ స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, వి.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీఐఎస్ విజయవంతం...

విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సును విజయవంతం చేసిన మీ అందరికీ ధన్యవాదాలని ఈ సదస్సు ద్వారా వచ్చిన ఆత్మవిశ్వాసం నన్ను ఉప్పొంగేలా చేసిందని సీఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు మరింత వృద్ధిచెందేందుకు మేం కృతనిశ్చయంతో ఉన్నామని పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు నిర్వహించే కార్యకలాపాలకు మా నుంచి చక్కటి మద్దతు, సహకారం ఉంటుందని మీతో మా బంధం చాలా అమూల్యమైనదని రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి మరింత సానుకూల వాతావరణం కల్పించడానికి రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సు అద్భుతంగా ఉపయోగపడుతుందని అంతేకాదు ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలను రెట్టింపు చేయడానికి ఈ సదస్సు కల్పించిన వాతావరణం ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థ శరవేగంతో తిరిగి పుంజుకుందని కోవిడ్ మహమ్మారి విస్తరించి, ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైన పరిస్థితుల్లో కూడా అనేక రంగాలకు మా ప్రభుత్వం సమయాను కూలంగా ప్రోత్సాహం ఇచ్చిందని సుపరిపాలన, సమర్థవంతమైన విధానాలు ఆర్థిక వ్యవస్థకు రక్షణగా నిలవడమే కాకుండా ద్రవ్యలోటును నియంత్రణలో ఉంచిందని అంతేకాకుండా వ్యాపారాలు ప్రమాదంలో పడకుండా చూసిందని ఇదే సమయంలో పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారస్తులకు మరింత సానుకూల వాతావరణాన్ని కల్పించడానికి కోవిడ్ సమయంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించి ఒక మార్గాన్ని ఏర్పాటు చేశాంమని మౌళికసదుపాయాలను బలోపేతం చేయడమే కాకుండా, ఇంటర్నెట్, బ్రాడ్‌బాండ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి యువతలో నైపుణ్యాలను మరింత బలోపేతం చేశామన్నారు. అత్యంత కీలక సమయంలో ఈ సదస్సును నిర్వహించామని దేశీయ, విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించడంలో ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషిస్తున్నానన్నారు.

### 15 సెషన్లు- 100 మంది వక్తలు

ఈ సదస్సులో భాగంగా వివిధ రంగాలపై 15 సెషన్లు నిర్వహించామని 100 మందికిపైగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కున్న బలాలేంటో చెప్పారు. ఆటోమైబైల్, ఈవీ సెక్టార్, హెల్త్‌కేర్, మెడికల్ ఎక్విప్‌మెంట్, రెన్యువబుల్‌ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్‌అమ్మోనియా, అగ్రి ప్రాసెసింగ్ మరియూ టూరిజం తదితర రంగాలు ఇందులో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో సహకారంకోసం మరిన్ని అవకాశాలు అన్వేషించేందుకు యూఏఈ, నెదర్లాండ్స్, వియత్నాం, వెస్టన్ ఆస్ట్రేలియాలతో మరో నాలుగు సెషన్లు కూడా నిర్వహించామన్నారు. సదస్సులో భాగంగా మేం పెట్టిన ఎగ్జిబిషన్‌ఏరీనా ప్రత్యేకంగా అందర్నీ ఆకట్టుకుందని ఒక జిల్లా, ఒక ఉత్పత్తి (ఒన్ డిస్ట్రిక్ట్–ఒన్ ప్రొడక్ట్) థీమ్ ఆధారంగా 137 స్టాళ్లను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశామని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా ఈరెండు రోజులపాటు కేంద్రం మంత్రులు, విదేశీ ప్రతినిధులు, దౌత్యవేత్తలు, రాయబారులు, దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి చర్చలు జరపడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశాలన్నీ అత్యంత ఫలప్రదంగా సాగాయని పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

### 352 ఎంఓయూలు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు

రాష్ట్రంతో భాగస్వామ్యానికి సంబంధించి మేం చూపిన ధృఢమైన నిబద్ధత కారణంగా, సానుకూల వ్యాపార పరిస్థితులు కారణంగా ఈ రెండు రోజుల సదస్సులో రూ. 13,05,663 కోట్ల పెట్టుబడికి సంబంధించి 352 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వీటివల్ల 6,03,223 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

### ఎనర్జీ రంగంలోనే రూ.8.84లక్షల పెట్టుబడులు...

ఒక్క ఎనర్జీ రంగంలోనే రూ. 8,84,823 కోట్లకు సంబంధించి 40 అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నామని 1,90,268 మందికి దీనివల్ల ఉద్యోగాలు వస్తాయన్నారు.

### ఐటీ రంగంలో...

ఐటీ, ఐటీఈ రంగానికి సంబంధించి 56 ఒప్పందాలను కుదర్చుకున్నామని వీటి విలువ రూ.25,587 కోట్లు 1,04,442 మందికి ఉద్యోగాలు వస్తాయని టూరిజం రంగంలో 117 ఎంఓయూలు కుదుర్చుకున్నామన్నారు. రూ.22,096 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా 30,787 మందికి ఉద్యోగాలు వస్తాయి అన్నారు.

### రెన్యువబుల్ ఎనర్జీ- గణనీయంగా పెట్టుబడులు..

గణనీయమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్న రంగాల్లో ఒకటి రెన్యువబుల్ ఎనర్జీని నేను గట్టిగా చెప్పదలుచుకున్నాను. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి వస్తున్న పెట్టుబడులు పునరుత్పాదక శక్తికి సంబంధించిన క్లిష్టతలను పూర్తిగా తగ్గిస్తాయని శిలాజ ఇంధన ఆధారిత ఉత్పత్తికి విశ్వసనీయ ప్రత్యామ్నాయాన్ని చూపిస్తాయని కర్బన రహిత లక్ష్యంగా, గ్రీన్‌ఎనర్జీ దిశగా అడుగులేస్తున్న భారత్‌కు చక్కటి సహకారాన్ని అందిస్తాయన్నారు.

### మీ నమ్మకానికి ధన్యవాదాలు...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంమీద, రాష్ట్ర ప్రభుత్వంమీద మీ నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచినందుకు ధన్యవాదాలని ఎంఓయూలు కుదుర్చుకున్న వారంతా వీలైనంత త్వరగా తమ పెట్టుబడులతో రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరుతున్నానని సీఎం జగన్ అన్నారు. దీనికోసం అన్నిరకాలుగా రాష్ట్ర ప్రభుత్వం తోడుగా ఉంటుంది. మీ వ్యాపారాలు ప్రారంభించడానికి, పరిశ్రమలు పెట్టేందుకు వేగవంతంగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా సదుపాయాలను కల్పిస్తుందని వీటిని సాకారం చేసేందుకు ఒక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాల అధికారులు, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతివారం సమావేశమై ఈ సదస్సులో కుదిరిన ఒప్పందాలు అమలు దిశగా కృషి చేస్తుందని మీ రోజువారీ కార్యకలాపాల్లో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వాటిని ఈ కమిటీ పరిష్కరిస్తూ పెట్టుబడులు ఫలప్రదమయ్యేలా ఆటంకాలు లేకుండా చూస్తుందన్నారు.

### సదస్సు వేదికగా రూ.3841 కోట్ల విలువైన 14 యూనిట్లు ప్రారంభం...

ఈ సదస్సు వేదికగా ఇవాళ రూ.3841 కోట్ల విలువైన 14 పారిశ్రామిక యూనిట్లను ప్రారంభిస్తున్నామని దీనివల్ల 9,108 మందికి ఉద్యోగాలు వస్తున్నాయని కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లైమాటెక్, లారస్ ల్యాబ్, హేవెల్స్‌ఇండియా, శారదా మెటల్స్, అల్లాయిస్ తదితర కంపెనీలు ఈపెట్టుబడులను పెట్టాయని ఈ కంపెనీలను ప్రారంభించుకోవడం గర్వకారణమన్నారు.

### పరస్పర ప్రయోజనాల దిశగా....

రాష్ట్రంలో పెట్టుబడులను సాకారం చేయడం,పెట్టుబడులు పెట్టేవారికి సహకారం అందించ డంలో మా ప్రభుత్వం ఆలోచనా దృక్పథానికి ఇవాళ ప్రారంభం అవుతున్న యూనిట్లు ప్రతిబింబంలా నిలుస్తాయని ఇవాళ యూనిట్లు ప్రారంభిస్తున్న వారంతా మీ ప్రయాణాన్ని ముందుకు సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు. పెట్టబడిదారులకు ఆహ్వానం పలకడమే కాదు, వారికి మార్గ నిర్దేశం చేయడంలో, మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడంలో, నైపుణ్యం ఉన్న మానవ వనరులను అందించే చక్కటి వాతావరణం ఇక్కడ లభిస్తుందని వ్యాపారాల్లో ఉండే నష్టతరమైన క్లిష్టతలను తగ్గించడంలో, మీ పెట్టుబడులను సమర్థవంతంగా అమలు చేయడంలో ఇది తోడ్పడుతుందన్నారు. దీని వల్ల పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా మీకేకాదు, రాష్ట్రానికి కూడా పరస్పర ప్రయోజనకరంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై మీరు నమ్మకాన్ని ఉంచి, ఈ సదస్సును అద్భుతంగా విజయవంతం చేసినందుకు మీ అందరికీ మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సీఎం జగన్ అన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

చోడవరం మార్చి 4 ప్రభాతవార్త

చోడవరంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో చేరేందుకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులను ఏప్రిల్ నాలుగో తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు 40 సీట్లకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె శనివారం తెలిపారు.

### ప్రతిభ ఆధారంగానే ప్రవేశాలు

2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష 4వ తరగతి స్థాయిలో ఉంటుంది. తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు, సైన్స్ సోషల్ సబ్జెక్టులపై 50 మార్కులకు ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు ఉంటాయి. తెలుగు-పది, ఇంగ్లీష్ -పది, లెక్కలు- 15,పరిసరాల విజ్ఞానం ( సైన్స్, సాంఘిక శాస్త్రం)లలో-15 మార్కులు ప్రశ్నలు ఇస్తారు. పరీక్షకు రెండు గంటల సమయం కేటాయిస్తారు. విద్యార్థుల జవాబులను ఓఎంఆర్ షీట్‌లో గుర్తించాల్సి ఉంటుందన్నారు.

### దరఖాస్తు చేసుకోవడానికి అర్హతలు

గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతూ ఉండాలి. ఈ జిల్లాలోని ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నిరంతరాయంగా చదివి ఉండాలి. బీసీ ఈ బీసీ విద్యార్థులు సెప్టెంబర్ ఒకటి 2012 మొదలుకొని ఆగస్టు 31 2014 మధ్య జన్మించి, 9 నుంచి 11 సంవత్సరాల వయసు మధ్య వారై ఉండాలన్నారు. అదే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 9 నుంచి 13సం.ల వయస్సు వారై ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు/ సంరక్షణకుల సంవత్సర ఆదాయం ఏడాదికి లక్ష రూపాయలకు మించరాదన్నారు.

## మాధవ్‌కు ఓటు వేయాలంటూ బిజెపి విస్తృత ప్రచారం

మాడుగుల మార్చి 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మాడుగులతో పాటు మండలంలో గల వివిధ గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను ఉద్యోగులను ఉపాధ్యాయులను కలుస్తూ కరపత్రాలు అందజేస్తున్నారు. ఎమ్మెల్సీగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇప్పటికే మాధవ్ ఎంతో కృషి చేశారని, ఈ నేపథ్యంలో మరోసారి అవకాశం వస్తే కేంద్ర ప్రభుత్వం సహకారంతో విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తారని చెబుతున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.సంతోష్ సుబ్బలక్ష్మి, మండల బిజెపి అధ్యక్షుడు ఉందూరు రాజు, ఆ పార్టీ నాయకులు ఎస్ వెంకటరాజు, ఏం చాయారం పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో గన్నంరాజుకి ద్వితీయ బహుమతి

మాడుగుల మార్చి 4 ప్రభాతవార్త

జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన జాతీయ సేఫ్టీ గీతాల పోటీలో మాడుగులకు చెందిన గణంరాజు గిరిబాబు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం పొందారు. ఈ బహుమతిని జాతీయ కమీషనర్ వర్మ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సిఎండి అతుల్ భట్ చేతుల మీదుగా అందుకున్నట్లు గిరిబాబు తెలిపారు. ఈ జాతీస్తే సేఫ్టీ పాటలు పోటీలకు 300 మంది హాజరయ్యారని తెలిపారు. మాడుగులకు చెందిన గిరిబాబు జాతీయస్థాయి సేఫ్టీ గీతాల పోటీలో ద్వితీయ స్థానం పొందడం పట్ల గ్రామస్తులు పలువురు అభినందించారు.

# కేన్సర్ నుంచి కోలుకున్న బైడెన్

**వాషింగ్టన్, మార్చి 4:**అమెరికాఅధ్యక్షుడు జో బైడెన్‌కు చర్మ కేన్సర్ సంబంధిత చికిత్స జరి గింది. బైడెన్ ఛాతిపై గాయం రూపంలో ఉన్న కేన్సర్ కణజాలాన్ని వైద్యులు విజయవంతంగా తొలగించారు. ఫిబ్రవరిలో ఈ చికిత్స చేసినట్లు వెల్లడించారు. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగా ఛాతి చర్మం మీద ఓ కణతిని వైద్యులు గుర్తిం చారు. దానికి శరీర ఇతర భాగాలకు వ్యాపించే లక్షణం లేనప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా వైద్యులు తొలగించారు. దీని గురించి బైడెన్ వ్యక్తిగత వైద్యుడు కెవిన్ ఓ కొనార్ ఇచ్చిన నివే దిక వివరాలను శ్వేతసౌధం వెల్లడించింది. అలాగే ఇకపై దీనికి సంబంధించి ఆయనకు ఎలాంటి చికిత్స అవసరం లేదని తెలిపింది. బైడెన్ వార్షిక సాధారణ వైద్యపరీక్షలను ఫిబ్రవరి 16న నిర్వహిం చారు.ఇందులో ఆయన ఫిట్‌గా ఉన్నట్లు వైద్యులు అప్పట్లో వెల్లడించారు. బైడెన్ ఆరోగ్యంగా ఉన్నారు. ఆయన విధులను నిర్వర్తించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు అని వైద్య పరీక్షల అనంతరం తెలిపారు. ఇదిలా ఉండగా, మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేందుకు బైడెన్ సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ మేరకు ఆయన సతీమణి జిల్ ఇటీవల ఓ ప్రకటన చేశారు. ఆయన బరిలో ఉం టారని చెప్పారు.ఒకవేళ ఆయన మళ్లీ అధ్యక్ష ఎన్నికలకు దిగితే ఈ వైద్య పరీక్ష లనే పరిగణనలోకి తీసుకోనున్నారు.



# పెరుగుతున్న సముద్ర మట్టంతో చెన్నై, కోల్‌కతాకు రిస్క్

**చెన్నై, మార్చి 4:** పెరిగే సముద్రమట్టంతో ఈ శతాబ్దంచివరికి ప్రపంచవ్యాప్తంగా పలు తీర పట్టణాలకు పెద్దముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనం ఒకటి హెచ్చరిస్తోంది. నేచర్ క్లైమేట్ చేంజ్ మేగజైన్‌లో ఈ అధ్యయనం ఫలితాలు ప్రచురితమయ్యాయి. ఇప్పటి మాదిరే అధిక స్థాయిలో గ్రీన్‌హౌస్ గ్యాస్‌లను విడుదల చేస్తూ పోతే 2100నాటికి చెన్నై, కోల్‌కతా, యాంగాన్, బ్యాంకాక్, హోచి మించ్, మనీలా పట్టణాలు గణనీయమైన ముప్పు ఎదుర్కొంటాయని అధ్యయనం పేర్కొంది. వాతావరణ మార్పుల వల్ల సముద్రమట్టాల్లో హెచ్చుతగ్గులపై పడే ప్రభావంపై ఈ అధ్యయనం దృష్టిసారించింది. సముద్ర జలాల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సముద్రమట్టాలు పెరుగుతాయని చాలా కాలంగా శాస్త్రవేత్తలు భావిస్తూ వస్తున్నారు. సముద్ర జలాలు వేడెక్కితే వాటి పరిమాణం విస్తరిస్తుందన్నది వీరి నమ్మకం. అలాగే అధిక ఉష్ణోగ్రతలకు మంచు ఫలకాలు కరగడం కూడా సముద్రమట్టాలు పెరిగేందుకు దారితీస్తుందని నమ్మేవారు. కానీ తాజా అధ్యయనంలో భాగంగా, ఎల్‌నినో తదితర వాటి వల్ల సముద్ర మట్టాలలో వచ్చే హెచ్చుతగ్గులను శాస్త్రవేత్తలు పరిశీలించారు. సముద్ర అంతర్గత వాతావరణ వైవిధ్యంలో వచ్చే మార్పులతో కొన్ని ప్రాంతాల్లో సముద్ర మట్టంఇప్పుడున్న దానితో పోలిస్తే 20-30శాతం పెరుగుతుందని తెలుసుకున్నారు. దీని వల్ల పెద్ద ఎత్తున వరదలు రావచ్చని అంచనా వేస్తున్నారు. ఒక్క మనీలానే తీసుకుంటే 2006తో పోలిస్తే 2100 నాటికి వరదలు 18 రెట్లు పెరుగుతాయని అధ్యయనం పేర్కొంది.

# సమ్మిట్ గొప్ప సక్సెస్

≫ చిన మూడు న్నర సంవత్సరాలలో పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు పారిశ్రామిక రంగంలో చేపట్టిన సంస్కరణలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన భరోసా ఈ సదస్సు వేదికపై నుంచే పారిశ్రామికవేత్తలు వివరించడం తమకెంతో ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంపై తమకు నమ్మకం ఉందని పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమని మంత్రి వివరించారు. ఈ సదస్సు ద్వారా పారిశ్రామిక పెట్టుబడులను రెండు లక్షల కోట్ల నుంచి ప్రారంభించాలని నిర్ణయించామని, ఐదారు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తాయని భావించామని కానీ 13 లక్షల కోట్ల రూపాయలకు పైబడి పెట్టుబడులు రావడం వెనుక ముఖ్యమంత్రి కృషి చాలా ఉందని ఆయన అన్నారు. వచ్చిన పెట్టుబడులపై పెద్దఎత్తున పబ్లిసిటీ చేసుకొనే కాన్నా మన పరిపాలన, పారిశ్రామిక సంస్కరణలు పరిశ్రమలకు మనం అందిస్తున్న సహాకారం గురించి మాత్రమే ప్రజలకు తెలియపరచాలని సీఎం సదేపదే చెప్పారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ సదస్సులో 48 దేశాలకు చెందిన సుమారు వందమంది వివిధ అంశాలపై చర్చించారని ఆయన చెప్పారు. మరో 40 దేశాల్లో చెందిన 6వందలమంది ప్రతినిధులు వర్చువల్‌గా సదస్సులో మా ఆలోచనలను తెలియజేశారని అని చెప్పారు. ప్రస్తుతం జరిగిన ఒప్పందాలు 90 శాతం వరకు గ్రౌండ అయ్యేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వ ంలో పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమల శాఖ డైరెక్టర్ తదితరులతో ఒక కమిటీ వేశారని వారానికి ఒకసారి ఈ కమిటీ సమావేశమై ఎంఓయూలు ఏ మేరకు అమలు జరుగుతున్నాయో పర్యవేక్షించాలని చెప్పినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ల్యాండ్ బ్యాంక్‌కు పరిశ్రమలకు సిద్ధంగా ఉంచామని, ఇంకా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వర్వలోనే ప్రకటించనున్న నూతన పారిశ్రామిక విధానం కూడా పారిశ్రామికవేత్తలకు మరింత సౌకర్యంగా ఉండొచ్చు అని ఆయన చెప్పారు.

## శ్రీగౌరీశంకరుల జాతర మహోత్సవం

పాయకరావుపేట రూరల్, మార్చి 4 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో శ్రీగౌరీశంకరుల జాతర మహోత్సవం సంధర్భంగా గౌరీశంకరులను జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోటనగేష్ శనివారం దర్శించుకున్నారు. జాతరలో జరిగిన సంభరాలను తోట వీక్షించారు. ప్రతిఏటా శ్రీగౌరీశంకరులు జాతరమహోత్సవం కన్నులపండుగగా జరుగుతుందన్న సంగతి తెలిసిందే. సుధీరప్రాంతాలనుంచి సైతం భక్తులు అశేష సంఖ్యలో విశేషంగా గౌరీశంకరులను దర్శించుకుంటారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా అన్నిఏర్పాట్లు చేశారు.

## మరోఆరునెలలు పిఏసిఎస్‌చైర్మన్‌గా గజ్జయ్యదొర

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త

కొయ్యూరు పిఎస్‌సిఎస్ అధ్యక్షుడుగా మరో ఆరునెలలుపాటు ప్రస్తుత అధ్యక్షుడు అప్పనగజ్జయదొరనే కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. ఈమేరకు శనివారం సంభంధిత సహాకారసంస్థ అధికారులు ఆదేశాలు చేసినట్టు తెలుస్తోంది. గతరెండు దఫాలుగా అప్పనగజ్జయదొరనే పిఏసిఎస్ అధ్యక్షుడుగా నియమిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈదఫా వైసిపి మాజీమండలాధ్యక్షుడు సుమర్ల సూరిబాబుకు ఈ అవకాశం కల్పించేందుకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినవిషయం తెలిసిందే. అయితే నూతనంగా నియమింపబడిన సుమర్లసూరిబాబు ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదు. అయితే అనివార్యకారణాలతో మరలా ఆరునెలలపాటు గజ్జయదొరను కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీచేయడం చర్చనీయాంశమైంది.

## అధికారులు చిత్తశుద్దితో పనిచేస్తేనే ఫలితాలు

### అలసత్వంవహిస్తే సహించం-సర్వసభ్యసమావేశంలో ఎంపిపి,జెడ్పీటిసి

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త

అధికారులు చిత్తశుద్దితో పనిచేస్తేనే ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధపధకాలు ప్రజలకు అందుతాయని, అప్పుడే నిజమైన ఫలితం ఉంటుందని ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు అభిప్రాయపడ్డారు. శనివారం స్థానికమండలపరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో మండలపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వివిధ ప్రభుత్వశాఖల అధికారులు ఆయాశాఖలవారీగా చేపట్టిన, చేపట్టబోతున్న పనులను వివరించారు. దీనిపై కొంతమంది సర్పంచులు, ఎంపిటిసిలు అభ్యంతరం వ్యక్తంచేస్తూ, అధికారులను నీలదీసారు. గతకొన్ని సర్వసభ్యసమావేశాల్లో చెప్పిన పనులనే అధికారులు మరలా,మరలా చెబుతూ మోసంచేస్తున్నారని, నిజానికి అధికారులు సమస్యల పరిష్కారానికి ఎటువంటి శ్రద్ధచూపడంలేదంటూ కొంతమంది సర్పంచులు, ఎంపిటిసిలు అసహనం వ్యక్తంచేసారు. అధికారుల నిర్వాకంవలన తాము ప్రజల్లో తిరగలేకపోతున్నామని, అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని విచారం వ్యక్తంచేసారు. దీనిపై కలుగచేసుకున్న ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు మాట్లాడుతూ-ఎట్టిపరిస్థితుల్లోనూ అధికారులు విధుల్లో నిర్లక్ష్యంవహించరాదని, నిర్లక్ష్యంవహిస్తున్న అధికారులను ఉపేక్షించేదిలేదని అన్నారు. వైసిపిప్రభుత్వం ఎన్నో అభివృద్ధి,సంక్షేమపధకాలను చేపడుతూ, వాటి అమలుకు రూ.కోట్లలో వెచ్చిస్తోందని, అటువంటప్పుడు అధికారుల నిర్లక్ష్యంతో ఆ పధకాలకు ఫలితం ఉండకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేసారు. మండలంలోని వైద్యాధికారులు,వైద్యసిబ్బంది పిహెచ్‌సిలకు వచ్చిన రోగులపట్ల శ్రద్ధకనబర్చాలన్నారు. రోడ్లుఉన్న గ్రామాలకు బస్సుసౌకర్యం కలిగించేలా చర్యలుచేపట్టాలని ఆర్టీసి అధికారులను కోరారు. విద్యుత్‌లేని గ్రామాలకు వెంటనే విద్యుదీకరణపనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్ఎంఐ, ఐసిడిఎస్, విద్య,వ్యవసాయ,హార్టీకల్చర్, వెలుగు, ఎన్‌ఆర్‌ఇజిఎస్, ఫారెస్టు తదితరశాఖల వారీగా చేపడుతున్న పనులను ఆయాశాఖల అధికారులు వివరించగా, అక్కడక్కడా ప్రజాప్రతినిధులు కొన్ని అభ్యంతరాలను వ్యక్తంచేసారు. పెదమాకవరంలో నూతనంగా పిహెచ్‌సి మంజూరుకానున్నట్టు వైద్యాధికారిణి డా.మనోజ్ఞ తెలిపారు. కాగా అధికారులకు సమస్యలను విన్నవించినా ఫలితం ఏమీలేదంటూ కొంతమంది సర్పంచులు, ఎంపిటిసిలు సమస్యలను లేవనెత్తడానికి ఆసక్తికనబర్చలేదు. ఆర్అండ్‌బిశాఖ అధికారులు గైర్హాజర్ అవడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మేరీరోజ్, డిటి సీతారామ్, వ్యవసాయాధికారిణి కృష్ణవేణి, ఇఓపిఆర్డీ ఆర్‌పినాయుడు, ఎస్ఎంఐజెఇ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ, ఎంఇఓ బోడంనాయుడు, హౌసింగ్‌ఎయి పాపాయమ్మ, వెలుగుఎపిఎం శ్రీనివాసరావు, ఎన్‌ఆర్‌ఇజిఎస్‌ఎపిఓ రాజు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, ఎంపిటిసిలు బిడిజనఅప్పారావు, మల్లికార్జున్, మాధవరావు, సర్పంచులు ముసిలినాయుడు, నత్తూరుసోమన్నదొర, పీటాసింహాచలం, దడాలరమేష్, త్రినాథ్‌పడాల్, పలువురు కార్యదర్శులు, ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## ఎండలు బాబోయ్... ఎండలు - హడలిపోతున్న జనాలు

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

వేసవి ప్రారంబంలోనే ఎండలు చూసి జనాలు బెంబేలెత్తుపోతున్నారు. ఉదయం 8 గంటలు వరకూ కొద్దిగా చలిఉంటుంది. 12 గంటలు దాటితే విపరీతమైన వేడితో గాలులు వీయడంతో ప్రయాణం చేసేవారు కళ్ళ నుండి వేడి వస్తోందని ప్రయాణికులు అంటున్నారు. జనాలు నాలుగు గంటలు వరకూ ఇళ్ళకే పరిమితమయ్యే పరిస్థితి కొనసాగుతుంది. మద్యాహ్నం నుండి సాయంత్రం మూడు గంటలు వరకూ రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాబోయే వేసవిలో పరిస్థితి ఇంక ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురౌతున్నార

# వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందాం

మందస, మార్చి 4 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ అధినేత సిఎం జగన్మోహన్‌రెడ్డి నియమించిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ఎమ్మెల్సీ అభ్యర్థి మానవతావాది సీతంరాజు సుధాకర్‌ను 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మంత్రి డాక్టర్ అప్పలరాజు ఆదేశాలు మేరకు మందస ఉద్దానం ప్రతి పంచాయతీల్లో జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్‌తో పాటు ఎంపీపీ డొక్కరి దానయ్య, బాలిగాం పిఎసిఎస్ చైర్మన్ సొర్ర ఢిల్లేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దున్న హరికృష్ణ, యువజన కార్యకర్త ఈశ్వర్‌తో కలిసి పాల్గొన్నారు.

# ఆర్మీ హవల్దార్ సహాయంతో...



మందస, మార్చి 4 ప్రభాతవార్త

మండలంలో దున్నవూరు పంచాయతీ పరిధిలో గల నల్లూరి గ్రామంలో ఆర్మీ హవల్దార్ ఉత్తర రుద్రయ్య సుమారు 15 వేల రూపాయల ఆర్థికసాయంతో ఇండియన్ ఆర్మీ వ్యవస్థాపకుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని సొంత గ్రామంలో నల్లూరులో నెలకొల్పారు. ఇండియన్ ఆర్మీలో హవల్దార్‌గా పని చేస్తున్న రుద్రయ్యకి చిన్నతనంలో నేతాజీ అంటే ఎంతో ఇష్టమని అందుకని కష్టపడి ఆర్మీలో చేరాను అన్నారు. మందస మండలంలో చిన్న గ్రామమైనప్పటికీ అన్ని విధాలుగా గ్రామం అభివృద్ధి చెందిందని గ్రామ పెద్దలు మరియు యువకులు తెలియజేశారు. ప్రస్తుతం రుద్రయ్య సేవలు దేశానికి మరియు గ్రామానికి మరువలేనివని గ్రామపెద్దలు అబ్బాయికి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం రుద్రయ్య జమ్ము కాశ్మీర్‌లో పని చేస్తున్నారు.

# 'రోజు మీతో పాటు వెళ్తుంది' అనే ట్యాగ్‌లైన్‌తో స్టేఫ్రీ ప్రచారం

అరసవిల్లి, మార్చి 4 ప్రభాతవార్త

మహిళల రుతు క్రమ పరిశుభ్రతలో భారతదేశంలోని ప్రముఖ బ్రాండ్‌లలో ఒకటి ఈ రోజు బాలీవుడ్ సూపర్‌స్టార్, ప్రముఖ యూత్ ఐకాన్ కియారా అద్వానీని బ్రాండ్ అంబాసిడర్‌గా ఉందని డిడిబి ముద్రా బృందం చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ రాహుల్ మ్యాత్యూ తెలిపారు. మహిళా సాధికారత కోసం స్టేఫ్రీ సెక్యూర్ ఎక్స్ ఎల్ దాని ప్రత్యేకమైన లీక్‌లాక్ సాంకేతికతతో 12 గంటల వరకు లీకేజీ రక్షణను అందిస్తోందన్నారు. ఇది మహిళలకు ప్రతి క్షణాన్ని మెరుగుగా చేసుకునే అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

ఆమదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త



మహిళలకు నేడు న్యాయస్థానాల ద్వారా అమలవుతున్న అన్ని రకాల చట్టాలపై అవగాహన అవసరమని, జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.మణి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎపిఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య వారు నిర్వహించిన మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని నేడు అమలవుతున్న చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ న్యాయవాది సేపాన గోవిందరావు సివిల్, క్రిమినల్, కుటుంబ, ఆస్తి చట్టాల గురించి వివరించారు. ఎపిఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి హక్కులతో పాటు కొన్ని తప్పక నెరవేర్చాల్సిన బాధ్యతలు ఉంటాయని కుటుంబంలో గాని, సమాజంలో గాని ఇతరులకు ఇబ్బంది లేకుండా మన హక్కులను మనం కాపాడుకోవల్సిన బాధ్యత ఉంటుందని తెలిపారు. సమాజంలో సామరస్యంగా, పరస్పర అవగాహనతో, చర్చల ద్వారా సున్నితంగా సమస్యలను పరిష్కారం చేసుకోవడం అత్యుత్తమమని తెలిపారు. సీనియర్ న్యాయవాది తమ్మినేని అన్నంనాయుడు మాట్లాడుతూ కార్మిక, కర్షక అనుబంధ చట్టాల గురించి వివరించారు. మరో న్యాయవాది హనుమంతు అచ్చునాయుడు ట్రాఫిక్, వినియోగదారుల చట్టాలను వివరించారు. తదనంతరం ఫుడ్ ఎగ్జిబిషన్‌లో మహిళలు స్వయంగా వండి తెచ్చిన తినుబండారాలను టేస్ట్ చేసి, జడ్జి ఆనందంతో అందరికీ ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు తమ్మినేని ధనలక్ష్మి, బొడ్డేపల్లి వేణమ్మ, రేణుక, కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, విఓఎలు, మండలంలో గల అన్ని గ్రామ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఆమదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త



రాష్ట్రంలో నానాటికీ తీవ్రమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల ధృక్పదంతో వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి.కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో భాగంగా ఎపి జెఎసి అమరావతి కార్యాచరణపై శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయానికి వచ్చేసిన ఆయన కమిషనర్ కె.అప్పలనాయుడు (పూ.అ.భా)ను, ఉద్యోగులను కలిసి మద్ధతు కోరారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉద్యోగ సమస్యల పరిష్కారంలో భాగంగా స్వయంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలే అమలుకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగమేనని అలాంటి ఉద్యోగుల న్యాయపరమైన సమస్యల పరిష్కారంలో తాత్సారం సమంజసం కాదన్నారు. తమ సమస్యలు పరిష్కారంలో ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ ఏ రోజూ ప్రభుత్వ విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వర్తిస్తున్నామని గుర్తు చేశారు. ఇది గమనించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ సమస్యల పరిష్కారానికి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకారం నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ దిశగా అందరు సంఘీభం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాయుదుబాబు, మేనేజర్ బి.లక్ష్మీనారాయణ, టిపిఎస్ హెచ్.వి.సత్యనారాయణ, ఆర్ఐ డి.రామారావు, కె.వి.సుబ్రహ్మణ్యం, అకౌంటెంట్ ఎ.సాయిరాం, బి.శ్రీనివాసరావు, ఎస్.హరీష్, జె.శ్రీనివాసరావు, పద్మనాభం, హరిబాబు తదితర వార్డు సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

ఆమదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ పి.నాగారాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు 250 పైబలుకు చెరువులు ఉన్నాయని వాటిలో నగానికి గాను ఇప్పటికే కబ్జా అయ్యాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే పట్టణంలోని మున్సిపాలిటీలో నిర్మించిన కూరగాయల మార్కెట్ ముందు భాగాన అధికార పార్టీ కార్యకర్తలు స్థలాలను ఆక్రమించి బడ్డీలను ఏర్పాటు చేశారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆక్రమించి ఏర్పాటు చేసిన బడ్డీలను ఇప్పటికే అద్దెలకు కూడా ఇచ్చేసారని వాటిని వెంటనే అక్కడి నుంచి తొలగించాలని కోరారు. సుమారు 20 సంవత్సరాలుగా అదే స్థలంలో తోపుడు బళ్లను ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్న పేదలను తొలగించి ఆక్రమణదారులు బడ్డీలను ఏర్పాటు చేశారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కాలువలపై బడ్డీలను ఏర్పాటు చేయడం వలన మురుగునీరు పోయే దారి లేక దోమలు విజృంభించి ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. సాధ్యమైనంత విన్న అటిడి బడ్డీలను వెంటనే తొలగించాలని కమిషనర్ అప్పలనాయుడుకు ఆదేశించారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు ఆర్డి నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

# పన్ను బకాయిలను చెల్లించండి

ఆమదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త

పురపాలక సంఘానికి బకాయిపడిన పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విశాఖపట్నం రీజియన్ పుర పరిపాలనా ప్రాంతీయ సంచాలకులు పి.నాగరాజు కోరారు. వారిక తనిఖీలలో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురపాలకల్లో రోజురోజుకు పెరిగిపోతున్న పన్ను బకాయిలతో అభివృద్ధికి విఘాతం కలుగుతుందన్నారు. పరిశీలనలో భాగంగా వేసవి త్రాగునీటి ఎద్దడిపై తీసుకొనున్న కార్యాచరణను కమిషనర్ కె.అప్పలనాయుడు (పూ.అ.భా)ను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, వీధిలైట్ల నిర్వహణ క్రమబద్ధీకరించాలని, అక్రమ కట్టడాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. సందర్శనలో భాగంగా స్థానిక కంపోస్ట్ యార్డును పరిశీలించారు. యార్డులో చెత్త నిర్వహణపై అనుసరించాల్సిన పద్ధతులపై సూచనలు చేశారు. పరిశీలనలో ఎఇ బి.శ్రీజన, టిపిఎస్ హెచ్.వి.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మా సొమ్ము తిరిగివ్వండి



పాతపట్నం, మార్చి 4 ప్రభాతవార్త

పాతపట్నంలోని సహారా ఇండియా కార్యాలయాన్ని ఖాతాదారులు శుక్రవారం ముట్టడించారు. తాము డిపాజిట్ చేసిన డబ్బును తక్షణమే వడ్డీతో పాటు చెల్లించాలని డిమాండ్ చేశారు. పాతపట్నంకు చెందిన ఖాతాదారులు అలాగే సహారా ఇండియా ఏజెంట్లు వివిధ రూపాల్లో డిపాజిట్లు చేశారు. అయితే ఇందులో చాలా మందికి మెచ్యూరిటీ సమయం దాటిపోయినటికి చెల్లింపులు చేయకపోవడం, డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకపోవడంతో సిబ్బందిని నిలదీశారు. తాము రోజు కూలి చేసుకుంటూ పొదుపు చేసుకున్న సొమ్మును ఇలా చేయడం ఏంటని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం సిబ్బంది సరైన సమాధానం చెప్పక పోవడంతో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. సమయానికి సహారాకు అందివ్వని సహారా డిపాజిట్లు సొమ్ము అవసరానికి అనార్యోగ పరిస్థితులు, వివాహ సందర్భాల్లో అనేక ఇక్కట్లకు గురవుతున్నామని ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. ఇదిలా ఉండగా దీనిపై సహారా ఉద్యోగులు వివరణ ఇస్తూ సహారా సమస్య న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉందని తాము ఏమీ చేయలేమని తెలిపారు.

# గౌరవ ప్రదంగా సిఎంను కలిసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మార్చి 4 ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 కార్యక్రమంలో ప్రముఖ ప్రభుత్వ పారిశ్రామిక దిగ్గజాలతో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా హోటల్ రాడిసన్ బ్లూ నందు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి ముఖ్యమంత్రిని గౌరవప్రదంగా కలిశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు పరిధిలు దాటితే కేసులు తప్పవు

పాతపట్నం, మార్చి 4 ప్రభాతవార్త



పాతపట్నం మండలం రొంపివలస గ్రామానికి చెందిన తోట చిన్నారావు అనే వ్యక్తి ఇటీవల కొంత డిపాజిట్ కట్టి ఫైనాన్స్‌పై ద్విచక్ర వాహనం కొనుగోలు చేశాడు. వారి ఇంటి వద్ద పార్కింగ్ చేసి ఉంటే అతను లేని సమయంలో పోలీసులమని చెప్పి చిన్నారావు తల్లికి తప్పుడు సమాచారం ఇచ్చి వాహనాన్ని ఎత్తుకుపోయారు. చిన్నారావు అయోమయంలో పడ్డాడు. వాహనం ఎలా పోయిందో ఆరా తీశాడు. విషయం తెలుసుకుని తనకు జరిగిన అన్యాయాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయగా ఎస్సై ఎన్.కామేశ్వరరావు కేసు నమోదు చేశారు. ఆ ఫైనాన్స్ కంపెనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు రవీంద్ర, సురేష్, భాస్కరరావులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఫైనాన్స్ కంపెనీ వారు ముందుగా నోటీసు ఇచ్చి వాహనదారులకు తెలిపి వాహనాలు తీసుకు వెళితే సమస్య లేదని, వ్యక్తులు లేనప్పుడు ఆ ఇంటి మహిళలు ఉన్నప్పుడు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా వాహనాలు తీసుకెళ్తే దొంగతనం చేసిన సెక్షన్ కింద కేసులు నమోదు అవుతాయని ఫైనాన్స్ కంపెనీ వారికి ఎస్సై హితవు పలికారు

# పలు చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన

మెళియాపుట్టి, మార్చి 4 ప్రభాతవార్త




విద్యార్థిని, విద్యార్థులు ఉమెన్ ట్రాఫికింగ్, బాల్య వివాహాలు, గృహహింస నిరోధక చట్టాలపై తెలుసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి హరిత అన్నారు. ఆమె మెళియాపుట్టి దుఃఖ రాజన్నరెడ్డి ప్రభుత్వ కళాశాల జాడుపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి వాళ్ల విషయాలను తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు జాగ్రత్తలు తీసుకుని సమాజంలో మెలగాలని అన్నారు. మాట్లాడే మనుషుల తీరు తెలుసుకుని ప్రవర్తించాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్రభావం, ఇతర అంశాలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జీవిత భాగస్వామిని ఎంచుకునే సమయంలో మీ యొక్క ఆలోచన విధానం కుటుంబ పరిస్థితులను వారికి తెలియచెప్పాలని అనంతరం వివాహానికి సిద్ధమవ్వాలని అన్నారు. అటువంటి జాగ్రత్తలు వహించకపోతే జీవిత భాగస్వామితో సమస్యలు ఎదుర్కోవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, మెళియాపుట్టి ఎస్సై టి.రాజేష్, న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు, కళాశాల ప్రిన్సిపాల్ వైకుంఠరావు, తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

సోంపేట, మార్చి 4 ప్రభాతవార్త



పట్టభద్రుల శాసన మండలి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామంలో స్థానికసర్పంచ్ ప్రతినిధి బైపల్లి కామేశ్వరరావు ఎంపిటిసి ప్రతినిధి పుక్కళ్ల కూర్మారావు కోరారు. ఈ మేరకు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాల సిబ్బందిని మరియు గ్రామంలో పట్టభద్రులను కలిసి సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైపల్లి పాపారావు, బైపల్లి హరి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవిని విజయ పథంలో నడిపించండి

కవిటి, మార్చి4ప్రభాతవార్త:

పట్టబ ద్రుల బరిలో ఎంఎల్‌సి అభ్యర్థిగా బరిలో ఉన్న వేపాడ చిరంజీవిని విజయ పథంలో నడిపించి శాసనమండలికి పంపించాలంటూ మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,బిసి సెల్ ప్రతినిధి కొర్రాయి వాసుదేవరావుతోపాటు పలువురు తెలుగుదేశంప్రతినిధులు ముక్తకంఠంతో పిలుపు నిచ్చారు.ఈమేరకు శనివారంనాడు మండలం కవిటిపంచాయితీ రామయ్యపుట్టుగ,ప్రగడపుట్టుగ గ్రామాల్లో పట్టబద్రులకు కలిసి తమ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించి చిరంజీవిని గెలిపించాలంటూ కోరారు.నీతికి,నీజాయితీకి మారుపేరుగా నిలుస్తూ ఎందరో విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దిన వ్యక్తి బలపరచాలంటూ కోరారు.ఈ కార్యక్రమములో మండల కార్యదర్శి బెందాళం తిరుమల,బదకల ప్రసాద్,బెందాళం గిరి,శివ,మిన్నారావు,దుద్ది రమణలతోపాటు పలువురు దేశంనేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎపిజివిబితో గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు

కవిటి, మార్చి4ప్రభాతవార్త:



ఎపిజివిబితో గ్రామీణ ప్రజలకు మెరుగైన బ్యాంకు సేవలు అందిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ గౌతమ్ అన్నారు. ఈమేరకు శనివారంనాడు మండలం దుగానపుట్టుగ పంచా యితీ దుగానపుట్టుగ గ్రామములో స్థానిక సర్పంచ్ దుగాన భద్రాచలం సమక్షంలో బ్రాంచ్ మేనేజర్ గౌతమ్ ఎపిజివిబి సేవలకు సంబందించి ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.ఈ సందర్భముగా బిఎం గౌతమ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మా బ్యాంక్ విశేష సేవలు అందిస్తుందని భీమా సౌకర్యంతోపాటు తక్కువ వడ్డీకే ఋణాలు అలానే వివిద సౌకర్యాలు అందిస్తుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమములో సిబ్బంది దుగాన సంధ్య,దుగాన మంజులత,అలానే వార్డు మెంబర్లు,మహిళలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపు కోసం చైర్‌పర్సన్ విస్తృత ప్రచారం

ఇచ్ఛాపురం, మార్చి 4 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి విస్తృత ప్రచారం చేస్తున్నారు. 12, 13 వార్డుల పరిధిలో బెల్లుపడలో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ సాలిన ఢిల్లీ, కౌన్సిలర్ ప్రతినిధులు బుడ్డెపు త్రినాథ్, నీలాపు ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు. రెండు వార్డుల పరిధిలో 83 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిశారు.

# రోగి కుటుంబానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, మార్చి 4 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి రత్తకన్నకు చెందిన సతివాడ హేమంబరరావు పక్షవాతానికి గురి కావడంతో అతని కుటుంబానికి స్వేచ్ఛావతి ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ 5వేల రూపాయలు ఆర్థికసాయం అందించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగాల శ్రీనివాస్‌రెడ్డి, చిలకలపూడి కృష్ణారావు, ధర్మారావు, యోగి, కాయ శ్రీను, చౌదరి శ్రీను, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశమివ్వండి స్థానిక సంస్థల సమస్యలపై పోరాడుతా

పాలకొండ, మార్చి 4 ప్రభాతవార్త



ఒక్క అవకాశమిస్తే స్థానిక సంస్థల సమస్యలపై ప్రశ్నించి, పోరాడుతానని స్థానిక సంస్థల టిడిపి ఎంఎల్‌సి స్వత ంత్ర అభ్యర్థి, భూర్జ మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆనెపు రామక్రిష్ణ పేర్కొన్నారు. శనివారం పాలకొండ విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అత్యధికంగా వున్న తూర్పు కాపులను అధికార పార్టీ నాయకులు విస్మరిండంతోనే తమ పెద్దల సూచనతో స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ బరిలో నిలిచానన్నారు. స్థానిక సంస్థల ఎంఎల్‌సి అంటే నామినేటెడ్ పదవి అయిపోయిందని, తాను పోటీ చేయకుంటే అసలు ఈ ఎన్నికలు ఉన్నాయన్న సంగతే లోకానికి తెలియదన్నారు. తాను తూర్పుకాపు తరపున పోటీ చేసినా బడుగు, బలహీన వర్గాల తరపున పోరాటం కొనసాగిస్తానని స్పష్ట చేశారు. స్థానిక సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నాయని, సర్పంచ్‌లు కీలుబొమ్మలుగా మారిపోయారని, తాను పంచాయతీరాజ్ ఛాంబర్ మెంబర్‌గా వున్న సమయంలో తెలుసుకోగలిగానన్నారు. తనకు అవకాశం కల్పిస్తే అసెంబ్లీలో ఈ సమస్యలపై గళమెత్తుతానని తెలిపారు. ఈ సందర్భంగా పాలకొండ మండలంలోని ప్రతి ఒక్క ఎంపిటిసి, సర్పంచ్‌లను, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లందరినీ ఇంటింటికీ వెళ్లి ప్రచార కార్యక్రమం చేపట్టామని, తనకు మొదటి ప్రాధాన్యత ఓటు కల్పించమని అభ్యర్థించినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో తూర్పుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు కొమరాపు శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది లోలుగు రాజశేఖరం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నగరపంచాయతీ ఆశీలు పాట ఖరారు

పాలకొండ, మార్చి 4 ప్రభాతవార్త

పాలకొండ నగరపంచాయతీ ఆశీలు పాట ఖరారైనట్టు నగరంపంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం పాట కమిషనర్ సమక్షంలో నిర్వహించారు. ఆశీలు, వారపు సంతలు, చెట్ల ఫలసాయం, కబేళా, రోడ్డు మార్జిన్ల వ్యాపారుల రోజువారి కలెక్షన్ వసూలు చేసుకునేందుక 01.04.2023 ఏడాది నుండి 31-03.2024 వరకు రెండవ పిలుపు జరిగింది. ఈ పాటలో జన్నెల మురళీమోహన్ 7 లక్షల 77వేల రూపాయలకు పాడగా ఇద్దుబోయిన మహేష్ 7 లక్షల 80 వేల రూపాయలకు పాడి పాటను దక్కించుకున్నారు. సదరు పాట మొత్తం గత మూడు సంవత్సరముల కిస్తీ సరాసరి సుమారు 30 శాతం అదనంగా వచ్చిందని కమిషనర్ తెలిపారు. కౌన్సిల్ ఆమోదం మేరకు ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని, ఆసీలు వసూళ్లు నగర పంచాయతీ నియమావళిని అనుసరించి పాటదారులు చేపట్టాలని సూచించారు. నిబంధనల మేరకు పాట మూడునెలల కిస్తును లక్షా 95 వేల రూపాయలను ఈనెల చివరినాటికి చెల్లించాలని అలాగే 01.04.2023 నుండి వసూళ్లు చేసుకోవచ్చున్నారు.

# రేపు వీరఘట్టంలో ఉచిత నేత్ర శిబిరం

వీరఘట్టం, మార్చి 4 ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీ సోమవారం వీరఘట్టం మండలం సత్యసాయి మందిరంలో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించనున్నట్టు వీరఘట్టం సత్యసాయసేవాసమితి, బద్దుమాసంగి ప్రగతి సేవాసొసైటీ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 1గంట వరకు నిర్వహిస్తున్న శంకర్‌ఫౌండేషన్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో జరగనున్న ఈశిబిరంలో కంటిపరీక్షలు చేసి సర్జరీలకు ఎంపికైన వారిని ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తారన్నారు. అలాగే ఆసుపత్రిలో ఉచిత బోజనసదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు. కంటిపరీక్షల కోసం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డుతోపాటు వారి ఆధార్‌కార్డులు తప్పనిసరిగా తీసుకు రావాలన్నారు. ఆసుపత్రికి తీసుకువెల్లేందుకు ప్రయాణసదుపాయం కూడా కల్పించామని, సదరు శిబిరాన్ని వినియోగించుకోవాలని శంకర్‌ఫౌండేషన్ క్యాంప్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటరమణ తెలిపారు. మిగిలిన వివరాలకు 9440492206, 9666823211,7995455049 నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.



శ్రీకాకుళం వార్త

# మహిళకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త



మహిళకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టంలో ఉందని జాతీయ మహిళా కమిషన్ ద్వారా శిక్షణ పొందిన సీనియర్ న్యాయవాది డి.విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల న్యాయసేవాసంఘం మరియు జాతీయ మహిళ కమిషన్ వారు సంయుక్తంగా స్థానికమ ండల పరిషత్ సమావేశ మందిరంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ నెల 4 నుంచి 11 వరకు మహిళ దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహి స్తున్నామని అందులో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలపై జూనియర్ సివిల్ జడ్జి నరసన్నపేట ఇన్‌చార్జ్ అధ్యక్షులు మండల న్యాయసేవా సంఘం సి.హరిప్రియా కోటబొమ్మాళి వారి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. న్యాయవాది డి.సరళకుమారి మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమానహక్కు పొందే హక్కు ఉందని అలాగే బాధ్యతలు కూడా పంచుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్ మాట్లాడుతూ మహిళలు భూదేవి అంత సహనశీలులని కాని వారు ఆడపిల్ల అయిన, మగపిల్లాడు అయినా సమానంగా పెం చాలని ఆయన కోరారు. ఈ సదస్సులో రిటైనేర్ న్యాయవాది వాన నేతాజీరావు, సీనియర్ న్యాయవాది టి. అర్జునరావు, ఎపిఎం కె.రాము, ఎఎస్సై కె.మన్మధరావు, తదితర అధికారులు, మహిళలు పాల్గొన్నవారిలో ఉన్నారు

# పొగాకు లద్దెపురుగు నివారణకు తగు మందును వినియోగించాలి

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త



వేరుశనగ పంటపై పొగాకు లద్దెపురుగు ఎక్కువగా ఆశించే అవకాశం ఉందని దాని నివారణకు తగు మందును రైతులు వినియోగించుకోవాలని టెక్కలి ఎడిఈ డి.వి.తిరుమలరావు కోరారు. శనివారం మండలంలోని పెద్దబమ్మిడి గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంపై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రబీ సీజన్‌లో మండలంలో 3500 ఎకరాల్లో వేరుశనగ పంట రైతులు వేయడం జరిగిందని, ముఖ్యంగా కె-6 రకంను సాగు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పూత, పిందె దశలో వేరుశనగ పంట ఉంది. రైతులకు తగు సూచనలు, సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# అత్యధిక మెజార్టీతో 'వేపాడ'ను గెలిపించాలి

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక టీడీపీ శ్రేణులు కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు వినియోగించుకోవల్సిన విధానం పట్ల అవగాహన కల్పించారు. ఈ మేరకు వూడికలపాడు, చీపుర్లపాడు, చిన్నసాన, గుడివాడ, పులిబంద, రామ్మూర్తిపేట, రామేశ్వరం, హరిశ్చంద్రపురం, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి 1వ ప్రాధాన్యత ఓటును టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, టెక్కలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, గుండ లక్ష్మణరావు, కోట సంతోష్, (సుధీర్), శిమ్మ సింహాచలం, పట్ట సింహాచలం, సిమ్మ నారాయణరావు తదితరులు ఉన్నారు.

# ఎస్సై ఆధ్వర్యంలో నిషేదిత నాటుసారా పట్టివేత

కొత్తూరు, మార్చి 4 ప్రభాతవార్త



కొత్తూరు మండలం దిమిలి గ్రామానికి చెందిన బెలమల ఎందు కుమారుడు బెలమల ధర్మారావు తన ఇంటి వద్ద అక్రమంగా నిషేదిత నాటుసారా విక్రయిస్తుండగా ముందస్తు సమాచారంతో కొత్తూరు ఎస్సై మురపాక గోవింద తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టి 8 లీటర్ల నాటుసారాను అతని వద్ద నుంచి స్వాధీనపర్చుకున్నట్లు స్టేషన్ వర్గాలు స్థానిక విలేకర్లకు తెలిపాయి. అనంతరం అతనితో పాటు నాటుసారాను అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసి ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నాటుసారా పట్టుకున్న ఘటనలో ఎస్సై ఎం.గోవింద వెంట కానిస్టేబుళ్లు కూడా ఉన్నారు.



పోలీస్ స్పూర్తి టీం మెళియాపుట్టి మండలంలో కొసమాల హైస్కూల్, చాపర హైస్కూల్, ఎస్‌కెకె జూనియర్ కాలేజ్ చాపర సందర్శించి విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభాతవార్త-మెళియాపుట్టి

# టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి 'పితాని'

పాతపట్నం, మార్చి 4 ప్రభాతవార్త



మార్చి 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార విషయాలపై పాతపట్నం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి పితాని సత్యన్నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన వేపాడ చిరంజీవిరావు గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈ ఎన్నికలను ప్రత్యేక దృష్టిలో తీసుకుని ప్రతి ఒక్కరు పని చేయాలని, ఈ ఎమ్మెల్సీ గెలుపుతోనే రానున్న రోజుల్లో జరగనున్న సాధారణ ఎన్నికల గెలుపునకు నాంది కావాలని అన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన వేపాడ చిరంజీవిరావు గురించి మరియు ఎన్నిక సమయంలో ఓటు వినియోగించుకోవాల్సిన విధానం పట్ల అవగాహన కల్పించాలని, రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను తెలియజేయాలని, ప్రతి ఏడాది విడుదల చేస్తామన్న జాబ్ క్యాలెండర్ గురించి, ఉద్యోగులకు రద్దు చేస్తామన్న సీపీఎస్ విధానం కోసం, రాష్ట్రానికి తీసుకు వస్తామన్న ప్రత్యేక హోదా కోసం, రైల్వేజోన్ కోసం మాట్లాడాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, రాష్ట్ర తెలుగుదేశం బిసిసెల్ ఉపాధ్యక్షులు పైల లక్ష్మయ్య, హిరమండలం జెడ్పీటిసి బుచ్చిబాబు, పాతపట్నం పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ంవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్, ఆయన సతీమణి అమ్మవారి ఆలయం వద్ద కొనుగోలు చేసిన కొత్త వాహనానికి అర్చకులచే వాహన పూజ జరిపి ఈ నేల మీద దుర్గమ్మ తల్లికి పసుపు, కుంకుమ పూజలు జరిపి వారి ఆశీర్వాదం పొందారు. ప్రభాతవార్త-పాతపట్నం

# టెన్నిస్‌కు సానియా గుడ్‌బై

ఆట

**నేడు హైదరాబాద్‌లో చివరి మ్యాచ్**

**జీవితంలో తదుపరి దశలోకి ప్రవేశిస్తున్నా.. తర్వాతి తరం క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా: సానియా**



**మొయినాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** భారతదేశపు అత్యతంత విజ యవంతమైన టెన్నిస్ క్రీడాకారి ణుల్లో ఒకరైన సానియా మీర్జా, 20 ఏళ్లు పై బడిన తన గొప్ప వృత్తిపరమైన వృత్తికి విడ్కోలు పలికారు, టెన్నిస్ స్టార్ సానియా మీర్జా టెన్నిస్ ఆటకు బాయ్ బాయ్ చెప్తు, టెన్నిస్ ఆటకు విడ్కోలు పలుకుతున్నాట్లు శనివారం తన ఇంటి ముం దు ఉన్న టెన్నిస్ అకాడమిలో ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి తెలిపారు, మరియు బెథానీ మాటెక్ సాండ్స్ హైద్రాబాద్‌లోని టెన్నిస్ కోర్టులో తన చివరి విహారయాత్రతో తన వృత్తి పరమైన కెరీర్‌కు విడ్కోలు పలుకుతున్నప్పుడు పిల్లలకు స్ఫూర్తినిచ్చేందుకు, సానియ మిర్జా మొయినాబాద్ మండలంలోని మూర్తుజ్‌గూడ రెవెన్యూలో గల తన టెన్నిస్ అకాడమీని సందర్శించానని అన్నారు, మిలియన్ల మంది వర్ధమాన లథ్లెట్లకు స్ఫూర్తిగా మరియు ప్రపంచ క్రీడా సహోదరసహోదరీలకు స్ఫూర్తిగా నిలిచిన భారతదేశపు అత్యతంత విజయవంతమైన టెన్నిస్ క్రీడాకారిణుల్లో ఒకరైన సానియా మీర్జా, 20 ఏళ్లు పై బడిన తన గొప్ప వృత్తిపరమైన వృత్తికి విడ్కోలు పలికారు, సానియా తన జీవితంలో తదుపరి అధ్యాయానికి బయలుదేరినప్పుడు ఎస్.ఎమ్.టి.ఎ అమే కోసం కేంద్ర దృష్టిని తీసుకుంటుంది, ఇది భారతదేశం యొక్క తరువాత తరానికి చెందిన ప్రతిభను ప్రోత్సహిస్తుందని మరియు స్ఫుర్తినిస్తుందని ఆమే ఆశోస్తుంది, ప్రత్యేక వీడ్కోలు వేడుకలో, గేమ్ సెట్ సెలబ్రెట్ భారతీయ చిహ్నం హైద్రాబాద్‌లోని ఆమే కేరియర్‌కు తెర తీసింది, ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సానియ మాజ్జాతో పాటు రోహన్ బోపన్న, ఇవాన్ డోడిగ్, బెథాని మాటెక్, సాండ్స్, కారా బ్లాక్, మరియు బోర్టిలి వంటి గ్రాండ్ స్లామ్ చాంపియన్‌లు ఉన్నారు, ఉద్వేగభరితంగా సానియా మిర్జా మాట్లాడుతూ నేను నా కెరీర్‌లో ఊహించని దానికంటే ఎక్కువ సాధించాను మరియు కోర్టులో ప్రతి క్షణానికి నేను ఆడిన ఆటకు నాకు ఇంతో గొప్ప అవకాశం వచ్చినందుకు నేను ఈ దేశానికి కృతఙ్ఞురాలినని అన్నారు, నా ముందు, నా చివరి మ్యాచ్‌ని ఆడటం ద్వార నా కృతాఙుతలు తెలియజేయాలని నేను కోరుకుంటునానని తెలిపారు. నా ప్రయాణం మరియు అనుబవం ప్రపంచ వ్యాప్తంగా అథ్లెటున్ల వారి కలలను వెంటాడడానికి మరియు వారి లక్ష్యాలను సాధించడానికి కష్టపడి పనియేయడానికి ప్రోత్సహించగలదని నేను నమ్ముతున్నానని తెలిపారు, నేను నన్ను ఆధరించిన అభిమానులకు నన్ను ఈ దేశం తరుపున ఆడేస్థాయికి తీసుకెళ్లిన నా యొక్క కోచ్‌లకు, నా తల్లిదండ్రులకు, నేనుపుట్టిన దేశానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు, నా జీవితంలో ఈ దేశం తరుపున ఆడడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు, నా తరువాత తరం క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆశతో మరియు భారతీయ మహిళలకు రోల్ మోడల్‌గా కొనసాగాలనే ఆశతో నా జీవితంలో తదుపరి దశలోకి ప్రవేశించడానికి చూస్తు న్నానని తెలిపారు,

## గుజరాత్ జెయింట్స్ జట్టు నుంచి విండీస్ ఆల్‌రౌండర్ డియాండ్రా ఔట్

### ఫిట్‌నెస్ లేదని జట్టు నుంచి తప్పించారు

**ముంబయి, మార్చి 4:** బిసిసిఐ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఆరంభ సీజన్ తొలిరోజునే వివాదం నెలకొంది. ఫిట్‌నెస్ లేదన్న కారణంగా విండీస్ ఆల్‌రౌండర్ డియాండ్రా డాటిన్‌ను గుజరాత్ జెయింట్స్ జట్టు నుంచి తప్పించారు. దీనిపై డియాండ్రా ఘాటుగా స్పందించింది. తనను అకారణంగా తప్పించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. తన స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కింబెర్లీని తీసుకోవడం సరికాదంటూ ఆభ్యంతరం వ్యక్తం చేసింది.' తొందరగా కోలుకోవాలని తనకు సందేశాలు పంపిస్తున్నవారిని అభినందిస్తున్నా. అయితే, నిజం ఏంటంటే..నేను ఎలాంటి గాయం నుంచి కోలుకోవడంలేదు. ధన్యవాదాల్లు అని సోషల్ మీడియాలో డియాండ్రా డాటిన్ పోస్ట్ పెట్టింది. చికిత్స తీసుకున్న డాటిన్ ఇంకా కోలుకోలేదని చెప్పి గుజరాత్ జెయింట్స్ నుంచి ఆమెను తప్పించారు. డబ్ల్యూపిఎల్ వేలంలో రూ.50 లక్షల కనీస ధర ఉన్న డాటిన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది. వేలంలో కింబెర్లీని ఏ జట్టూ కొనేందుకు ఆసక్తి చూపలేదు. దక్షిణాఫ్రికాలో ముగిసిన టి 20 వరల్డ్ కప్ గెలిచిన ఆసీస్ జట్టులో కింబెర్లీ సభ్యురాలు. అయితే, ఆమె రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో శనివారం ప్రారంభమైంది.



## అన్ని జట్లకూ భారత్ కెప్టెన్లే ఉంటే బాగుండేది

### మహిళాజట్టు మాజీకెప్టెన్ అంజుమ్‌చోప్రా



**ముంబయి, మార్చి 4:** మహిళా క్రికెటర్ల నిరీక్షణకు తెరపడింది. తొలి మహిళా ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్ 2023) ముంబయి ఇండియన్స్..గుజరాత్ జెయింట్స్ జట్ల మధ్య మ్యాచ్‌తో శనివారం ప్రారంభమైంది. ఇప్పటికే ఐదు జట్లకు సారథులను ఆయా ఫ్రాంచైజీలు ప్రకటించాయి. ఈ క్రమంలో భారత మహిళాజట్టు మాజీకెప్టెన్ అంజుమ్‌చోప్రా ఓ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసింది. అత్యుత్తమ భారత క్రికెటర్లకు అన్ని ఫ్రాంచైజీల సారథ్య బాధ్యతలు అప్పగిస్తే బాగుండేదని ఆమె పేర్కొంది. రెండు జట్లకు మాత్రమే భారత స్టార్ ప్లేయర్లు కెప్టెన్లుగా ఉండగా..మరో మూడు ఫ్రాంచైజీలు విదేశీ క్రికెటర్లను నియమించుకున్నాయి.

'తొలి మహిళా ప్రీమియర్ లీగ్‌లో నాకొక విషయం నచ్చలేదు. ఎక్కువ ఫ్రాంచైజీలు విదేశీ క్రికెటర్లనే తమ జట్లకు కెప్టెన్‌గా నియమించుకున్నాయి. ఇది భారత క్రికెట్ లీగ్. స్వదేశంలోని పరిస్థితులు ఇక్కడివారికి బాగా అర్థం అవుతాయి. అందువల్ల కెప్టెన్సీ చేయగల సామర్థ్యం ఉన్న టీమిండియా ప్లేయర్లకే జట్టు పగ్గాలను అప్పగిస్తే బాగుండేది. దీప్తిశర్మ కూడా సారథిగా జట్టును నడిపించగలదు. ఇప్పటికే ఉమెన్స్ టి 20 ఛాలెంజ్ టోర్నీలో నాయకత్వ బాధ్యతలు చేపట్టిందణ్ణి అని అంజుమ్ చోప్రా పేర్కొన్నది.' క్రికెట్ ప్రొఫెషనల్ గేమ్. కొంతవరకు ఆయా ఫ్రాంచైజీలతో కాంట్రాక్ట్ అయిఉంటారు. ప్రతిదీ కొత్తగాఅనిపిస్తుంది. అయితే,పరిస్థితులను త్వరగా అలవరచుకొని ఇతర ప్లేయర్ల నుంచి నేర్చుకుంటూ ముందుకు సాగాలి. దేశీయ క్రికెటర్లు ఇందులో కీలక పాత్ర పోసిస్తారని నేను భావిస్తున్నా. అంతర్జాతీయ క్రికెటర్లతో కలిసి ఆడే అవకాశం రావడం నిజంగా అద్భుతం. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజీలాండ్ జట్లు..భారత క్రికెట్‌కు ఎన్నో సవాళ్లు విసిరాయి. ఇప్పుడు ఈ టోర్నీ తప్పకుండా టీమిండియా క్రికెట్‌కు సాయపడుతుంధ్ణి అని అంజుమ్ తెలిపింది.

## జట్టులో మార్పు చేయడమే టీమిండియాకు నష్టం చేసింది: మ్యాథ్యూహేడెన్

**న్యూఢిల్లీ, మార్చి 4:** టీమిండియాకు ఇండోర్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో ఆసీస్ చేతిలో ఓటమి ఎదురు కావడాన్ని మాజీ క్రికెటర్లు ఒక్కోరీతిలో విశ్లేషిస్తున్నారు. నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2..1 ఆధిక్యంలో ఉంది. ఆసీస్ బ్యాటర్లు ఇండోర్ టెస్ట్‌లో భారత జట్టుపై రాణించారు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం సనీల్ గావస్కర్ స్పందించారు. భారత బ్యాటర్లతో పిచ్ ఆడుకుందని గావస్కర్ అన్నారు. అయితే, దానికంతటికీ కారణం జట్టులో ఒక్కసారిగా మార్పులు చేయడమేనని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ వ్యాఖ్యానించారు.' మూడో టెస్ట్ నుంచి కెఎల్ రాహుల్‌ని తప్పించారు. ఇలాంటి విషయాలే మిగతా ఆటగాళ్లను అస్థిరపరిచేలా చేశాయి. తమ స్థానం కోసం మాత్రమే ఆటగాళ్లు ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఇలాంటి అవకాశం కల్పించడం వల్ల వారి మైండ్‌సెట్‌లోనూ వ్యత్యాసం కనిపిస్తుంది. అదే ఆసీస్ బ్యాటింగ్ చూస్తే చాలా ముచ్చటేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్ల యాటిట్యూడ్ బాగుంది. కేవలం రెండు ఓవర్లలోనే 20 పరుగులు రాబట్టి మ్యాచ్‌ను తమవైపు తిప్పేసుకున్నార్ణు అని హేడెన్ అన్నారు.

## గోవాలో తోటి క్రికెటర్లతో సరదా చేసిన సచిన్



**పనాజీ, మార్చి 4:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన సహచర ఆటగాళ్లతో కలిసి సరదాగా గడిపాడు. తన మిత్రులైన యువరాజ్‌సింగ్, అనిల్‌కుంబ్లేలతో కలిసి గోవాలో ఎంజాయ్ చేశాడు. వారితో సెల్ఫీలు దిగి' దిల్ చాహతా హై' క్షణాన్ని రీక్రియేట్ చేశాడు. గోవాలోని ఓచోట కుంబ్లే సెల్ఫీ తీస్తుండగా..సచిన్, యువీ పక్కనే నిల్చున్నారు. ఈ ఫోటోను సచిన్ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ..ఎగోవాలో ఇది మా' దిల్ చాహతా హై' క్షణం. మాలో ఆకాశ్,సమీర్,సిధ్ అని మీరు ఎవరిని అనుకుంటున్నారు..?ణ్ణి అంటూ క్యాప్షన్ పెట్టాడు. 2001నాటి బాలీవుడ్ సూపర్ హిట్ చిత్రం' దిల్ చాహతా హై'లో అమీర్‌ఖాన్ ఆకాశ్‌గా, సైఫ్ అలీఖాన్ సమీర్‌గా, అక్షయ్‌ఖన్నా సిధ్‌గా నటించి మెప్పించారు. ఆ నటులతో తమను పోల్చుకుంటూ సచిన్ తమ ఫోటోను షేర్ చేశారు.

## నెల కనిష్టానికి పసిడి ధరలు

**ముంబై, మార్చి 4:** ఈ మధ్య కాలంలో ఒక రెండు వారాల పాటు కాస్త తగ్గి ఒక నెల కనిష్టానికి చేసుకున్న బంగారం ధరలు, మళ్లీ గత ఐదు రోజులుగా స్వల్ప పెరుగుదలను నమోదు చేస్తున్నాయి. దీంతో బంగారం కొనుగోలుదారులకు కొనాలా వద్దా అన్న సందిగ్ధం నెలకొంది. అయితే బంగారం ధరలు మళ్లీ ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని, కొనుగోలు చేయాలనుకునేవారు ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చని నిపుణులు సలహా ఇస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం శనివారం అంతర్జాతీయంగా బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1856.95 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక స్పాట్ వెండి ధర ఔన్స్‌కు 21.29 డాలర్లుగా కొనసాగుతోంది. ఇక దేశీయంగా బంగారం ధరల విషయానికి వస్తే, హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10గ్రాములకు రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,900లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.56,600లుగా కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.52,430గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,200కి చేరింది.



ముంబైలో 22 క్యారెట్లు రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. విజయ వాడలో 10 గ్రాముల 22 క్యారెట్లు బంగారం ధర రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్లు బంగారం ధర రూ.51,750గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,450గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,500 రూపాయలలుగా ఉంది. అదేవిధంగా హైదరాబాద్‌లో కిలో వెండి ధర 66,540 రూపాయలుగా ఉంది. అయితే యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు ఇటీవల పెరిగిన క్రమంలో బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మళ్లీ మరో మారు యుఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు పెరుగుతాయని అంచ నా వేస్తున్నారు నిపుణులు. ఈ క్రమంలో అదే గనుక జరిగితే మళ్లీ బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంటుంది.

## పిఎఫ్ ఖాతాదారులకు అలర్ట్

**న్యూఢిల్లీ, మార్చి 4:** కొద్ది రోజుల్లో ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగియనుంది. త్వరలో కొత్త ఆర్థిక సంవత్సరం రానుంది. అయినా కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, ఇపిఎఫ్ఒ బోర్డు పిఎఫ్‌పై వార్షిక వడ్డీరేటును నిర్ణయించక పోవడంపై ఉద్యోగులు మండిపడుతున్నారు. 2021-22 సంవత్సరానికి 8.1శాతం వడ్డీ రేటు ఇవ్వాలని నిర్ణయించారు. దీనికి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కూడా తెలిపింది. అయితే ఇప్పటికీ ఖాతాదారుల ఖాతాలో వడ్డీని జమ చేయకపోవడం విశేషం. దీనిపై ఉద్యోగులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. చాలా మంది తమ ఖాతాల్లో వడ్డీ డబ్బులు జమ కాలేదని ఫిర్యాదు చేస్తున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇపిఎఫ్‌పై వడ్డీ మొత్తం రాకపోవడంపై ఒకరు కాదు లక్షల సంఖ్యలో సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో ఇపిఎఫ్‌కు భారీగా ఫిర్యాదులు రావడంతో ఆ సంస్థ స్పందించింది. ప్రియమైన సభ్యులారా వడ్డీ చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో మీ ఖాతాలో వడ్డీ డబ్బులు జమ అవుతాయని ట్విట్టర్ ద్వారా తెలిపింది. ఓ వ్యక్తి యూజర్ డౌన్ లోడ్ చేసుకుని ఏ లాభమని రాసుకొచ్చారు. తమకు పిఎఫ్ వడ్డీ రావడం లేదని వాపోయారు. గత యేడాది కూడా ప్రావిడెంట్ ఫండ్‌పై వడ్డీ రాకపోవడం కూడా ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ ఏ సబ్‌స్క్రైబర్‌కు వడ్డీ నష్టం జరగదని ట్వీట్ చేసింది. వడ్డీ మొత్తం ఇపిఎఫ్ ఖాతాదారులందరి ఖాతాకు బదలీ చేస్తామని స్పష్టం చేసింది. పన్ను విధానంలో మార్పు కారణంగా సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడం వల్ల ఆలస్యమవుతుందని వివరించింది.



## ప్రపంచంలో టాప్ 5 కంపెనీలివే..

**ముంబై, మార్చి 2:** ప్రపంచంలోని టాప్ కంపెనీలంటే మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్ వంటి ఐటి కంపెనీలే గుర్తొస్తాయి. ఆర్థికంగా, సాంకేతికంగా ఉన్నతస్థాయిలో ఉండడంతో వాటిని దిగ్గజ సంస్థలుగా భావిస్తున్నారు. కానీ అన్ని విషయాల్లోనూ వాటిని పెద్ద కంపెనీలుగా పరిగణించలేం. విభాగాల వారీగా పరిశీలిస్తే, వాటిని మించిన స్థాయిలో దూసుకుపోతున్న సంస్థలు అనేకం. అలా చూస్తే, ప్రపంచంలోని టాప్ 5 సంస్థలు ఏవో ఇప్పుడు చూద్దాం. గూగుల్, ఫేస్‌బుక్ వంటి సంస్థలకు వివిధ దేశాల్లో కార్యాలయాలు ఉన్నాయి. వేలాది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కానీ అత్యధిక సిబ్బంది కలిగి ఉన్న టాప్ 5 కంపెనీల్లో మాత్రం ఈ దిగ్గజ సంస్థలు చోటు దక్కించుకోలేకపోయాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉద్యోగులతో వాల్‌మార్ట్ అగ్రస్థానంలో నిలిచింది. పలు వ్యాపార సంస్థలతో ఉన్న భాగస్వామ్యం కారణంగా పెద్ద మొత్తంలో సిబ్బంది అందులో పనిచేస్తున్నారు. మొత్తం ఉద్యోగుల సంఖ్య 23 లక్షలకుపైమాటే కాగా కాంట్రాక్ట్ విధానంలో మరో లక్ష మంది పరోక్షంగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద ఇ-కామర్స్ కంపెనీగా ఖ్యాతి గడించిన అమెజాన్, ఉద్యోగులసంఖ్యలో మాత్రం రెండోస్థానానికే పరిమితమైంది. మొత్తం 15.5 లక్షల మంది ఈ కంపెనీలో పనిచేస్తున్నారు. మూడేళ్ల క్రితం భారీగా ఉద్యోగులను నియమించుకోగా, తాజాగా కొంతమందిని తొలగించింది. అనంతరం అత్యధిక ఉద్యోగులతో ఫాక్స్‌కాన్ మూడోస్థానంలో నిలిచింది. ఇక్కడ 8.25 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కాగా 7.38లక్షల మందితో యాక్సెంచర్ నాలుగోస్థానం, 6.4లక్షల మందితో వోక్స్‌వ్యాగన్ 5వ స్థానంలో ఉన్నాయి. టాప్5లో ఏ భారతీయ కంపెనీ స్థానం దక్కించుకోలేకపోయింది. కానీ దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ మాత్రం ఆరవ స్థానంలో నిలిచింది. లక్షల రూపాయలు జీతాలుగా చెల్లిస్తున్న పెద్ద కంపెనీలు, ఆర్థిక అనిశ్చితి కారణంగా తమ సిబ్బందిని తొలగిస్తున్నాయి. అయితే లేఆఫ్‌ల ఊసేలేకుండా టాటాగ్రూపు కంపెనీ దూసుకుపోతోంది.



## లాభాల్లోకి అదానీ ఎల్ఐసి పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ గ్రూప్ స్టాక్స్‌లో బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం ఎల్ఐసి పెట్టుబడుల విలువ మెరుగుపడింది. తాజాగా రూ.8,900 కోట్లకుపైగా విలువకు జమ అయ్యింది. గ్రూప్‌లో 10 లిస్టెడ్ కంపెనీలుండగా, 7 కంపెనీలలో ఎల్ఐసి గతంలో ఇన్వెస్ట్‌చేసింది. అదానీగ్రీన్ ఎనర్జీ లో కనిష్టంగా 1.28 శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో గరిష్టంగా 9.14శాతం వాటాలు సొంతం చేసుకుంది. వీటి కొనుగోలు ధరల ప్రకారం ఎల్ఐసి పెట్టుబడులు రూ.30,068 కోట్లుగా నమోదయ్యాయి. ఫిబ్రవరి 24 కల్లా వీటి విలువ రూ.29,893కోట్లకు పడిపోయిం ది. అయితే తాజాగా ఈ విలువ రూ.39,068 కోట్లను అధిగమించింది. వెరసి అదానీ గ్రూప్‌లో ఎల్ఐసి పెట్టు బడులు రూ.8,941 కోట్ల మేర లాభపడినట్లయిం ది. కాగా యుఎస్ షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ కంపెనీలలో కొద్ది రోజులుగా అమ్మకాలు ఊపందుకున్న విషయం విదితమే. దీంతో పలు కౌంటర్లు నష్టాలతో డీలాపడ్డాయి. అయి తే రెండు రోజులుగా తిరిగి అదానీ గ్రూప్ షేర్ల కు డిమాండ్ పెరగడంతో లాభాల బాటలో సాగుతున్నాయి. ఫలితంగా ఎల్ఐసి పెట్టుబడులు బలపడ్డాయి. అదానీ గ్రూప్‌ఈక్విటీ, రుణ సెక్యూరిటీల లో 2022 డిసెంబర్ 31 కల్లా మొత్తం రూ.35,917

## ఇండిగో విమానాల లీజుకు అనుమతి

**ముంబై,మార్చి 4:** దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, అంతర్జాతీయంగా తన కార్యకలాపాలను విస్తరించడానికి ప్రణాళికలు వేస్తోంది. ఇందులో భాగంగా యునైటెడ్ స్టేట్స్, కెనడాకు విమానాలను నడపడానికి రెండు వైడ్-బాడీ విమానాలను స్వల్ప కాలానికి (వెట్ లీజు) లీజు పొందడానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి పొందింది. దీని ద్వారా ఆపరేటింగ్ సిబ్బంది, ఇంజినీర్లతో పాటు విమానాలను ఇండిగో సంస్థ అద్దెకు తీసుకుంటుంది. మొదటిసారిగా ఇండిగో ఫిబ్రవరిలో ఢిల్లీ-ఇస్తాంబుల్ మార్గంలో బోయింగ్ 777ను ప్రారంభించింది. ఈ విమానాన్ని టర్కిష్ ఎయిర్‌లైన్స్ నుంచి వెట్ లీజుకు తీసుకున్నారు. ప్రస్తుతం సంస్థ వద్ద 300 కంటే ఎక్కువ విమానాలు ఉన్నాయి. దేశీయ మార్కెట్లో 55శాతం వాటా కలిగి ఉన్న ఇండిగో, కొత్తగా 500 కంటే ఎక్కువ ప్యాసింజర్ జెట్‌లను కొనుగోలు చేయడానికి బోయింగ్, ఎయిర్‌బస్ రెండింటితో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇండిగోసంస్థ 2006లో కార్యకలాపాలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 75 కంటే ఎక్కువ నగరాలకు విమానాలను నడుపుతుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలను విస్తరించాలని చూస్తోంది.




## వాణిజ్యం

## ఇండియాలో ఎలాంటి ఒప్పందాలు లేవ్: ఫాక్స్‌కాన్

**బెంగళూరు, మార్చి 4:** భారత్‌లో కొత్త పెట్టుబడులపై తైవానీస్ టెక్ దిగ్గజం ఫాక్స్‌కాన్ సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. ఫాక్స్‌కాన్ చైర్మన్, సిఇఒ యంగ్ లియు ఫిబ్రవరి 27 నుంచి మార్చ 4 వరకు భారత్‌లో జరిగిన పర్యటనలో కొత్త పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకోలేదని కంపెనీ ప్రకటించింది. ఆపిల్ ఫోన్లను తయారు చేసే ఫాక్స్‌కాన్ కంపెనీ చైనా నుంచి తమపెట్టుబడులను మళ్లించి భారత్‌లో పెడుతుందని ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే ఇవన్నీ మీడియాలో వచ్చిన వార్తలు, వాటిలో వాస్తవం లేదని, కొత్త పెట్టుబడుల గురించి ఎలాంటి కచ్చితమైన ఒప్పందాలు కుదుర్చుకోలేదు. ఈచర్చలు అంతర్గతంగా కొనసాగుతున్నాయని ఫాక్స్‌కాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. హాన్ హై ప్రెసిషన్‌ఇండస్ట్రీ, ఫాక్స్‌కాన్ రెండుకంపెనీలు కూడా చైనాకు వెలుపల పెట్టుబడులు పెడుతున్నట్లు ఇటీవల వార్తలు వస్తున్నాయి.




## భారత్‌లో పెరిగిన డేటా స్పీడ్..

**న్యూఢిల్లీ, మార్చి 4:** భారత్‌లో మొబైల్ డేటా స్పీడ్ పెరిగింది. 5జి వచ్చిన తర్వాత మొబైల్ డేటా వేగం 115శాతం పెరిగింది. భారత్‌లో మొబైల్ డేటా స్పీడ్ ర్యాంకింగ్ స్పీడ్‌టెస్ట గ్లోబల్ ఇండెక్స్‌లో తక్కువ వ్యవధిలో 49 స్థానాలు పెరిగి 2023 జనవరిలో 69వ స్థానానికి చేరుకుంది. రష్యా, అర్జెంటీనా వంటి కొన్ని జి20 దేశాల కంటే భారత్ ముందుంది. జియో, ఎయిర్‌టెల్‌లో జనవరి 2023లో జియో 5జి స్పీడ్ హిమాచల్ ప్రదేశ్‌లో 246.49 ఎంబిపిఎస్‌గా ఉంది. కోల్‌కతాలో 506.25 ఎంబిపిఎస్‌గా ఉంది. ఎయిర్‌టెల్ 5జి డేటా స్పీడ్ కోల్‌కతాలో 78.13 ఎంబిపిఎస్, ఢిల్లీలో 268.89 ఎంబిపిఎస్‌గా ఉంది. వొడా ఫోన్ ఐడియా 2022లో వినియోగదారులను కోల్పోతోంది. 5జి సహాయంతో భారత్ మొబైల్ స్పీడ్ పనితీరులో మొత్తంగా మెక్సికో, రష్యా, అర్జెంటీనా కంటే ముందుంది. ఇండోనేషియా, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్ వంటి జి20 దేశాల కంటే భారత్ ముందుంది. భారతదేశం అంతటా మీడియన్ డౌన్‌లోడ్ వేగం 115 శాతం పెరిగింది. సెప్టెంబరు 2022లో 13.87 ఎంబిపిఎస్ మీడియన్ డౌన్‌లోడ్ స్పీడ్ నుంచి 2023 జనవరిలో 29.85 ఎంబిపిఎస్‌కి పెరిగింది. ఫలితంగా స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్‌లో భారతదేశం స్థానం సెప్టెంబరు 2022లో 118 నుంచి 49 స్థానాలు మెరుగుపడి 2023 జనవరిలో 69కి చేరుకుంది. తొమ్మిది టెలికం సర్కిల్‌లలో ఆంధ్రప్రదేశ్, కోల్‌కతా, నార్త్ ఈస్ట్, హర్యానా, రాజస్థాన్, బీహార్, పంజాబ్, కేరళ, ఉత్తరప్రదేశ్ వెస్ట్, మధ్యస్థ 5జి డౌన్‌లోడ్ వేగం 100 ఎంబిపిఎస్ కంటే తక్కువగా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.